ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

గుంటూరు

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

26-1-2026 సోమవారం సంపుటి: 31 సంచిక: 355 పేజీలు: 12 వెల: 6.50


శుభాకాంక్షలు
77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.
-డా. గిరీష్ కుమార్ సంఘీ
'వార్త' చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్



# బంకర్‌లోకి ఖమేనీ!

## ఇరాన్- యుస్ మధ్య మరింత ఉద్రిక్తత

## మధ్యప్రాచ్యం వైపు కదులుతున్న అమెరికా యుద్ధనౌకలు

**టెహ్రాన్,జనవరి 25:** తమదేశంపై ఏక్షణంలో అయినా అమెరికా దళాలు దాడులుచేయవచ్చన్న ముందస్తు సంకేతాలతో ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీని టెహ్రాన్‌లోని ఓ బంకర్‌కు తరలించారు. ఈ బంకర్ టెహ్రాన్‌లోని పలు సొరంగ మార్గాలకు కనెక్ట్ చేయబడి ఉన్నట్లు సమాచారం. సుప్రీం లీడర్ అయతుల్లా ఖమేనీ బంకర్‌లోకి వెళ్లగా ఆయన రోజువారీ వ్యవహారాలు ఆయన చిన్న కొడుకు మసూద్ ఖమేనీ చూసుకుంటున్నట్లు అమెరికా సమాచారాన్ని ఉటంకిస్తూ ఇరాన్ ఇంటర్నేషనల్ పేర్కొంది. అత్యవసర సమయాల్లో ఇరాన్ కార్యనిర్వాహక వర్గంతో మసూద్ సమన్వయం చేస్తున్నారని తెలిపింది. అంతకుముందు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. ఇరాన్‌కు గట్టి హెచ్చరిక చేశారు. అమెరికన్ యుద్ధ నౌకల సమూహం మధ్యప్రాచ్యం వైపు వెళుతోందని ఆయన చెప్పారు. ఇరాన్‌పై చర్య తీసుకోవాలని తాను నిర్ణయించుకుంటే వెంటనే దాడులు చేసేలా మోహరింపు చేస్తున్నట్లు చెప్పారు. ఈ విషయాన్ని అమెరికా నావికాదళ అధికారులు కూడా ధ్రువీకరించారు. అమెరికా ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ యుఎస్‌ఎస్ అబ్రహం లింకన్, అనేక గైడెడ్‌క్షిపణి డిస్ట్రాయర్లుతో ప్రస్తుతం హిందూ మహాసముద్రంలో మోహరించామని, రాబోయే రోజుల్లో మధ్యప్రాచ్యానికి వెళుతుందని వెల్లడించారు. అమెరికా హెచ్చరికకు ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కమాండర్ జనరల్ మొహమ్మద్ పక్‌పూర్ కౌంటర్ ఇచ్చారు. ఇరాన్ సుప్రీం నాయకుడు ఖమేనీ ఆదేశాలను అమలు చేయడానికి ఇరాన్ దళాలు ట్రిగ్గర్‌పై వేలు పెట్టి, గతంలో కన్నా సిద్ధంగా ఉన్నాయన్నారు. ఇరాన్‌పై ఎలాంటి దాడిని అయినా పూర్తి స్థాయి యుద్ధంగా పరిగణిస్తామని సాధ్యమైనంత కఠినమైన మార్గంలో స్పందిస్తామని ఆ దేశ సీనియర్ అధికారి చెప్పారు. కాగా, ఆర్థిక సంక్షోభం, జాతీయ కరెన్సీ రియాల్ పతనం కారణంగా ఇరాన్‌లో నిరసనలు ఉధృత మ య్యాయి.అమెరికాకు చెందిన మానవ హక్కుల కార్యకర్తల వార్తా సంస్థ (హెచ్ఆర్ఏఎన్ఏ)ప్రకారం ఇరాన్ అణచివేత చర్యల్లో దాదాపు 5,002 మంది మరణించారు.

# విరిసిన 'పద్మా'లు

## ధర్మేంద్రకు పద్మవిభూషణ్, నోరి దత్తాత్రేయుడుకు పద్మభూషణ్


పద్మవిభూషణ్


పద్మభూషణ్


పద్మశ్రీ



పద్మవిభూషణులు: ధర్మేంద్ర - అచ్యుతానందన్



పద్మభూషణులు: నోరి దత్తాత్రేయుడు - మమ్ముట్టి

## మొత్తం 131 మందికి పురస్కారాలు ప్రకటించిన కేంద్రం

## పద్మవిభూషణ్-5, పద్మభూషణ్-13, పద్మశ్రీలు - 113

### తెలుగు రాష్ట్రాలనుంచి 11 మందికి పద్మశ్రీ

### ఢిల్లీ కోటాలో మామిడాల జగదీష్‌కు పురస్కారం








పద్మశ్రీలు: రాజేంద్ర ప్రసాద్, మురళీమోహన్, గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్, రామా రెడ్డి, కుటుంబ శాస్త్రి, ఆనంద్ రెడ్డి, దీపిక రెడ్డి

**న్యూఢిల్లీ, జనవరి 25:** దేశంలో అత్యంత పౌరపురస్కరాల్లో ఒకటైన పద్మ అవార్డులను కేంద్ర ప్రభుత్వం ఆదివారం ప్రకటించింది. వీరిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన పలువురు ఉన్నారు. అయితే, ఈసారి మాత్రం తమిళనాడు, కేరళకు చెందిన వ్యక్తులకు ప్రాధాన్యత ఇచ్చింది. అవార్డుల ఎంపికలో కమిటీ అత్యంత పారదర్శకంగా వ్యవహరించింది. ముఖ్యంగా మారుమూల, అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు చెందిన వ్యక్తులకు ఈసారి ప్రాధాన్యత ఇవ్వడం విశేషం. వివిధ రంగాల్లో విశేష సేవలు అందించిన వారిని ఈ ప్రతిష్ఠాత్మక అవార్డులకు మొత్తం 131 మందిని ఎంపిక చేసింది. ఐదుగురికి పద్మ విభూషణ్, 13 మంది పద్మ భూషణ్, 113 మందిని పద్మశ్రీకి ఎంపిక చేసింది. వీరిలో 19 మంది మహిళలు, ఆరుగురు విదేశీయులు, 16 మందికి మరణానంతరం అవార్డులువచ్చాయి. ఇక, కేరళ మాజీ సిఎం విఎస్ అచ్యుతా >>2


భారత్ వ్యోమగామి శుభాంశు శుక్లాకు అశోక చక్ర! 2లో


టెన్నిస్ స్టార్ విజయ్ అమృత్ రాజ్‌కు పద్మభూషణ్ 2లో

# నారీశక్తితో దేశ వికాసం

## స్వయం ఉపాధినుంచి సాయుధ దళాలదాకా వారిదే పైచేయి

## రాజ్యాంగ నిబంధనలే జాతికి స్ఫూర్తి

### 77వ గణతంత్ర దినోత్సవ ప్రసంగంలో రాష్ట్రపతి ముర్ము


ఆదివారం న్యూఢిల్లీలో జాతినుద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము

**న్యూఢిల్లీ:** రాజ్యాంగ నిబంధనల ద్వారా జాతీయ స్ఫూర్తికి, దేశ ఐక్యతకు మన స్వాతంత్ర్యోద్యమనేతలు బలమైన పునాదిని వేశారని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. స్వదేశంలో, విదేశాల్లో గణతంత్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకోబోతున్నామని స్పష్టం చేశారు. సోమవారం దేశం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకోనున్న నేపథ్యంలో ద్రౌపదీ ముర్ము ఆదివారం జాతినుద్దేశించి ప్రసంగించారు. భారతీయ మహిళలు సంప్రదాయ మూస పద్ధతులను బద్దలు కొట్టి ముందుకు సాగుతున్నారని ద్రౌపదీ ముర్ము కొనియాడారు. నారీమణులు దేశ సర్వతోముఖాభివృద్ధికి చురుకుగా తోడ్పడుతున్నారని వెల్లడించారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకు, స్వయం ఉపాధి నుంచి సాయుధ దళాల వరకు ప్రతి రంగంలోనూ మహిళలు తమదైన ముద్ర వేస్తున్నారని తెలిపారు. క్రీడా రంగంలోనూ టీమ్ ఇండియా మహిళా క్రికెటర్లు ప్రపంచవ్యాప్తంగా కొత్త ప్రమాణాలను నెలకొల్పారని గుర్తు చేసుకున్నారు. గతేడాది నవంబర్‌లో టీమ్ ఇండియా మహిళా క్రికెటర్లు ఐసిసి మహిళల క్రికెట్ ప్రపంచ కప్‌ను, ఆ తర్వాత బ్లైండ్ మహిళల టీ20 వరల్డ్‌కప్‌ను గెలుచుకుని క్రీడాచరిత్రలో ఒక సువర్ణ అధ్యాయాన్ని >>2

# 'డే' వేడుకలకు అంతా రెడీ

## అమరావతిలో తొలిసారి గణతంత్ర దినోత్సవం


ఆదివారం రాత్రి విద్యుత్ దీపాలతో మెరిసిపోతున్న అసెంబ్లీ

**విజయవాడ, జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర రాజధాని అమరావతిలో మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న 77వ గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం అయింది. ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుంది. సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు. సోమవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్రమంత్రులు, ఉన్నత అధికారులు ఇందులో పాల్గొన నున్నారు. రాష్ట్ర రాజధాని అమరావతిలో మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న 77వ గణ తంత్ర వేడుకలకు జంగారెడ్డిగూడెం ఏఎస్పీ, ఐ.పి.ఎస్ >>2

# అమరావతి నిర్మాణాన్ని ఆపేవారు లేరు..

## రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే సహించం: సిఎం చంద్రబాబు



**విజయవాడ.జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి విధ్వంసం చేసిన వాళ్ళే ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.రాజదాని శరవేగంతో నిర్మాణమవుతుంది,రూ,లక్షలకోట్లు పెట్టుబడులు వస్తున్నాయి.విశ్వనగరంగా అమరావతి గుర్తింపులోకి వస్తుందన్నారు.ఇందుకు 18 నెలల కూటమి ప్రభుత్వం విధానాలు కారణమన్నారు.జగన్ తన హయంలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారన్నారు.రాజధానిగా అమరావతి ఉండకుండా చేయాల నుకున్నారు. 'ఎక్స్' వేదికగా అమరావతి రాజధాని నిర్మాణాభివృద్ధి, మాజీ సీఎం జగన్ విధానాలపై పలు వ్యాఖ్యలు చేసారు. రాజధాని అమరావతిని ఇప్పటికి కూడా అడ్డుకుంటామని జగన్ పరోక్షంగా అం టున్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా రాజధాని మాత్రం ఆగదు. గతంలో దాదాపు రూ.32వేలకోట్ల మేర విద్యుత్తు భారాన్ని మోపారు. సుమారు రూ.1.20 లక్షల కోట్ల వరకు అప్పుచేశారు. గతంలో విధించిన దాదాపు రూ.4,600 కోట్ల ట్రూఅప్ ఛార్జీలను ప్రభుత్వమే భరిస్తోంది. ఇప్పటికే యూనిట్‌కు 39 పైసలు వరకు తగ్గించాం. కూటమి ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్తు ఛార్జీలను పెంచదు. ఇప్పుడు రాష్ట్రంలో గంజాయి సాగు కూడా లేదు. ఈగల్‌తో దాని మీద ఉక్కుపాదం మోపుతున్నాం. ప్రభుత్వోద్యోగులకు పెట్టిన సుమారు రూ.25వేల కోట్ల బకాయిలను విడతలవారీగా చెల్లిస్తున్నాంఖి అని చంద్రబాబు పేర్కొన్నారు. 2028వ సంవత్సరం నాటికి నా రాజకీయ ప్రస్థానానికి 50 ఏళ్లు. నేను తరచూ దావోస్ వెళ్లి రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు తీసుకొస్తున్నా. సుమారు 18 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయి. దేశంలోని మొత్తం పెట్టుబడుల్లో 25 మన రాష్ట్రానికే వచ్చాయి. త్వరలో ఏఐ డాక్టర్ కూడా వస్తాడు. సంజీవని ప్రాజెక్టుతో మీ అందరి ఆరోగ్యాన్ని కాపాడతా. దాదాపు 20 లక్షల ఎకరాల్లో ప్రకృతిసేద్యం చేస్తున్న రాష్ట్రం మనది ఒక్కటే అన్నారు.'ఎక్స్'లోనే మరో పోస్టులో 2019 నాటికి పోలవరం 72 నిర్మాణం పూర్తి చేశాము. గత ప్రభుత్వంలో కేవలం 3.84 పనులు మాత్రమే జరిగాయి. >>2

# రాష్ట్రాభివృద్ధిలో ఎంపీలు కీలకం

## కేంద్రం నుంచి మరింతగా నిధులు రాబట్టాలి

## ఆయా శాఖల ప్రతినిధులతో మాట్లాడండి

## బడ్జెట్ సెషన్‌లోనే అమరావతికి రాజముద్ర

### టిడిపిపి సమావేశంలో ఎంపీలకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం


ఆదివారం టిడిపి ఎంపీల సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, జనవరి 25 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రాభివృద్ధిలో ఎంపిల భాగస్వామ్యం కీలకంగా ఉండాలని, మన రాష్ట్రానికి ఇంకేం సాధించవచ్చనే దానిపై ఆలోచించి నిధులను రాబట్టాలని ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు టిడిపి ఎంపిలకు దిశానిర్దేశం చేశారు. తమ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అభివృద్ధికి అవ కాశాలు, సమస్యల పరిష్కారాలపై దృష్టి పెట్టాలన్నారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన టిడిపిపి సమావేశం జరిగింది. జనవరి 28 నుంచి ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలు, కేంద్రంతో జరపాల్సిన సంప్రదింపులు వంటి అంశాలపై సిఎం చంద్రబాబు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశానికి టిడిపి లోక్ సభ, రాజ్యసభ ఎంపీలు, మంత్రి లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు హాజరయ్యారు. కేంద్రంలోని వివిధ మంత్రిత్వ శాఖలతో సంప్రదింపులు జరపడానికి ఎంపిలకు కొన్ని శాఖలను అప్పజెప్పామని ఆయా శాఖలకు సంబంధించి ఎపిలో జరుగుతున్న కార్యక్రమాలను ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు మంత్రులు, సెక్రటరీలతో మాట్లాడాలని అన్నారు. కేంద్రంతో సంప్రదింపులు జరపాల్సిన సమయాల్లో ఆయా శాఖలకు సంబంధించి కేంద్రంలో ఉన్న ప్రతినిధులతో మాట్లాడి.. రాష్ట్రానికి మేలు జరిగేలా పనులను, నిధులను సాధించాల్సిన బాధ్యతను ఎంపిలు తీసుకోవాలని సిఎం చెప్పారు. రాష్ట్ర అంశాలపై అవగాహన పెంచుకునేందుకు ఫిబ్రవరిలో జరిగే కలెక్టర్ల సదస్సులో ఎంపిలు అందరూ వర్చువల్‌గా పాల్గొనాలని స్పష్టం చేశారు. వెనకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజ్, పూర్వోదయ పథకం, పోలవరం-నల్లమల సాగర్. ఈ మూడింటిని ప్రాధాన్యతాంశాలుగా తీసుకోవాలన్నారు. అలాగే ఎపి రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ ఈ సెషన్లోనే బిల్లు పెట్టనున్నారని, దీనిపై కేంద్రంలోని సంబంధిత మంత్రి, అధికారులతో టచ్‌లో ఉండాలని సిఎం సూచించారు. వీటితో పాటు ఎన్డీఏ ప్రభుత్వం ఎపిలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోందనే అంశాలను పార్లమెంటులో వివిధ సందర్భాల్లో ప్రస్తావించాలని సూచించారు. సభలో టిడిపికి చెందిన ఎంపీలందరూ మాట్లాడాలని, సమస్యలు ఉత్పన్నమైనా పట్టు వదలకుండా ప్రయత్నించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**వివాదాలు వద్దు... నీళ్లు కావాలి:** కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెడుతున్న క్రమంలో ఎపి ప్రాజెక్టులకు నిధులు కేటాయించేలా చూడాలని ఎంపిలకు సిఎం సూచించారు. పోలవరం ప్రాజెక్టుకు తాజా అంచనాలు ఇచ్చామని సిఎం సమావేశంలో ప్రస్తావించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతోపాటు, ఆర్ అండ్ ఆర్ పూర్తి చేయాలని దీనికి సంబంధించి రూ.12,000కోట్లు ఇంకా కేంద్రం >>2

# గన్ మిస్ ఫైర్

## ఎఆర్ కానిస్టేబుల్ మృతి


పెద్దయ్య(ఫైల్)

**డోన్‌రూరల్,జనవరి 25 ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా డోన్ రైల్వే జి ఆర్ పి అవుట్ పోస్ట్ కార్యాలయంలో ప్రమాదవశాత్తు గన్ మిస్ ఫైర్ అయి ఎఆర్ కానిస్టేబుల్ పెద్దయ్య మృతి చెందినట్లు గుంతకల్ జీఆర్పి డిఎస్పి శ్రీనివాస్ ఆచరి కర్నూల్ రైల్వే సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి డోన్ జీఆర్‌పి ఎస్సై బిందు మాధవి తెలిపారు. గత రాత్రి డ్యూటీ ముగించుకొని వేకువజామున మూడు గంటలకు జి ఆర్ పి అవుట్ పోస్ట్ కార్యాలయంలో గన్ సరెండర్ చేసే సమయంలో ప్రమాదవశాత్తు గన్ ఫైర్ అయ్యి మృతి చెందడం జరిగిందని సహచర సిబ్బంది తెలిపారు. >>2

# ఓటు.. బాధ్యత కూడా

## ప్రజాస్వామ్య పటిష్టతకు ఓటు హక్కు వినియోగమే బలమైన పునాది

### 16వ జాతీయ ఓటర్ల దినోత్సవంలో సిఎస్ విజయానంద్



**విజయవాడ.జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ తెలిపారు.స్థానిక తుమ్మల పల్లి కళాక్షేత్రం లో 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ హాజరై మాట్లాడుతూ ప్రతి సంవత్సరం జనవరి 25న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటామన్నారు. భారత ఎన్నికల సంఘం 1950, జనవరి 25న స్థాపించబడిన ప్రకారం ఈ రోజున నిర్వహిస్తామన్నారు. ఓటింగ్ ప్రక్రియలో పౌరుల భాగస్వామ్యాన్ని పెంచడం, ముఖ్యంగా యువ ఓటర్లను ప్రోత్సహించడం,వారి హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడం ఈ దినోత్సవ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. ఈ ఏడాది "నా భారత్ నా ఓటు" థీమ్‌తో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఓటు వేయడం కేవలం ఒక హక్కు మాత్రమే కాదు ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. ప్రతిఓటు ప్రజాస్వామ్య భారత నిర్మాణానికి బలమైన పునాది వేస్తుందన్నారు. భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని, దీని బలం పౌరుల భాగ స్వామ్యంలోనే ఉందన్నారు. 18 ఏళ్లు నిండిన అర్హులైన ప్రతి పౌరుడిని ఓటరుగా నమోదు చేసి, వారికి ఓటరు గుర్తింపు కార్డులు (EPIC) >>2

# ఫిబ్రవరి 11 నుంచి బడ్జెట్ అసెంబ్లీ

**విజయవాడ.జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ఫిబ్రవరి 11వ తేదీ నుంచి ప్రారంభం కానున్నట్లు సమాచారం.ఈ సమావేశాల్లో భాగంగా ఫిబ్రవరి 14న వార్షిక బడ్జెట్‌ను సభలో ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, అభివృద్ధి ప్రణాళికలు, సంక్షేమ పథకాలకు బడ్జెట్‌లో ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. సభ ప్రారంభమైన తొలి రోజున ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్ర గవర్నర్ ప్రసంగించనున్నారు. ప్రభుత్వ విధానాలు, ప్రాధాన్యాలు, రానున్న కాలంలో అమలు చేయబోయే కార్యక్రమాలపై గవర్నర్ ప్రసంగంలో ప్రస్తావించే అవకాశం ఉంది. అదే రోజు శాసనసభ బిజినెస్ అడ్వైజరీ కమిటీ (బిఏసీ) సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో సభ నిర్వహణ తేదీలు, చర్చించాల్సిన అంశాలు, బిల్లుల షెడ్యూల్‌పై నిర్ణయం తీసు కోనున్నారు. ఈ బడ్జెట్ సమావేశాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి. బడ్జెట్‌పై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య విస్తృత చర్చలు జరిగే అవకాశం ఉండటంతో పాటు, ప్రజా సమస్యలు, అభివృద్ధి అంశాలపై తీవ్ర వాదనలు జరగనున్నట్లు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ప్రాథమిక సమాచారాన్ని అనుసరించి మొత్తం 20 రోజులు పాటు జరిగే అవకాశం ఉంది.

# 'పద్మ' విజేతలు

**పద్మ విభూషణ్**
ధర్మేంద్ర సింగ్ డియోల్ (మహారాష్ట్ర)
కెటి థామస్ (కేరళ)
ఎన్ రాజన్ (ఉత్తర్‌ప్రదేశ్)
పి నారాయణన్ (కేరళ)
విఎస్ అచ్యుతానందన్ (కేరళ)

**పద్మభూషణ్**
అల్కా యగ్నిక్ (మహారాష్ట్ర)
భగత్ సింగ్ కోశ్యారి (ఉత్తరాఖండ్)
కల్లిపాటి రామసామి పళనిస్వామి (తమిళనాడు)
మమ్ముట్టి (కేరళ)
నోరి దత్తాత్రేయ (అమెరికా)
పియూష్ పాండే (మహారాష్ట్ర)
ఎస్‌కెఎం మైలనందన్ (తమిళనాడు)
శతావధాని ఆర్ గణేశ్ (కర్ణాటక)
శిబూసొరేన్ (జార్ఖండ్)
ఉదయ్ కొటక్ (మహారాష్ట్ర)
వికె మల్హోత్రా (ఢిల్లీ)
వెల్లపల్లి నటేశన్ (కేరళ)
విజయ్ అమృత్‌రాజ్ (అమెరికా)

**పద్మశ్రీ**
ఎఇ ముథునయగమ్ (కేరళ)
అనిల్ కుమార్ రస్తోగి (ఉత్తర్‌ప్రదేశ్)
అంకే గౌడ ఎం. (కర్ణాటక)
అర్మిడా ఫెర్నాండెజ్ (మహారాష్ట్ర)
అర్వింద్ వైద్య (గుజరాత్)
అశోక్ ఖడే (మహారాష్ట్ర)
అశోక్ కుమార్ సింగ్ (ఉత్తర్‌ప్రదేశ్)
అశోక్ కుమార్ హల్దార్ (పశ్చిమబెంగాల్)
బల్‌దేవ్ సఇంగ్ (పంజాబ్)
భగవాన్‌దాస్ రాయిక్వర్ (మధ్యప్రదేశ్)
భరత్ సింగ్ భారతి (బీహార్)
భిక్ల్యా లడక్యా ధిండా (మహారాష్ట్ర)
బిశ్వ బంధు (బీహార్)
బ్రిజ్ లాల్ భట్ (జమ్మూకాశ్మీర్)
బుద్ధా రష్మి మణి (ఉత్తర్‌ప్రదేశ్)
డాక్టర్ బుధ్రి తటి (ఛత్తీస్‌గఢ్)
చంద్రమౌళి గడ్డమనుగు (తెలంగాణ)
చరణ్ హెంబ్రమ్ (ఒడిశా)
చిరంజి లాల్ యాదవ్ (ఉత్తర్‌ప్రదేశ్)
దీపికా రెడ్డి (తెలంగాణ)
ధార్మికలాల్ చునిలాల్ పాండ్యా (గుజరాత్)
గద్దె బాబు రాజేంద్రప్రసాద్ (ఆంధ్రప్రదేశ్)
గఫ్రుద్దీన్ మీవాటి జోగి (రాజస్థాన్)
గంభీర్ సఇంగ్ యోన్‌జోన్ (పశ్చిమబెంగాల్)
గరిమెళ్ల బాలక్రిష్ణ ప్రసాద్ (ఆంధ్రప్రదేశ్)
గాయత్రి బాలసుబ్రమణియన్, రంజని బాలసుబ్రమణియన్ (తమిళనాడు)
గోపాల్ జీ త్రివేది (బీహార్)
గూడూరు వెంకట్‌రావు (తెలంగాణ)
హెచ్‌వి హండే (తమిళనాడు)
హల్లీ వార్ (మేఘాలయ)
హరీ మాధబ్ ముఖోపాధ్యాయ (పశ్చిమబెంగాల్)
హరిచరణ్ సైకియా (అసోం)
హర్మన్‌ప్రీత్ కౌర్ భుల్లార్ (పంజాబ్)
ఇంద్రజిత్ సింగ్ సింధు (చండీఘర్)
జనార్ధన్ బాపురావు బోథే (మహారాష్ట్ర)
జోదేష్ డియురి (అసోం)
జుజెర్ వాసి (మహారాష్ట్ర)
జ్యోతిష్ దేబ్‌నాథ్ (పశ్చిమబెంగాల్)
కె.పజనీవెల్ (పుదుచ్చేరి)
కె.రామసామి (తమిళనాడు)
కె.విజయ్ కుమార్ (తమిళనాడు)
కబీంద్ర పుర్కయస్థ (అసోం)
కైలాస చంద్ర పంత్ (మధ్యప్రదేశ్)
కలమండలం విమల మీనన్ (కేరళ)
కెవాల క్రిష్ణన్ థక్రల్ (ఉత్తర్‌ప్రదేశ్)
ఖేమ్ రాజ్ సుంద్రియాల్ (హర్యానా)
కొల్లకల్ దేవకి అమ్మ జి (కేరళ)
కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ (తెలంగాణ)
కుమార్ బోస్ (పశ్చిమబెంగాల్)
కుమారసామి థంగరాజ్ (తెలంగాణ)
ప్రొఫెసర్ లార్స్-క్రిస్టియన్ కోచ్ (జర్మనీ)
లియుడ్‌మిలా విక్టోరోవ్న ఖోఖ్లోవ (రష్యా)
మాధవన్ రంగనాథన్ (మహారాష్ట్ర)
మాగంటి మురళీమోహన్ (ఆంధ్రప్రదేశ్)
మహేంద్రకుమార్ మిశ్రా (ఒడిశా)
మహేంద్రనాథ్ రాయ్ (పశ్చిమబెంగాల్)
మామిడాల జగదీష్ కుమార్ (ఢిల్లీ)
మంగళ కపూర్ (ఉత్తర్‌ప్రదేశ్)
మిర్ హజిభాయ్ కసమ్‌భాయ్ (గుజరాత్)
మోహన్ నగర్ (మధ్యప్రదేశ్)
నారాయణ్ వ్యాస్ (మధ్యప్రదేశ్)
నరేష్ చంద్ర దేవ్ వర్మ (త్రిపుర)
నీలేష్ వినోద్‌చంద్ర మండ్లేవాలా (గుజరాత్)
నురుద్దీన్ అహ్మద్ (అసోం)
ఉథువార్ తిరుథణి స్వామినాథన్ (తమిళనాడు)
డాక్టర్ పద్మ గుర్మీత్ (లడఖ్)
పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి (తెలంగాణ)
పొఖిల లెక్‌థెపి (అసోం)
డాక్టర్ ప్రభాకర్ బసవప్రభు కొరె (కర్ణాటక)
ప్రతీక్ శర్మ (అమెరికా)
ప్రవీణ్ కుమార్ (ఉత్తర్‌ప్రదేశ్)
ప్రేమ్ లాల్ గౌతమ్ (హిమాచల్‌ప్రదేశ్)
ప్రొసెన్‌జిత్ ఛటర్జీ (పశ్చిమబెంగాల్)
డాక్టర్ పుణ్యమూర్తి నటేశన్ (తమిళనాడు)
ఆర్.కృష్ణన్ (తమిళనాడు)
ఆర్‌విఎస్ మణి (ఢిల్లీ)
రబిలాల్ తుడు (పశ్చిమబెంగాల్)
రఘుపత్ సింగ్ (ఉత్తర్‌ప్రదేశ్)
రఘువీర్ తూకారామ్ ఖేడ్కర్ (మహారాష్ట్ర)
రజాస్టాపథి కలియప్ప గౌండర్ (తమిళనాడు)
రాజేంద్రప్రసాద్ (ఉత్తర్‌ప్రదేశ్)
రమారెడ్డి మామిడి (తెలంగాణ)
రామమూర్తి శ్రీధర్ (ఢిల్లీ)
రామచంద్ర గాడ్‌బోలె-సునీత గాడ్‌బోలె (ఛత్తీస్‌గఢ్)
రతిలాల్ బోరిసాగర్ (గుజరాత)
రోహిత్ శర్మ (మహారాష్ట్ర)
ఎస్‌జి సుశీలమ్మ (కర్ణాటక)
సంగ్‌యుసంగ్ ఎస్ పొన్‌గేనర్ (నాగాలాండ్)
నిరంజన్ దాస్ (పంజాబ్)
శరత్‌కుమార్ పాత్ర (ఒడిశా)
సరోజ్ మండల్ (పశ్చిమబెంగాల్)
సతీష్ షా (మహారాష్ట్ర)
సత్యనారాయణ్ నువాల్ (మహారాష్ట్ర)
సవిత పునియా (హర్యానా)
ప్రొఫెసర్ షఫీ ఫౌఖ్ (జమ్మూకాశ్మీర్)
శశి శేఖర్ వెంపాటి (కర్ణాటక)
శ్రీరంగ్ దేవబ లాడ్ (మహారాష్ట్ర)
శుభ వెంకటేశా అయ్యంగార్ (కర్ణాటక)
శ్యాంసుందర్ (ఉత్తర్‌ప్రదేశ్)
సిమాంచల్ పాత్రో (ఒడిశా)
శివశంకరి (తమిళనాడు)
డాక్టర్ సురేష్ హనగవడి (కర్ణాటక)
స్వామి బ్రహ్మదేవ్ జి మహారాజ్ (రాజస్థాన్)
టిటి జగన్నాథన్ (కర్ణాటక)
తగరామ్ భీల్ (రాజస్థాన్)
తరుణ్ భట్టాచార్య (పశ్చిమబెంగాల్)
టెకి గుబిన్ (అరుణాచల్ ప్రదేశ్)
తిరువారుర్ భక్తవత్సలం (తమిళనాడు)
త్రిపాఠి ముఖర్జీ (పశ్చిమబెంగాల్)
వీజినాథన్ కామకోటి (తమిళనాడు)
వెంపటి కుటుంబ శాస్త్రి (ఆంధ్రప్రదేశ్)
వ్లాదిమిర్ మెస్ట్‌విరిసిప్లీ (జార్జియా)
యుమ్నమన్ జత్రా సింగ్ (మణిపూర్)

# టెన్నిస్ స్టార్ విజయ్‌కు పద్మభూషణ్

## రోహిత్ శర్మ, హర్మన్ ప్రీత్‌లకు పద్మశ్రీలు




**హైదరాబాద్, జనవరి 25, ప్రభాతవార్త :** దేశాభివృద్ధిలో వివిధ రంగాలలో విశేష కృషి చేసిన వారికి ఇచ్చే పద్మ పురస్కారాల్లో ఈ ఏడాది క్రీడాకారులకు పెద్దపీట వేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ పురస్కారాలలో భారత క్రికెట్ జట్టుకు ఎన్నో చిరస్మరణీయ విజయాలను అందించిన రోహిత్ శర్మ, మహిళల టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ లకు పద్మశ్రీ అవార్డులకు ఎంపికయ్యారు. అలాగే భారత టెన్నిస్ దిగ్గజం, టెన్నిస్ కోర్టులో భారతదేశ కీర్తిని దశదిశలా చాటిన విజయ్ అమృత్‌రాజ్‌కు దేశ మూడవ అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్ లభించింది.

## భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు

# అకోశ చక్ర

**న్యూఢిల్లీ, జనవరి 25:** భారత వ్యోమగామి శుభాంశు శుక్లాకు భారత సైనిక పురస్కారం అశోక చక్రను ప్రకటించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఈ నెల 26న ఢిల్లీలో జరగనున్న గణతంత్ర వేడుకల్లో ఈ అవార్డు ప్రదానం చేయనున్నట్లు జాతీయ మీడియా పేర్కొంది. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలోకి వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా శుభాంశు శుక్లా రికార్డు సృష్టించిన నేపథ్యంలో భారత ప్రభుత్వం శుక్లాకు ఈ పురస్కారాన్ని ప్రకటించినట్లు తెలుస్తోంది. అయితే దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. గత ఏడాది నిర్వహించిన యాక్సియం 4 మిషన్‌లో భాగంగా భారత వ్యోమగామి శుభాంశు శుక్లా విజయవంతంగా అంతరిక్ష యాత్ర పూర్తి చేసిన విషయం తెలిసిందే. యాక్సిఎం 4 మిషన్‌లో భాగంగా పెగ్గీ విట్సన్, స్లావోస్జ్ ఉజ్నాన్స్‌కి - విస్నియెస్కీ, టిబర్ కపులతో కలిసి ఐఎస్ఎస్‌కు వెళ్లిన శుభాంశు అంతరిక్షంలో అనేక ప్రయోగాలు చేశారు. ఖగోళంలోని జీరో గ్రావిటీ పరిస్థితుల్లో మానవ కండరాలకు కలిగే నష్టంపై అధ్యయనం చేశారు. ఖగోళంలో మానవ జీర్ణ వ్యవస్థ ఎలా పనిచేస్తుందన్న అంశంపై ఒక వీడియోను చిత్రీకరించారు. అంతరిక్షంలో వ్యోమగాముల మానసిక ఆరోగ్యంపై సైతం అధ్యయనం చేశారు.

# విరిసిన 'పద్మా'లు

>> నందన్ (రాజకీయం), బాలీవుడ్ దివంగత నటుడు ధర్మేంద్ర (కళా రంగం), కెటి థామస్ (ప్రజా సంబంధాలు), నారాయణన్ (రచయిత), ఎన్.రాజమ్ (కళ)లకు పద్మవిభూషణ్ వరించింది. మలయాళ నటుడు మమ్ముట్టి, ప్రముఖ కేన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ నోరి దత్తాత్రేయుడు, ఝార్ఖండ్ మాజీ సిఎం శిబు సోరెన్ (మరణానంతరం), అడ్మాన్ పియూష్ పాండే (మరణానంతరం), కోటక్ మహీంద్రా బ్యాంక్ వ్యవస్థాపకుడు ఉదయ్ కోటక్, సింగర్ అల్కా యాజ్ఞిక్, మాజీ టెన్నిస్ క్రీడాకారుడు విజయ్ అమృత్‌రాజ్, మహారాష్ట్ర మాజీ గవర్నర్ భగత్ సింగ్ కోష్యారీ, ప్రముఖ కేరళ సామాజిక నేత, ఎస్ఎన్డీపీ యోగం సుప్రీం వెల్లపల్లి నటేషన్, బిజెపి మాజీ ఎంపి వికె మల్హోత్రాలను పద్మభూషణ్‌లకు ఎంపికి చేసింది. క్రికెటర్ రోహిత్ శర్మ, హర్మన్‌ప్రీత్ కౌర్‌లకు పద్మశ్రీ వరించింది. అవార్డు విజేతల్లో మారుమూల, వెనుకబడిన ప్రాంతాలు సహా వివిధ ప్రాంతాలకు చెందినవారు. దశాబ్దాలుగా అట్టడుగు స్థాయిలో పనిచేశారు. ఆరోగ్య సంరక్షణ, విద్య, జీవనోపాధి కల్పన, పారిశుద్ధం, పర్యావరణ స్థిరత్వం, సంప్రదాయ కళలు, వారసత్వ పరిరక్షణ వంటి రంగాల్లో సేవలు అందించారు. పద్మ అవార్డులను అందుకోనున్న వారిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు చెందిన 11 మంది ఉన్నారు. మామిడి రామారెడ్డి (పాడి, పశు సంవర్ధక విభాగంలో సేవలు), కళా విభాగంలో టాలీవుడ్ నటులు మాగంటి మురళీ మోహన్, రాజేంద్ర ప్రసాద్, తెలంగాణకు చెందిన దీపికా రెడ్డి, సాహిత్యంలో వెంపటి కుటుంబశాస్త్రి(ఏపి), విజయ్ ఆనంద్ రెడ్డి, గడ్డిమానుగు చంద్రమోళి (తెలంగాణ), సంగీత కళాకారుడు, గతేడాది కన్నుమూసిన టిటిడి మాజీ విద్వాంసుడు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్‌కు మరణానంతరం పద్మశ్రీ దక్కింది. యుజిసి మాజీ ఛైర్మన్, నల్లగొండ జిల్లాకు చెందిన మామిడాల జగదీష్ కుమార్ (ఢిల్లీ), సిసిఎంబి శాస్త్రవేత్త డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ (తమిళనాడు)ను జన్యసంబంధిత పరిశోధనలకు గానూ పద్మశ్రీ అవార్డులు వరించాయి.

# నారీశక్తితో దేశ వికాసం

>> లిఖించారు. గత సంవత్సరం చెస్ ప్రపంచ కప్ ఫైనల్ మ్యాచ్ ఇద్దరు భారతీయ మహిళల మధ్య జరిగింది. ఈ ఉదాహరణలు క్రీడా ప్రపంచంలో భారత్‌కు చెందిన నారీమణుల ఆధిపత్యానికి నిదర్శనం. దేశ ప్రజలు వారిని చూసి గర్విస్తున్నారు. పంచాయతీ రాజ్ సంస్థలలో మహిళా ప్రతినిధుల సంఖ్య దాదాపు 46 శాతంగా ఉంది. మహిళల రాజకీయ సాధికారతను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్లేందుకు నారీ శక్తి వందన్ అధినియం మరింత బలాన్ని ఇస్తుందని హర్షంప్రకటించారు. వికసిత భారత్ నిర్మాణంలో నారీ శక్తి పాత్ర కీలకమైనదని పేర్కొంటూ జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రాముఖ్యతను ప్రజలు గుర్తించాలని సూచించారు. దేశ ప్రజలకు ఓటు హక్కు అనేది రాజ్యాంగం ప్రసాదించిన వరమని, తమ ఓటుహక్కును వినియోగించుకోవడం ద్వారా రాజకీయ అవగాహన కూడా పెరుగుతుందని అన్నారు. ఇటీవలి ఎన్నికల్లో మహిళల భాగస్వామ్యం గణనీయంగాపెరిగిందన్నారు. మహిళల సర్వోతముఖాభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని కృషిచేస్తోందని, బేటీ పడావో పేటా బచావోనుంచి రిజర్వేషన్లవరకూ మహిళలప్రాతినిధ్యం పెరిగిందన్నారు. 57 కోట్ల జన్‌ధన్‌ఖాతాలు మహిళల్లో పెరుగుతున్న స్వయంసమృద్ధికి నిదర్శనమని పేర్కొన్నారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకూ అన్ని రంగాల్లోను మహిళల భాగస్వామ్యం పెరిగిందన్నారు. పంచాయతీ రాజ్ సంస్థల్లో మహిళల వాటా 56శాతానికి పెరిగిందని, నారిశక్తి వందన్ అధినియంతో మహిళల సాధికారతకు మరింత ప్రాధాన్యం పెరిగిందన్నారు. అణగారిన వర్గాల సంక్షేమానికి జన్‌జాతీయ గౌరవ్‌దివస్ జరుపుకుంటున్నామని అన్నారు. భగవాన్ బిర్సాముండా 150వ జయంతిరోజును ఈ ప్రత్యేక దివస్ నిర్వహిస్తున్నామన్నారు. వైద్యఆరోగ్యపరంగా దేశంలో రక్తహీనతను తగ్గించేందుకు, సికెల్‌సెల్ అనీమియా నిర్మూలన మిషన్‌కింద ఆరుకోట్ల స్క్రీనింగ్స్ పూర్తిచేసుకోగలిగామన్నారు. పీఎం జన్‌మాన్‌యోజన, ధర్తీ, ఆబా జన్‌జాతీయ గ్రామ్ ఉత్కర్ష్ అభియాన్ వంటి పథకాలు గిరిజన నిమ్నజాతుల అభ్యునతికి నిర్దేశించినవేనని రాష్ట్రపతి పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటివారు అన్నదాతలని వారి కృషితోనే ఆహారోత్పత్తుల్లో స్వయం సమృద్ధిని సాధించామని గుర్తుచేసారు. దేశంలో 81 కోట్లమందికి అంత్యోదయ పథకం కింద పిఎం గరీబ్‌కల్యాణ్ అన్నయోజన అమలుచేస్తున్నట్లు తెలిపారు. నాలుగు కోట్ల పక్కాగృహాల నిర్మాణం, నిరుపేదలకు మంచినీరు, విద్యుత్, ఇతర ప్రాథమిక వసతులన్నీ ఒనగూరుతున్నాయన్నారు. మహాత్మా గాంధీ నిర్దేశించిన సర్వోదయ స్ఫూర్తితోనే ఈపథకాలు కొనసాగుతున్నాయన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధికి మేరా యువభారత్ లేదా మై భారత్ వంటివి శాస్త్రసాంకేతికరంగాల్లో యువతలోని నైపుణ్యాన్ని మరింత మెరుగుపుస్తున్నాయన్నారు. 2047 నాటికి వికసిత్‌భారత్ లక్ష్యసాధనలో యువత కీలక భూమిక పోషించనున్నదని ద్రౌపది ముర్ము తెలిపారు. జ్ఞానభారతం మిషన్‌తో మన సాంప్రదాయ వనరులైన ఫిలాసఫీ, మెడిసిన్, జ్యోతిషం, గణితం, సాహిత్యం, కళలు వంటి వాటిని భద్రపరుచుకుంటున్నామని ఆమె అన్నారు. భారత రాజ్యాంగంపై అవగాహన మరింత పెంచేందుకుగాను ప్రస్తుతం అన్ని భారతీయ భాషాల్లోను రాజ్యాంగప్రతులను అందుబాటులోకి తెచ్చామని ఆమె అన్నారు. దీనితో రాజ్యాంగంపై పూర్తి అవగాహనతోపాటు జాతీయతాభావం మరింతపెరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు మధ్య అంతరాలు పెరగకూడదని, వారధిగానే ఉండాలన్నారు. ఇందుకోసమే అనవసర చట్టాలు అనేకం రద్దు కావించామని, అనేక లొసుగులున్న బిల్లులను కూడా నిర్మూలించామన్నారు. ప్రజోపయోగకరంగా మారేందుకు చట్టాలను మరింత సరళీకృతంచేసినట్లు రాష్ట్రపతి పేర్కొన్నారు. వికసిత్‌భారత్ లక్ష్యసాధనలోభాగంగానే డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వచ్చాయన్నారు. ప్రపంచంలోని డిజిటల్ లావాదేవీల్లో 50శాతం భారత్‌లోనే కొనసాగుతున్నాయన్నారు. ఆపరేషన్ సింధూర్‌తో గత ఏడాది మనం శతృవులకు మన సత్తాను చూపించామని, అనేకమంది ఉగ్రవాదులు ఉనికినే కోల్పోయారని అన్నారు. రక్షణరంగంలో మన స్వయం సమృద్ధి అనడానికి ఆపరేషన్ సింధూర్ నిదర్శనమన్నారు. విలువైన పుడమితల్లి వనరులను భావితరాలకు మేలుచేసేవిధంగా సిద్ధంచేసామన్నారు.

# రాష్ట్రాభివృద్ధిలో ఎంపీలు కీలకం

>> నుంచి రావాలని చెప్పారు. 2027 జూన్‌లో జరిగే గోదావరి పుష్కరాల లోపు పోలవరం నిర్మాణం పూర్తి చేయగలిగితే బావుంటుంది. రాష్ట్రంలో నిర్మించ తలపెట్టిన జలవనరుల ప్రాజెక్టులపై పొరుగు రాష్ట్రాలతో వివాదాలు అవసరం లేదని ముఖ్యమంత్రి అన్నారు. నల్లమల సాగర్ వంటి అంశాలు పార్లమెంటులో ప్రత్యక్షంగానైనా.. పరోక్షంగానైనా ప్రస్తావనకు వస్తే ఏపి వాదనలు గట్టిగా వినిపించాలని సూచించారు. తెలంగాణ కాళేశ్వరం నిర్మించి... మంజీరాకు నీళ్లను తరలించినా... ఏపీ అభ్యంతరం చెప్పలేదన్న విషయాన్ని కేంద్రానికి అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ఇదే సందర్భంలో నల్లమల సాగర్ ప్రాజెక్టుకు అనుమతుల విషయంలో తెలంగాణ అభ్యంతరం చెప్పడం కరెక్ట్ కాదనే అంశాన్ని వివరించాలని సిఎం ఎంపిలకు స్పష్టం చేశారు. ఇక అమరావతి నిర్మాణ పనులు వేగవంతం అయ్యాయని, రెండో దశ అమరావతి కూడా ప్రారంభం కానుందని ముఖ్యమంత్రి వెల్లడించారు.

**ఎక్కువ నిధులు రాబట్టడమే లక్ష్యం**

పూర్వోదయ ప్రాజెక్టు కింద రూ.40 వేల కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేలా ప్రణాళికలు రూపొందించామని సిఎం చంద్రబాబు ఎంపిలకు వివరించారు. ఇచ్ఛాపురం నుంచి తడ వరకు నాలుగు లేన్ల రైల్వే ట్రాక్ వేసేలా చూడాలని చెప్పారు. ముఖ్యంగా రైల్వే శాఖలో ఎక్కువగా నిధులు ఉంటాయని.. వాటిని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. ఫ్లైఓవర్లు, రోడ్ ఓవర్ బ్రిడ్జిలను రైల్వే శాఖ పెద్ద ఎత్తున చేపట్టేందుకు సిద్ధంగా ఉందని పార్లమెంట్ నియోజకవర్గాల్లో అలాంటివి ఏమైనా ఉంటే ఆ పనులను గుర్తించి, నిధులను తెచ్చుకుని పనులు చేపట్టాలని సిఎం ఎంపిలకు సూచించారు. వైద్య రంగంలో ప్రస్తుతం రెండో స్థానంలో ఏపి ఉందని... పిపిపి పద్ధతుల్లో ఆస్పత్రుల నిర్మాణం చేపట్టేందుకు, విజిఎఫ్ కూడా ఇచ్చేందుకు కేంద్రం సుముఖంగా ఉందని చెప్పారు. దీన్ని ప్రతి ఎంపీ దృష్టిలో పెట్టుకుని దానికి అనుగుణంగా వ్యవహరించాలని కోరారు. సభలో కానీ క్షేత్ర స్థాయిలో కానీ కూటమి లక్ష్యాలకు విఘాతం కలిగించేలా ఎట్టి పరిస్థితుల్లోనూ వ్యవహరించవద్దని సిఎం ఆదేశించారు.

**జాతీయ అంశాలపైనా మాట్లాడండి:** విభజన సమస్యలు, జాతీయ రహదారుల విస్తరణ, సాగరమాల ప్రాజెక్టుల్లో చేపడుతున్న పనుల పురోగతిని తెలుసుకోవాలని సిఎం చంద్రబాబు ఎంపీలకు సూచించారు. కేంద్రం నుంచి ఏ మేరకు నిధులు రాబట్టవచ్చో చూడాలన్నారు. రాష్ట్రస్థాయి అంశాలే కాకుండా... జాతీయ స్థాయిలో ఎన్డీఏ చేపడుతున్న వివిధ కార్యక్రమాలపై అవగాహన పెంచుకోవడంతోపాటు... ప్రతిపక్షాలు బిజెపిపై విమర్శలు చేస్తున్న సమయంలో ధీటుగా సమాధానం చెప్పేందుకు చొరవ చూపాలని సిఎం ఎంపిలకు సూచించారు. మరోవైపు ఎమ్మెల్యేలతో సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి ఎంపిలు కృషి చేయాలని మంత్రి లోకేష్ సూచించారు. ఎంపిలు కూడా పార్టీ కార్యాలయానికి తరచూ వస్తుండాలని చెప్పారు. అంతర్జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న పారిశ్రామిక అభివృద్ధిపై చర్చ జరుగుతోందని వెల్లడించారు. దావోస్ వరల్డ్ ఎకనమిక్ ఫోరంలో ఈ విషయం స్పష్టంగా కనిపించిందని చెప్పారు. దావోస్‌లో తాను వివిధ సెషన్లలో జాతీయ, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు, ప్రముఖులతో సమావేశమయ్యాయని వారంతా ఇండియా సరైన మార్గంలో వెళ్తోందని చెప్పడంతో పాటు ఏపి అభివృద్ధి గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారని ఎంపిలకు లోకేష్ వివరించారు.

# అమరావతి నిర్మాణాన్ని ఆపేవారు లేరు..

>> ఇప్పటి వరకు 86.10 నిర్మాణ పనులు పూర్తయ్యాయి. 2027 డిసెంబరు నాటికి ప్రాజెక్టు పూర్తి చేసి, జాతికి అంకితం చేస్తాము. గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే. అమరావతి రైతులు, మహిళలు రాజధాని కోసం పోరాడుతుంటే బాత్ రూమ్ లపై డ్రోన్లు ఎగరేశారు. అమరావతి రైతులు న్యాయస్థానం నుంచి దేవస్థానం పాదయాత్రకూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారు. గత పాలకుల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయారు. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారు. ఆఖరుకు సింగపూర్ లాంటి ప్రభుత్వంపైనా అభాండాలు వేసి ప్రాజెక్టు నుంచి వైదొలిగేలా చేశారు. 2019- 24 వరకూ రాష్ట్రం తీవ్రస్థాయిలో అరాచకాలను భరించింది. గత పాలకులు టీడీపీ కార్యాలయంపై కూడా దాడి చేశారుఅని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. బాధ్యత కలిగిన నాయకుడిని కాబట్టే ప్రజలు నన్ను నాలుగోసారి ఎన్నుకున్నారు. సామాజిక మాధ్యమాల్లో ఫేక్ ప్రచారాలు, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామన్నారు.



పతాక ఆవిష్కరణ తరువాత గవర్నర్ ప్రసంగించేందుకు సిద్ధమైన వేదిక

# 'డే' వేడుకలకు అంతారెడీ

>> అధికారి ఆర్.సుస్మిత పరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తున్నారు. భారత ఆర్మీ , ఆంధ్రప్రదేశ్ 2వ పోలీస్ బెటాలియన్, సి.ఆర్.పి.ఎఫ్, పోలీసు సాయుధ దళాలు, ఆంధ్రప్రదేశ్ 16వ పోలీస్ బెటాలియన్, అన్ని రంగాల్లో లోతైన సాంకేతికత ఇతివృత్తంతో ఆర్టీజిఎస్ శకటాలను ప్రదర్శించనున్నాయి. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్, ప్రోటోకాల్ సంచాలకులు మోహన రావు, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



నాందేడ్‌లోని గురుగోవింద్ సింగ్ సాయిబా సమాధి మందిరంలో డిసిఎం పవన్ కళ్యాణ్, మహారాష్ట్ర సిఎం ఫడ్నవీస్

# సంప్రదాయ జీవనంతోనే మానవీయ విలువలు

## నాందేడ్ గురుద్వారాను సందర్శించిన డిసిఎం పవన్

**విజయవాడ,జనవరి 25,ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయ సనాతన సంప్రదాయక జీవనం అత్యుత్వ మానవీయ విలువలను నేర్పుతుందని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఉద్ఘాటించారు. అనితర సాధ్యమైన త్యాగపూరిత జీవితాన్ని ప్రబోధిస్తుందన్నారు. గురు తేగ్ బహదూర్ సింగ్ దేశ ప్రజలందరికి స్ఫూర్తిదాయకమన్నారు.ఆయన త్యాగమయ జీవనం ఆదర్శనీయమన్నారు.రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలసి నాందేడ్ లోని తఖ్త్ సచ్ కండ్ గురుద్వారాను ఆదివారం సందర్శించారు. సిక్కుల 10వ మత గురువు గురు గోవింద్ సింగ్ సాయిబా సమాధి మందిరాన్ని దర్శించుకున్నారు. సిక్కుల ఐదు అత్యున్నత పీఠాల్లో ఒకటి అయిన గురు ద్వారా హజూర్ సాహిబాలో నిర్వహించిన ప్రత్యేక ప్రార్ధనల్లో పాల్గొన్నారు. గురు తేగ్ బహదూర్ సింగ్ 350వ షాహిదీ సమాగమంలో పాల్గొనేందుకు నాందేడ్ విచ్చేసిన పవన్ కళ్యాణ్ మధ్యాహ్న సమయంలో సచ్ ఖండ్ గురు ద్వారాను సందర్శించారు. ఆయనకు గురుద్వారా ఛైర్మన్ డాక్టర్ విజయ్ సత్పాల్ సింగ్ ఆధ్వర్యంలో సాదరంగా స్వాగతం పలికారు. గురు ద్వారా ప్రముఖుల చేతుల మీదుగా పవన్ కళ్యాణ్ సంప్రదాయ సిక్కు తలపాగాను ధరించారు. అనంతరం మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఫడ్నవిస్ కలసి పవన్ కళ్యాణ్ గురుద్వారాలో ప్రవేశించారు. ప్రధాన మందిరంలో గురుగోవింద్ సింగ్ సాయిబాకు ప్రార్ధనలు చేశారు. చాదర్ ను సమర్పించి నమస్కరించారు. అనంతరం గురుద్వారా గ్రంథీలు పవిత్ర వస్త్రాన్ని పవన్‌కు అందజేసారు.అంతకు ముందు మొదటిసారి సచ్ కండ్ గురుద్వారాకి విచ్చేసిన పవన్ కళ్యాణ్ ఛైర్మన్ ఆధ్వర్యంలో సిక్కు మత పెద్దలు ఘనంగా సత్కరించారు. గురు ద్వారా జ్ఞాపికను, సిక్కులు ధరించే పవిత్ర ఆయుధం కిర్పాన్ ను బహూకరించారు. గురుద్వారా సందర్శన అనంతరం ప్రవన్ కళ్యాణ్ స్థానిక మీడియాతో మాట్లాడుతూ..గురు తేగ్ బహదూర్ సింగ్ దేశం మొత్తానికి స్ఫూర్తిని నింపారు.

# ఓటు.. బాధ్యత కూడా

>> అందించేందుకు ఎన్నికల సంఘం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటు కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కట్టుబడి ఉందని తెలిపారు. ముఖ్యంగా యువత ఓటరు నమోదు ప్రక్రియపై అవగాహన పెంచుకొని, ఎన్నికల్లో చురుగ్గా పాల్గొనాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. విజయానంద్ పిలుపునిచ్చారు. చీఫ్ ఎలక్టోరల్ అధికారి వివేక్ యాదవ్ మాట్లాడుతూ గతంలో ఓటరుగా నమోదు చేసుకోవడానికి కేవలంజనవరి 1వ తేదీని మాత్రమే ప్రామాణికంగా తీసుకునే వారు. ఇప్పుడు కొత్తచట్టం ప్రకారం, 18 ఏళ్లు నిండిన వారు సంవత్సరంలో నాలుగుతేదీలలో (జనవరి 1, ఏప్రిల్ 1,జూలై 1, అక్టోబర్ 1) ఓటరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. మాజీ ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ మాట్లాడుతూ ఓటు వేయడం అనేది ఆర్టికల్ 19 ప్రకారం లభించే భావ ప్రకటన, వ్యక్తిగత స్వేచ్ఛలో భాగమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందన్నారు. తొలుత భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ వర్చువల్ గా తన సందేశాన్ని అందిస్తూ దేశంలో ఓటర్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, జిల్లా ఎలక్టోరల్ అధికారి డా.జి.లక్ష్మీ [illegible]మ్శ తదితరులు పాల్గొన్నారు.

# గన్ మిస్ ఫైర్

>> మృతుని స్వగ్రామం సి బెళగల్ మృతునికి ఇద్దరు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నట్లు పేర్కొన్నారు. తక్షణ సహాయం కింద ప్రభుత్వం లక్ష రూపాయలను వారి కుటుంబానికి అందజేశారు. కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే ఎస్పై బిందు మాధవి తెలిపారు.

## వారం - వర్జ్యం

26-01-2026, సోమవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శ్రావణ కార్తె
అష్టమి రా.9.15
అశ్వని మ.12.30
వర్జ్యం : రా.9.33-11.03
దు.మ.12.43-1.28
2) మ.2.59-3.44
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు.

**వృషభం:** ప్రముఖులను కలుసుకొని ముఖ్యమైన విషయాలపై చర్చిస్తారు. ప్రయాణాలలో చికాకులు ఏర్పడతాయి.

**మిథునం:** ఆస్తి వివాదాలు పరిష్కారమైన లబ్ధిపొందుతారు. దీర్ఘకాలిక ఋణాలు తీరుతాయి.చిరకాల స్వప్నం నెరవేరే సమయం.

**కర్కాటకం:**ఎంతటి కార్యాన్నైనా దీక్ష పట్టుదలతో సాధిస్తారు. జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**సింహం:**చేపట్టిన పనులు సాఫీగా సాగడతాయి. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటారు. వస్త్రలాభం.

**కన్య :** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఆర్థిక లావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**తుల :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**వృశ్చికం:**భాగస్వామ్య వ్యాపారాలు మినహా మూర్తి వ్యాపారాలు లాభాలబాటలో ఉంటాయి. స్త్రీలతో విభేదాలు రాకుండా జాగ్రత్త.

**ధనుస్సు:** చర్మ సంబంధ బాధలు కలుగకుండా జాగ్రత్తలు పాటించండి. రాజకీయరంగాల వారికి విదేశీ పర్యటనలు.

**మకరం:** జీవితాశయాన్ని ఏవిధంగా నయినా సరే సాధించాలని దృఢ నిర్ణయానికి వస్తారు.సోదర, సోదరీ వర్గంతో కలిసి ఇష్టాగోష్ఠి సాగిస్తారు.

**కుంభం:** మీ పరోక్షంలో జరుగుతున్న అన్ని పనులను కూడా గమనిస్తూ కఠినంగా ప్రవర్తిస్తారు. కళా, సినిమా రంగాలవారికి ప్రోత్సహకరంగా ఉంటుంది.

**మీనం :** సౌందర్య చిట్కాల పట్ల ఆకర్షితులవుతారు. సంతానాన్ని సక్రమమైన పంథాలో నడిపిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

వార్త

ఎంత సైంటిస్ట్ అయినా ఫార్ములాస్‌తో మాట్లాడలేడు కదా! ప్రధానంగా భాష సహాయంతోనే మాట్లాడాలి. ఫార్ములా స్థిరాస్తి, భాష చరాస్తి.

-ఐన్‌స్టయిన్

# కమ్ముకుంటున్న యుద్ధమేఘాలు!

ప్రపంచంలో అణ్వాయుధ దేశాలను వేళ్ల మీద లెక్కించుకోవచ్చు. ఎవరికెన్ని ఆయుధాలున్నా ఆయా దేశాల ప్రాణాపాయ పరిస్థితుల్లోమాత్రమే వాటిని ఉపయోగించుకోవాలి. అయినా అణ్వాయుధ దేశాల మధ్య ఓ గౌరవప్రద ఒప్పందం ఉంటుంది. ఆ మధ్య రెండు అణ్వాయుధ దేశాలలో భారత్, పాక్‌ల మధ్య వాటి ప్రయోగంతో యుద్ధం రాబోతోందని ఊహాగానాలున్న తరుణంలో తాను కలుగచేసుకుని వారి మధ్య యుద్ధోన్మాదాన్ని తగ్గించానని, యుద్ధాన్ని నివారించానని పదేపదే శ్వేతసౌధాధినేత ట్రంప్ ప్రవచించేవారు. ఇప్పటికీ ఆయన ఆ పాటే పాడుతున్నారు. తనకు నోబెల్ శాంతి బహుమతి రాలేదనివాపోతూ అది ఎవరికో దక్కినందుకు ఆందోళన పడుతూ వగచినప్పుడు, ఆ నోబెల్ గ్రహీత మరియా మచాడో తనకొచ్చిన నోబెల్ బహుమతి పతాకాన్ని ఆయనకిచ్చి శాంతింప చేశారు. ఆ సందర్భంగా తానిక శాంతి వ్యాఖ్యాలు పలకనని, వివిధ దేశాల మధ్య శాంతితో తనకేమీ సంబంధం లేదని స్మశానవైరాగ్యం చెందారు. ఇంత జరిగాక తనవరకు వస్తే గానీ తగవు తెలియదన్న రీతిలో ఇరాన్‌పై యుద్ధం ప్రకటించి తన సేనల్ని కూడా ఆ దేశంపైకి వదిలారు. ఈ అంశంపై దూకుడు ప్రదర్శిస్తున్న ట్రంప్ అప్పుడప్పుడు సంయమనం పాటిస్తున్నట్లు నటిస్తూనే తన యుద్ధ ప్రయత్నాలకు కారణాలు వెతుకుతున్నారు. ఇరాన్ తమ అణు కార్యక్రమాన్ని పునరుద్ధరిస్తే ఊరుకోమని, అమెరికా ఆంక్షలు పెడుతోంది. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వేదికగా డోనాల్డ్ ట్రంప్ ఇరాన్ లక్ష్యంగా హెచ్చరించారు. ఇరాన్ అణ్వాయుధాల తయారీని తాము సహించబోమని, అవసరమైతే సైనిక చర్యకు వెనకాడబోమని అన్నారు. ఆయనలా అన్నారో లేదో ఇలా అమెరికా నుంచి సేనలు ఇరాక్‌కు కదిలాయి. అంటే యుద్ధఛాయలు ఏర్పడ్డాయన్న మాట, దక్షిణ చైనా సముద్రంలో నిలిచి ఉన్న అత్యాధునిక యుఎస్ఎస్ అబ్రహాంలింకన్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను అమెరికా అరేబియన్ సముద్రం పర్షియా గల్ఫ్ దిశగా తరలించింది. ఎఫ్15ఈ స్ట్రైక్. ఈగల్ జెట్‌లు గగనతలంలోనే ఇంధనం నింపే కెసి135, ఎయిర్‌క్రాఫ్ట్‌లను సిద్ధం చేసింది. ఇవన్నీ ట్రంప్ మస్తిష్కంలోని ఆలోచనల వెంబడి జరిగిన పరిణామాలే. మధ్యప్రాచ్యంలో యుద్ధమేఘాలు కమ్ముకున్నట్లే. అమెరికా యుద్ధానికి సన్నద్ధమైనట్లే, ఎదుర్కొనేందుకు ఇరాన్ సేనలుసిద్ధంగానే ఉన్నాయి. క్షిపణి దాడులను సమర్థంగా ప్రతిఘటించేందుకు థాడ్, పేట్రియాట్ వంటి శక్తివంతమైన యాంటీ మిస్సైల్ సిస్టమ్స్‌ను కూడా మోహరించారు. ఖతార్, ఇజ్రాయెల్ వంటి మిత్రదేశాల్లో కూడా రక్షణ వ్యవస్థలను ప్రేరేపితం చేసే విధంగా అమెరికా పటిష్టపరచడం వంటి చర్యలు అక్కడి పరిస్థితులకు అద్దం పడ్తున్నాయి. ఇంతకుముందే గత జూన్ నెలలో అమెరికా ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు జరిపిన విషయం తెలిసిందే. అప్పట్లో ఫోర్డో అణు కేంద్రంపై దాడులు జరిపి అమెరికా ఇరాన్ రహస్య అణ్వాయుధ తయారీ కేంద్రాలను ధ్వంసం చేసింది. ఆ సందర్భంగానే 400 కిలోల మేరకు యురేనియం అదృశ్యమైంది. దాని ఆచూకీ ఇంతదాక అమెరికా తెలుసుకోలేకపోయింది. కానీ ఎక్కడో ఇరాన్ అణ్వాయుధ తయారీకి ముందడుగు వేస్తోందన్న సందేహాల నుంచి అమెరికా బయటపడలేదు. అందుకే ఆ అనుమానాలతోనే ఇరాన్‌పై అమెరికా కక్ష కట్టినట్లు ప్రయత్నిస్తోంది. ఒకపక్క శాంతి ప్రవచనాలు, మరోపక్క నోబెల్ గుర్తించని శాంతి నాకెందుకు? అంటారు. తాజాగా ఆయన వైఖరి చూస్తే ఇరాన్ అంతు చూడకుండా వదిలేట్లు లేరు. అమెరికా యుద్ధ నౌకలు విమానాలు భారీస్థాయిలో పశ్చిమాసియా వైపు కదులుతున్నాయన్నది ముమ్మాటికీ ఖచ్చిత సమాచారమే. అమెరికాకు స్నేహహస్తమిచ్చే ఇజ్రాయెల్ తన ఐరన్ డోమ్ వంటి రక్షణ వ్యవస్థలన్నిటినీ ఒకే తాటిపైకి తెస్తోంది. ఇరాన్ అమెరికాల మధ్య యుద్ధం తప్పనిసరి అయితే ప్రపంచ వాణిజ్యంలో ఎన్నో మార్పులు వచ్చే అవకాశం ఉంటుంది. కొన్ని దేశాలు అటు ఇటూ పాలు పంచుకుంటాయి. కాగా ఇరాన్ నియంత్రణలోని హర్మూజ్ జలసంధి గుండా ప్రతిరోజూ 2 కోట్ల బ్యారెళ్ల మేరకు చమురు రవాణా అవుతుంటుంది. ఈ రెండు దేశాల మధ్య పొరపొచ్చాలు బాగా పెరిగిపోతే ఆ జలసంధిని మూసివేస్తూ ఇరాన్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఇజ్రాయెల్ ఇరాన్‌ల మధ్య కూడా పొత్తు పొసగకపోవడమూ అసలీ సమస్యకు ప్రధాన కారణంఅయ్యుండొచ్చు. ఇటీవలనే గాజా, ఇజ్రాయెల్‌ల మధ్య యుద్ధం ఆగింది. ట్రంప్ నేతృత్వంలోనే శాంతిస్థాపన జరిగింది. ఇరాన్ ఒకవేళ ఇజ్రాయెల్ మీద దాడి చేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. అదే జరిగితే ఇజ్రాయెల్‌కు అండదండ అమెరికాయే. ఇదే ఆలోచనతో ముందు చూపుగా అమెరికా ఇజ్రాయెల్‌కు పేట్రియాట్-3 శ్రేణి క్షిపణులను సరఫరా చేసింది. గతంలోనే ఇజ్రాయెల్‌ను ఎదుర్కోవడానికి ఇరాన్ పటిష్ట ప్రణాళికల నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు అమెరికా బాసటగా నిలిచింది. ఇరాన్‌పై సైనిక చర్య తీసుకునేటప్పుడు ఆచితూచి వ్యవహరిస్తా రనుకున్న ట్రంప్ ఉన్నట్టుండి దావోస్ నుంచి వాషింగ్టన్ తిరిగివెళ్తూ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో మీడియాతో మాట్లాడుతూ యుద్ధ ప్రయత్నాలను వివరించారు. ఇరాన్‌లో ప్రజల తిరుగుబాటులో ఐదువేల మందిచనిపోయారని వార్తలువస్తున్నా, మరిన్ని ప్రాణాలు పోకుండా అమెరికా హెచ్చరించిందన్న విషయం గురించి పూర్తి వివరాలు బయటపడితే తప్ప ఇరాన్ అమెరికాలు శాంతించే పరిస్థితిలేదు.

ఒక సమాజం దాని నైతిక విలువలను కోల్పోతే అది సర్వస్వం కోల్పోయినట్టే.



అబ్రహాంలింకన్

కేవలం ఆలోచించడం కాదు, ఆచరణముఖ్యం. అదీ ఇప్పుడే ప్రారంభించాలి తప్ప రేపటికి వాయిదా వేయకూడదు.



వి.జాన్సన్

# సమసమాజ స్థాపనే నిజమైన దేశభక్తి

*ప్రజల్లో స్వేచ్ఛా స్ఫూర్తి, సమైక్య భావం, పోరాడే చైతన్యం జీవిస్తేనే ప్రజాస్వామ్యం నిలబడుతుంది. హక్కులు బాధ్యతల సమ తుల్యతతో కూడిన పౌరసమాజమే సమసమాజానికిపునాది. ప్రజాస్వామ్య పాలనలో అన్నిసామాజిక స్థాయిల ప్రజలు సమానంగా అభివృద్ధి సాధించినప్పుడే అది నిజమైన ప్రజా స్వామ్యం అవుతుంది. లేకపోతే అది కేవలం రాజ్యాంగ పద జాలంగా మిగులుతుంది. ఈగణతంత్ర దినోత్సవ సందర్భంగా మనమందరం ఒకసారి ఆలోచించాలి. దేశభక్తి అంటే? జెండాలు పట్టుకొని ఒకరినొకరు ద్వేషించుకోవడం కాదు. ప్రజాస్వామ్య విలువలను పాలకులు పాలనలో, పాలితులు జీవన విధానంగా మార్చడమే నిజమైన దేశభక్తి. అటువంటి బాధ్యతాయుత పాలకులు, పౌరులే బలమైన భారత గణతంత్రానికి నిజమైన రక్షకులు.*



మేకిరి దామోదర్

భారతదేశంలో స్వేచ్ఛస్వాతంత్ర్యాల మనుగడకు,దేశప్రగతికి బాధ్యతాయుత ప్రజాస్వామ్య పాలన పునాదిరాయి. గణతంత్ర దినోత్సవం కేవలం ఒక జాతీయ వేడుకమాత్రమే కాదు, భారత ప్రజాస్వామ్య ఆత్మను, రాజ్యాంగ సంకల్పాన్ని,పౌరులహక్కులు,బాధ్యతల సమతుల్యతను గుర్తు చేసే మహత్తర సందర్భం. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం మన జాతికి సంక్రమించిన జన్మహక్కులు. అయితే ఈ రెండూ విడివిడిగా ఉండలేవు. స్వేచ్ఛ వ్యక్తిగతమైనదైతే, స్వాతంత్ర్యం సామాజికమైనది.స్వాతంత్ర్యం లేకుండా స్వేచ్ఛ అర్థం కోల్పోతుంది. స్వేచ్ఛ లేని స్వాతంత్ర్యం ఖాళీ నినాదంగా మిగులుతుంది. బాధ్యతతో కూడిన స్వేచ్ఛే నిజమైన స్వాతంత్ర్యానికి ప్రతీక.ప్రజాస్వామ్య వ్యవస్థ సజావుగా నడవాలంటే పౌరులు హక్కులతో పాటు బాధ్యతలను కూడా సమానంగా స్వీకరించాలి. ఈ సమన్వయంపైనే దేశ సామాజిక, రాజకీయ స్థిరత్వం ఆధారపడి ఉంటుంది. నిజమైన దేశభక్తి అంటే నినాదాలు కాదు, బాధ్యతాయుత పౌర జీవనమే. రాజ్యాంగ ఆశయాలు ప్రజాస్వామ్య వాస్తవాలుభారత రాజ్యాంగం వ్యక్తి గౌరవాన్ని కాపాడుతూ, అన్నిరకాల అసమానతలను నిర్మూలించి ప్రతి పౌరునికి ఆర్థికసామాజిక, రాజకీయ న్యాయం అందించాలన్న సంకల్పంతో రూపుదిద్దుకుంది.ప్రజాస్వామ్య పాలనలక్ష్యం శ్రేయోరాజ్యం నిర్మాణమే. అయితే ఈ రాజ్యాంగ ఆశయాలు ఎంతవరకు అమలవుతున్నాయి అన్న ప్రశ్న నేడు సమాజాన్ని వెంటాడుతోంది. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలకు చేరువవుతున్నా, ప్రభుత్వ విధానాలు జాతీయ వనరులపై కొద్దిమంది ఆధిపత్యాన్ని పెంచిన సందర్భాలే ఎక్కువగా కనిపిస్తున్నాయి. ప్రగతి ఫలాలు సమానంగా పంచబడకపోవడం వల్ల పేదలు, అణగారిన వర్గాలు మరింత దోపిడీకిగురవుతున్నాయి. జాతి సంపద కొద్దిమంది సంపన్నుల చేతుల్లో కేంద్రీకృతమవడం ప్రజాస్వామ్య మౌలిక సూత్రాలకు విరుద్ధం.ఆర్థిక, సామాజిక, రాజకీయ సమన్యాయం సాధించకపోవడం వల్ల పేదరికం, నిరుద్యోగం, లింగ వివక్ష, అవినీతి, రైతుల ఆత్మహత్యలు వంటి సమస్యలు ఇప్పటికీ పరిష్కార దశకు చేరకపోవడం ప్రజల్లో తీవ్ర అసంతృప్తికి దారి తీస్తోంది. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై నమ్మకాన్ని దెబ్బతీసే ప్రమాదాన్ని కలిగిస్తోంది. ప్రజాస్వామ్యం అంటే కేవలంఎన్నికలు మాత్రమే కాదు, అది నిత్యజాగ్రత్తతో నిలబడే వ్యవస్థ. ప్రజలు మౌనంగా ఉన్నప్పుడు ప్రజాస్వామ్యం బలహీనమవుతుంది. పాలితులు ఒకే నాణానికి రెండు ముఖాలు. పాలకులు ప్రజల విశ్వాసంతో అధికారంలోకి వస్తారు. పాలితు




లు తమ హక్కులను చట్టబద్ధంగా వినియోగించుకుంటూ బాధ్యతలు నిర్వర్తించాలి. పౌర సమాజ గౌరవాన్నిప్రభుత్వం రక్షించినంతకాలం ప్రజల సహకారం సహజం. కానీ అదే ప్రభుత్వం ప్రజల గౌరవాన్ని దోచుకుంటే, సహకార నిరాకరణ చేయడం పౌరుల ధర్మం. వీధి రాజకీయాలు, అవివేక పూరిత నిర్ణయాలు, ప్రజల ఆకాంక్షలను కాలరాయడంవంటి చర్యలు దేశ భవిష్యత్తుపై తీవ్రప్రభావం చూపుతాయి.పాలన ప్రజల ఇష్టాలపై సాగాలి గానీ, ప్రభుత్వాల ఇష్టాలపై కాదు. ప్రజల యోగక్షేమాల కోసం త్యాగానికి సిద్ధంగా ఉండేవాడే నిజమైన ప్రజానాయకుడు. అవినీతి, బంధుప్రీతి, దోపిడీ, దాష్టికం వంటి పద్ధతులు రాజనీతి కావు. అవి ప్రజాస్వామ్యానికి శత్రువులు. శాంతి అంటే బలహీనత కాదు. ప్రజల అమాయకత్వాన్ని పాలకులు తక్కువగా అంచనావేయరాదు. ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉన్నప్పుడే స్వేచ్ఛను కాపాడుకోగలరు.చట్టంముందు పౌరులందరూ సమానమే మాన్యుడైనా, సామాన్యుడైనా అన్నసూత్రాన్ని తూచా తప్పకుండా అమలు చేసినప్పుడే ప్రజాస్వామ్యానికి నిజమైన అర్థం. గణతంత్ర దినోత్సవం మనకు గుర్తు చేస్తుంది దేశ భవిష్యత్తు పాలకుల చేతుల్లో మాత్రమే కాదు,ప్రతి పౌరుని చేతుల్లో ఉందని. నిరంకుశ పాలకులు వస్తారు పోతారు. ప్రజాసేవ పేరుతో అధికారపీఠాన్ని అధిరోహించిన వారు తమ పాలనా విధానాల్లో, నిర్ణయాల్లో, ప్రజాధన వినియోగంలోప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పారదర్శకత, జవాబుదారీతనం, నిస్వార్థత పాటించాలి.మానవీయ పాలన అందించడం పాలకుల ప్రధాన బాధ్యత.అదే సమయంలో పాలన సరిగాలేకపోతే ప్రభుత్వాలను ప్రజాకోణంలో విధానపరంగా ప్రశ్నించడం, విమర్శించడం, అసమ్మతి వ్యక్తపరచడం పౌరుల మౌలిక హక్కు.ఈహక్కులను అణచివేయ రాదనిసుప్రీంకోర్టు స్పష్టంచేసింది. ప్రజల పక్షానమీడియా, రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, మేధావులు ప్రశ్నించడం మానేస్తే ప్రజాస్వామ్యం ఎలా బతుకుతుంది? ప్రశ్నను, ప్రశ్నించేవారిని, విమర్శకుల స్వేచ్ఛను పాలకులు ఎలా గౌరవిస్తున్నారన్నదానిపైనే 'ప్రజాస్వామ్య మనుగడను' అంచనా వేయవచ్చు. ప్రజల్లో స్వేచ్ఛా స్ఫూర్తి, సమైక్య భావం, పోరాడే చైతన్యం జీవిస్తేనే ప్రజాస్వామ్యం నిలబడుతుంది. హక్కులు బాధ్యతల సమతుల్యతతో కూడిన పౌరసమాజమే సమసమాజానికిపునాది. ప్రజాస్వామ్య పాలనలో అన్ని సామాజిక స్థాయిల ప్రజలు సమానంగా అభివృద్ధి సాధించినప్పుడే అది నిజమైన ప్రజాస్వామ్యం అవుతుంది. లేకపోతే అది కేవలం రాజ్యాంగ పదజాలంగా మిగులుతుంది. ఈ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మనమందరం ఒకసారి ఆలోచించాలి. దేశభక్తి అంటే? జెండాలు పట్టుకొని ఒకరి నొకరు ద్వేషించుకోవడం కాదు. ప్రజాస్వామ్య విలువలను పాలకులు పాలనలో, పాలితులు జీవన విధానంగా మార్చడమే నిజమైన దేశభక్తి. అటువంటి బాధ్యతాయుత పాలకులు, పౌరులే బలమైన భారత గణతంత్రానికి నిజమైన రక్షకులు. ●

# ప్రపంచ దేశాలకు అమెరికా గ్రోత్ ఇంజినా?

డాక్టర్ ఎనుగొండ నాగరాజ నాయుడు

ప్రపంచ దేశాలకు అమెరికా గ్రోత్ ఇంజన్ అయితే ఆ ఇంజన్ నడుపుతున్నది ఎవరు? ఇతర దేశాలపై ఆధారపడే అమెరికా ఆర్థిక వ్యవస్థ మానవ వనరులు, సాంకేతిక నైపుణ్యం, వాణిజ్యం పెట్టుబడి వ్యూహాత్మక విదేశీ సంబంధాల ద్వారా తన ఆర్థిక వ్యవస్థ నిలబెట్టుకోవడానికి బలోపేతం చేయడానికి అమెరికా అనేకదేశాలపై ఆధారపడిఉన్నది. సాఫ్ట్వేర్ ఆరోగ్య సంరక్షణ ఇంజనీరింగ్ పరిశోధన ఆవిష్కరణలో భారతీయ నిపుణులో అమెరికాలో కీలక పాత్ర పోషిస్తున్నారు తయారీ సరఫరా గొలుసులు అరుదైన వినియోగ వస్తువుల ద్వారా అమెరికా ఆర్థిక పనితీరుకు చైనా చాలా కాలంగా కేంద్రంగా ఉంది. వ్యవసాయం శ్రమ సరిహద్దు సరఫరా గొలుసుల ద్వారా అమెరికా ఆర్థిక వ్యవస్థకుమెక్సికో మద్దతు ఇస్తోంది. కెనడా ఇంధన భద్రత, చమురు గ్యాస్ విద్యుత్తు, ఖనిజాలు, వాణిజ్యానికి చాలా ముఖ్యమైనది. జర్మనీ యూరోపియన్ యూనియన్ అధునాతన సాంకేతిక యంత్రాలు ఆటోమొబైల్స్ ఫార్మాక్యుటికల్స్ ఆర్థిక పెట్టుబడులను అందిస్తాయి. జపాన్ దక్షిణ కొరియా సెమీకండక్టర్లు ఎలక్ట్రానిక్స్ ఆటోమొబైల్స్ రోబోటిక్స్ పారిశ్రామిక సాంకేతిక కీలకమైనవి. సౌదీ అరేబియా యూఏఈ ఖతార్ వంటిమధ్యప్రాచ్యా దేశాలు చమురు గ్యాస్ ఇంధన మార్కెట్‌నియంత్రణ ద్వారా అమెరికా ఆర్థిక స్థిరత్వానికి మద్దతిస్తాయి.ఇజ్రాయిల్ రక్షణ సాంకేతికత సైబర్ భద్రత ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఆవిష్కరణ, పర్యావరణ వ్యవస్థలకు గణనీయంగా దోహదపడుతోంది. ఆఫ్రికన్ లాటిన్ అమెరికన్ దేశాలు కీలకమైన ఖనిజాలు ముడి పదార్థాలు వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధి చెందుతున్న మార్కెట్లను సరఫరా చేస్తాయి. మొత్తం మీద అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రపంచ వ్యవస్థతో లోతుగా పరస్పరం ఆధారపడి ఉంది. ఇలా అనేక దేశాలు అమెరికా ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంటే ఆ దేశ అధ్యక్షుడు ట్రంప్ మాత్రం అమెరికా ప్రపంచ దేశాలకు గ్రోత్ ఇంజనని ప్రగల్భాలు పలకడం ఏంటి?ఆర్థిక అభివృద్ధి పరంగానే కాకుండా రక్షణ పరంగా కూడా అగ్రరాజ్యం అని చెప్పుకునే అమెరికా ఇతర దేశాలపై ఆధారపడుతున్నది. సైనిక నిఘా మద్దతు కోసం అమెరికా సాధారణంగా ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ సభ్యులు యునైటెడ్ కింగ్డమ్,ఫ్రాన్స్,జర్మనీ కెనడాతో పాటు జపాన్, దక్షిణకొరియా,ఆస్ట్రేలియా, ఇజ్రాయిల్ వంటి మిత్ర దేశాలపై ఆధారపడుతుంది.ఇప్పుడు చైనాపైఆధారపడి ఉంది. పెంటగాన్ వ్యయం ఏడాది వన్ ట్రిలియన్ డాలర్ నుంచి 1.5 ట్రిలియన్ డాలర్లకు అంటే అమాంతంగా 50 శాతం ఒకేసారి పెంచనున్నట్లు ట్రంప్ జనవరి 7న ప్రకటించారు.ఇది దాదాపు 135లక్షల కోట్లకు సమానం.ముఖ్యంగా చమురు గ్యాస్ ఖనిజాలు లేదా వ్యూహాత్మక వాణిజ్యమార్గాల సమృద్ధిగా ఉన్న ప్రాంతాల్లో ప్రజాస్వామ్యం భద్రతా లేదా మానవ హక్కులను ప్రోత్సహించడానికి చర్యల పేరుతో అమెరికా సైనిక జోక్యాలు తరచుగా స్వార్థపూరిత ప్రయోజనాలను కలిగి ఉంటాయి. మధ్యప్రాచ్యంలో ముఖ్యంగా లిబియాలో జోక్యాలను తరచూ చూస్తున్నాము. ఇంధన వనరుల వ్యూహాత్మక ప్రభావం అమెరికా ఆర్థిక, కార్పొరేట్ ప్రయోజనాలకు దగ్గరగా ఉంటాయి. అలా కాకుండా చైనాలో అయితే ప్రభుత్వ నియంత్రణలో రక్షణ వ్యవహారాలన్నీ ఉంటాయి.అమెరికా తన సైనికపాలవాన్ని పూర్తిగా ప్రైవేట్ కరించింది. 1993నాటికి ఆ దేశపు సైనికరణ కార్యక్రమంలో 74కేవలం ఐదు ఆరుగురు కాంట్రాక్టర్లకు అప్పజెప్పడం జరిగింది. వాళ్లే సరఫరాదారులుగా ఉన్నారు. విపరీతంగా లాభాలు పోగేసుకుంటున్నారు. అమెరికా అనేక దేశాలపై పడి దోపిడీ చేయకుంటే ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ మనుగడే కష్టమవుతుంది. ప్రపంచంలో పెట్టుబడిదారీ విధానాలకు అనుగుణంగాలేని ప్రభుత్వాలను అమెరికా నేడు తన వలసవాదనతో దోచుకునేందుకు పూనుకుంటాంది. సుంకాల పేరుతో దేశాలను ఎంత బెదిరిస్తుందో చూస్తున్నాము. మన దేశ విషయానికొస్తే ప్రతి ఏటా లక్షలాది మంది మేధావులు డాక్టర్లు, ఇంజనీర్లు, సైంటిస్ట్‌లో భారత్ నుండి వలసపోతున్నారు వీరి చదువుల కోసం భారత్ వేల కోట్లు ఖర్చు చేస్తోంది. వీరి సేవలు మాత్రం ముఖ్యంగా అమెరికా ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతున్నది. మనదేశంలో వీరికి సరైన ఉపాధి అవకాశాలు లేక ప్రభుత్వం ద్వారా పెట్టుబడుల సహాయం లేక వారు అమెరికాకు పోవాల్సి వస్తున్నది. అక్కడ సంపాదించింది వారు ఇండియాకు పంపించినా అవి ఈ దేశానికి ఉపయోగపడే పెట్టుబడి రూపంలో రూపుదాల్చడం లేదు. పెట్టుబడులుగా మార్చే పథకాలు ప్రభుత్వాలు కల్పించాలి. మన దేశం ఎప్పటికీ అభివృద్ధి చెందిన దేశంగా అవుతుందో చెప్పగలమా?మన యువత నైపుణ్యమంతా అమెరికా ప్రయోజనాల కోసం అన్నట్లుగా ఉంది. ●

# 'సినిమా' సంస్కరణలూ అవసరమే!

పిల్లా తిరుపతిరావు

పూర్వం ప్రజలు తమ వినోద కాలక్షేపాలకు పౌరాణిక పద్య నాటకాలు, సాంఘిక నాటకాలు, హరికథలు, బుర్రకథలు, ఇంకొన్ని జానపద కళారూపాలను ఆశ్రయించేవారు. అవి ఆనాటి ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి, అలరించాయి. కొన్ని దశాబ్దాల అనంతరం కళారూపాల సాంస్కృతిక సేవను క్రమేపీ చెరిపేసేలా చేసింది చలనచిత్ర రంగం.ఈ రంగం మూకీ నుండి టాకీ, బ్లాక్ అండ్ వైట్ నుంచి కలర్, సాదా సౌండ్ నుంచి డాల్బీ సౌండ్ వరకు పరిణామక్రమం చెందింది. అక్కడితో ఆగక ఎన్నో అధునాతన సౌకర్యాలు అందిపుచ్చుకుని మెరుగుపడింది. ఇంకా చలనచిత్రాలు అనేకరకాల సినీ సెట్టింగ్‌లతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసి, తమవైపుకు తిప్పుకున్నాయి. ఐతే ఏదీ కలకాలం తన ప్రతాపాన్ని, ప్రభావాన్ని చూపలేదు. ఎక్కడో ఒక దగ్గర దానికి అడ్డుతగలక తప్పదు. పాతపోయి కొత్త, కొత్తపోయి పాత రావడం సహజం.దీన్నే చక్రగమనం అంటారు. ఇది ఏ రంగానికైనా వర్తిస్తుంది. లోకంలో అలువును బలువు కొడితే బలువును బ్రహ్మదేవుడు కొడతాడు' అనే సామెతొకటుంది. ఇది అక్షరాలా నిజం. సినిమా అత్యంత ప్రజాదరణ, ప్రభావశీలమైన వినోద మాధ్యమం. ఇది ఒకప్పటి మాట. నేడు ఆ పరిస్థితి లేదు. కొన్ని దశాబ్దాల క్రితమే సినిమా ప్రభావాన్ని మరిపించే బుల్లితెర ప్రతి ఇంట వచ్చి చేరింది. ఇది తన ప్రతాపాన్ని జనంపై విపరీతంగా చూపింది. దాంతో ఎంతోమంది బుల్లితెరకు బానిసలయ్యారు. నేటికీ టీవీలో ప్రసారమయ్యే వివిధ లైవ్‌షోస్, సీరియల్స్ చూస్తూ జనం కాలక్షేపం చేస్తున్నారు.ముఖ్యంగా మహిళలు సినిమాలకు బదులు సీరియల్స్ చూడడం అలవాటు చేసుకున్నారు. ఈ వ్యవహార శైలే నేడు సినీపరిశ్రమకు గుదిబండగా మారింది. ఇదేకాక ప్రపంచీకరణలో భాగంగా అనేక ప్రసార, ప్రచార మాధ్యమాలు విపరీతంగా అందుబాటులోకి వచ్చాయి. సినిమాకి, టి.వీకి ప్రత్యామ్నాయంగా వివిధ సామాజిక మాధ్యమాలు వచ్చిపడ్డాయి. పలు వెబ్‌సైట్లు, వ్యక్తిగత బ్లాగులు అందుబాటులో ఉన్నాయి. వీటి ప్రభావం కూడా ప్రజలపై ఎక్కువగానే ఉంది. వీటన్నిటి దాడివల్ల నేడు సినిమారంగం అనేక కష్టనష్టాలతో కునారిల్లుతోంది. చలనచిత్ర రంగం ఒక దశలో విరాట్రూపం దాల్చింది. సినిమా ఎంత ఉచ్చదశలో ఉన్నప్పటికీ, జానపద కళారూపాలు మరుగునపడలేదు. ఆనాటి కళారూపాలకు ప్రత్యామ్నాయంగా నిలచిందే తప్ప, కళారూపాలమనుగడకు ప్రశ్నార్థకం కాలేదు. అలాంటి సినిమా రంగం గత దశాబ్దన్నర కాలం నుండి తన ప్రభావాన్ని కోల్పోతున్నది. అంతర్జాలం, కంప్యూటర్, ఐ పాడ్,స్మార్ట్ ఫోన్ అందుబాటులోకి వచ్చిన తరువాత సినిమా వైపు చూసే జనం కరువయ్యారు. సినిమాను మించిన లైవ్‌షోస్, వెబ్‌సిరీస్, షార్ట్ ఫిలిమ్స్ అందుబాటులోకి వచ్చాయి.వీటికి అదనంగాప్రపంచ వ్యాప్తంగా నిర్మితమోతున్న అనేక సాంస్కృతిక కార్యక్రమాల వీక్షణకు కొదువే లేకుండా పోయింది.కాబట్టి థియేటర్‌కి వెళ్లి సినిమాలు చూసే ఫ్యామిలీ ఆడియన్స్ తగ్గారన్నది సత్యం. టీవీ, వెబ్ సిరీస్, సీరియల్స్‌కు సంబంధించిన ఎపిసోడ్లను ఒకేసారిగా వీక్షించడాన్ని, వాటిమీదే ధ్యాసంతా ఉంచటాన్ని 'బింజ్ వాచింగ్ అంటారు. ఈ వాచింగ్ కోవిడ్ కాలంలో జనాలకి అంటుకుంది. అక్కడతో ఆగక కోవిడ్ అనంతర కాలంలో దీన్ని వ్యసనంగా మార్చుకున్నారు. సాధారణంగా వృత్తిపరంగా, వ్యక్తిగతంగా వైఫల్యాలు పొందినవారు ఈ బింజ్ వాచింగ్‌కి అలవాటుపడతారు. ఇంకా కాలేజ్ అమ్మా




యిలు, అబ్బాయిలు కమ్యూనికేషన్ స్కిల్స్ వస్తాయనే భ్రమతో కొరియన్ సిరీస్ చూస్తున్నారు. ఇవన్నీ సినిమా రంగాన్ని కూకటివేళ్లతో కుదిపేసేవే. ఐతే ఆనందించాల్సిన విషయం లేకపోలేదు. మంచి సినిమాలకు ఎప్పుడూ ఆదరణ ఉంటుంది. నేడు థియేటర్లకు వెళ్లి అంతోఇంతో సినిమాలుచూస్తున్న వాళ్లు యువతీయువకులే. వీరే ఓటిటి ఫ్లాట్ ఫార్మ్‌లో ట్రెండ్ అయిన సినిమాలు చూస్తున్నారు. వీరివల్లనే ఇంకా సినిమా రంగం బ్రతికున్నది. లేకపోతే పూర్తిగా థియేటర్లు మూసివేయాల్సి వచ్చేది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే థియేటర్లు ఎక్కువగా ఉండేవి. నేడు ఆ థియేటర్లలో చాలా మూసివేయబడ్డాయి. ఉన్నవి జనం లేక బోసిపోతున్నాయి. తెలుగులోనే ఏడాదికి ఎక్కువ సినిమాలు విడుదలయ్యేవి. ఒక హీరో సగటున ఏడాదికి ఐదారు సినిమాలు చేసేవాడు. ఈ పరిస్థితి నేడు లేదు.అదే హీరో నేడు రెండేళ్లకో,మూడేళ్లకో ఒక సినిమాతో వస్తున్నాడు. ఇది సినీ నిర్మాణ రంగ వైఫల్యమో! లేక నాణ్యతకై పడినపాట్లో! అర్థంకావడంలేదు. కొత్తనటుల సినిమాలు, ఇతర భాషల డబ్బింగ్ చిత్రాలు తెలుగులోకి ఎక్కువగా వస్తున్నాయి.పాన్ ఇండియా చిత్రాల నిర్మాణం పెరిగింది. థియేటర్ల సంఖ్య తగ్గిన నేపథ్యంలో ఇలాంటి చిత్రాల ప్రదర్శనకు థియేటర్లు కరువయ్యాయి. ఈ సమస్యకు ముఖ్యకారణం కొంతమంది వ్యక్తుల గుత్తాధిపత్యమే. వారిచేతుల్లోనే థియేటర్లు నడుపబడుతున్నాయి. దీని వల్ల చిన్న బడ్జెట్ చిత్రాల నిర్మాతలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందువల్ల అనివార్యంగా ఆయా సినిమాలను ఓటీటీల్లో రిలీజ్ చేస్తున్నారు. ఓటీటీ యజమాన్యాలు కూడా ఆడిందే ఆట పాడిందే పాటలాగా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. దీనివల్ల చిన్న నిర్మాతలు ఆర్థికంగా నష్టపోతున్నారు. ఈ రంగంలో మరో సమస్య ఏమిటంటే, ప్రకటించిన తేదీకి సినిమాలు విడుదల కాకపోవడం. అంటే దీనర్థం నిర్మాణ లోపం కొట్టొచ్చినట్లు కనబడడమే. పెద్ద బడ్జెట్ చిత్రాలకు టిక్కెట్ ధరలు పెంచడం ఎప్పటినుంచో ఉంది. ఐతే నేడు టికెట్ ధరల పెంపుపై కోర్టు ఆంక్షలు ఉన్నాయి. ప్రత్యేకించి తెలంగాణాలో సినిమా విడుదలకు తొంభై రోజులు ముందే టిక్కెట్ ధర పెంచే జీవోను జారీ చేయాలని రాష్ట్ర హోంశాఖకు గౌరవ న్యాయస్థానం ఆదేశించింది.అందువల్ల నిర్మాతలు పక్కా ప్రణాళికతో సినిమావిడుదల తేదీని ప్రకటించాలి. లేనిచో నామమాత్రపు ధరలతో సరిపెట్టుకోవాల్సి ఉంటుంది.ఇలాచేస్తే పెద్ద బడ్జెట్ సినిమాల నిర్మాతలకు నష్టదాయకం. ఒకప్పటిలా సినిమా లాంగ్ రన్‌తో ముందుకుపోవాలంటే ప్రభుత్వాలు టికెట్ ధరలు పెంచకూడదనే వాదన కూడా ఉంది. తద్వారా ప్రేక్షకుడు చౌకగా సినిమా వినోదాన్ని పొందగలడనేది వారిఅభిప్రాయం. హీరోలు పారితోషికాలు వందల కోట్లలో పెరిగాయి.దీనివల్ల సినిమారంగం కుదేలవుతున్నదన్న మాట వాస్తవమే. బడ్జెట్లో సగభాగం హీరోకే దక్కితే, మరి మిగతా నటులకు? ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా ఖర్చుపెట్టిన నిర్మాతలకు వచ్చే లాభాలెం? దీనికి తోడు అదనంగా అగ్రనటుల మధ్య సినీకుల రాజకీయ వైరం.అదికాస్తా బాగుందన్న సినిమానుచూడకుండా చేసే కుయుక్తులకు దారితీస్తున్నది. ఇవాళ చిత్ర నిర్మాణం, చిత్ర పంపిణీ, సినిమాహాళ్ళ నిర్వహణ, టికెట్ల అమ్మకం యావత్తూ బడా పారిశ్రామికవేత్తల గుప్పిళ్లలో ఉన్నాయి. అందువల్లనే చౌకగా దొరికే సినిమా వినోదం ఎంతో ప్రియమైపోయినది. ఒకప్పుడు సినిమాకి ఒక వ్యక్తి వెళ్తే, సినిమా టికెట్‌తో పాటు తినుబండారాలకయ్యే ఖర్చుకి కలిపి ఒక రూపాయి మించేదికాదు.కానీ నేడు ఒకకుటుంబం మల్టీప్లెక్స్‌ల్లో, ఎ.సి థియేటర్లలో సినిమాలు చూసేందుకు వెళితే, వేల రూపాయల్లో ఖర్చవుతున్నది. దీనివల్లనే థియేటర్లలో జనం సినిమాలు చూడడం లేదు. ఎక్కడ తమ జేబులు ఖాళీ అవుతాయో! అన్న భయంతో కన్నెత్తిచూడటం లేదు. ఎప్పుడైతే సినిమా వినోదం ఖరీదయ్యిందో! అప్పటి నుంచే వివిధ ఫేక్ వెబ్సైట్లలో ఉచితంగా సినిమాలను వీక్షించడం పెరిగింది. వీటన్నింటి నుండి సినిమా రంగం బయటపడాలి. దీనికై పలు సంస్కరణలు తేవాలి. ●

# ప్రజావాక్కు



## అప్రమత్తత అవసరం

చైనా జనాభా గణాంకాలు ప్రపంచ దేశాలకు, ముఖ్యంగా భారతదేశానికి ఒక హెచ్చరికగా నిలుస్తున్నాయి. 2025 నాటికి చైనా జనాభా1.4049 బిలియన్లకు పడిపోవడం, జననాలసంఖ్య చరిత్రలో ఎన్నడూ లేనంతగా7.92 మిలియన్లకు పరిమితం కావడం గమనార్హం. దశాబ్దాల కాలం పాటు అమలు చేసిన 'ఒక్క బిడ్డ'విధానం ఆ దేశ జనాభా నిర్మాణాన్నిఎంతగా దెబ్బతీసిందో ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి.భారతదేశం ప్రస్తుతం జనాభా పెరుగుదలను చూస్తున్నప్పటికీ, అనేక రాష్ట్రాల్లో సంతానోత్పత్తి రేటు వేగంగాపడిపోతోంది.ఈనేపథ్యంలో మనం అప్రమత్తంగా ఉండటం ఎంతో అవసరం.చైనా అనుభవం నుండి నేర్చుకోవలసిన పాఠం ఏమిటంటే, జనాభా నియంత్రణ కోసం కఠినమైన లేదా బలవంతపు చర్యలు చేపడితే, అవి భవిష్యత్తులో తీవ్రమైన వయోవృద్ధుల సమస్యకు, శ్రామిక శక్తి కొరతకు దారితీస్తాయి.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## సెలవులు కేటాయించాలి

రాష్ట్రంలోని ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలలోని గురువులు,విద్యార్థుల సెలవులపై ఆలోచించవలసిన అవసరంఉంది. గురువులు ప్రభుత్వం నిర్ణయించిన సెలవుల కన్నా మూడురేట్లు ఎక్కువగా వినియోగిస్తున్నారు. విద్యార్థులు పండగసెలవులకు ఎక్కువ రోజులు వెళుతున్నారు. క్లాసులకు ఎక్కువగా హాజరు కావడంలేదు. తప్పనిసరిగా తల్లిదండ్రులు పిల్లలను గురుకులాలకు తీసుకువచ్చి తీసుకొని వెళ్లే విధంగా ఆదేశాలు జారీచేయాలి. వికలాంగులైన గురువులకు విద్యార్థులకు అదనంగా 15రోజుల సెలవులు వారి వైకల్యం అనారోగ్య సమస్యలు హాస్పటల్‌కు వెళ్లడానికి ఇవ్వాలి. గత విద్యాసంవత్సరం తీసుకున్న సెలవులు హాజరు అయిన పని దినాలను సమీక్షి ంచాలి.

- రాపాక రవీందర్, జనగాం

## బస్సు చార్జీలు తగ్గించాలి

జంట నగరాలైన హైదరాబాద్, సికింద్రాబాద్‌లో బస్సు చార్జీలు రెండు మూడుస్టాపులకు ఐదునుండి పది రూపాయల చొప్పునపెంచింది.తెలంగాణ రాష్ట్రప్రభుత్వం దీంతో పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భారం అవుతుంది. నెలకు అదనంగా ఐదువందల రూపాయలపై చిలుకుపడే అవకాశంఉంది.ఇప్పుడుఉన్నచార్జీలలో50శాతంపెంచారు.

-ఎం. సురేష్, నాగర్ కర్నూల్ జిల్లా

## వివాదాస్పదమౌతున్న గవర్నర్లు

బిజెపియేతర పాలనలోని రాష్ట్రాల గవర్నర్లు ఒక్కొక్కరు వరుసగా వివాదాల్లోకి వెళ్తున్నారు. తమ రాజ్యాంగ విధుల పరిధిని గౌరవించకపోవడం ద్వారా పలుప్రశ్నల్ని సమాజంలో లేవనెత్తుతున్నారు. ప్రతీయేడు శాసన సభ మొదటి సమావేశాల్ని గవర్నరు ప్రసంగంతో మొదలుబెట్టడం ఆనవాయితీ. ఆ ప్రసంగం ఆ రాష్ట్ర ప్రభుత్వం తయారు చేస్తుంది. ప్రజలకు నేరుగా జవాబుదారీ అయిన రాష్ట్రప్రభుత్వం ఏరకమైన పాలన అందిస్తారో, ఏయే గమ్యాలు నిర్ణయిస్తారో దానిద్వారా ప్రజలకు తెలియజేస్తుంది. రాష్ట్ర ప్రథమ పౌరుడిగా గవర్నరు దానిని ప్రభుత్వం తరపున చదువుతారుతప్ప అందులో తమ సొంత ఆలోచనల్ని చొప్పించరు.అయితే ఈ ఆనవాయితీని మొదట కేరళ, తర్వాత తమిళనాడు, నిన్న కర్ణాటక గవర్నర్లు ఉపేక్షి ంచారు.

- డా.డి.వి.జి. శంకరరావు, పార్వతీపురం

## సాంకేతికత దుర్వినియోగం

ఇంచుమించుగా ప్రతీరోజూ పేపర్లలో కనుపించే వార్తలేమంటే భార్యలను భర్తలు అలాగే భర్తలను భార్యలు చంపుకోవడం, పిల్లల ఊపిరి కూడా తీయడం, ఆర్థిక ఇబ్బందులను భరించలేక ఆత్మహత్యలు చేసుకోవడం మొదలైనవి చూస్తుంటే సమాజం ఏ రూపాంతరం చెందుతుందోనని మథన పడవలసివస్తోంది. ముఖ్యంగా తల్లులు,తండ్రులుఇతరుల శారీరక వ్యామోహంలో పడి హంతకులుగా మారుతున్నారు. పట్టుబడి జైళ్ళ పాలవుతున్నారు.రాయడానికి అసహ్యంఅనిపించినా మరొక విషయమే మంటే తల్లులు,తండ్రులు తమ సంతానం తోటే పశువుల్లా ప్రవర్తిస్తున్నారు.రానురానువివాహ,కుటుంబ వ్యవస్థలన్నీ జుగుప్సాకరంగా మారుతున్నాయి. సెల్‌ఫోన్ కొనివ్వలేదని, సెల్‌ఫోన్‌ను అదేపనిగా చూడొద్దన్నందుకు పిల్లలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.ఈ దుర్వవస్థలన్నిటికి మూలకారణాలలో ముఖ్యమైనది పెరుగుతున్నసాంకేతికతను దుర్వినియోగం చేయడమే.

- ఎన్. రామలక్ష్మి, సికింద్రాబాద్

## రిజర్వేషన్లు అమలు చేయాలి

రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించ తలపెట్టిన మునిసిపల్ ఎన్నికలలో బీసీలకు 42శాతం రిజర్వేషన్‌లు అమలు చేయాలి, 2026-2027 వార్షిక బడ్జెట్‌లో బీసీల అభివృద్ధి కోసం 40 వేలకోట్ల రూపాయలను కేటాయించాలి. రిజర్వేషన్లను అమలు చేస్తేనే బిసిలకు న్యాయం జరుగుతుంది.

-బూర్గుపల్లి కృష్ణ యాదవ్, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

## భావుదేవుని దర్శించుకున్న నందమూరి లక్ష్మీపార్వతి



**పొన్నూరు, జనవరి 25,ప్రభాతవార్త:** తెలుగు అకాడమీ మాజీ ఛైర్‌పర్సన్ నందమూరి లక్ష్మీపార్వతి ఆదివారం శ్రీ సాక్షి భావనారాయణ స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీభావనారాయణస్వామి సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొనేందుకు వచ్చిన ఆమె తొలుత భావనారాయణస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆనాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు. లక్ష్మీపార్వతి వెంట ఓసి యూత రాష్ట్ర అధ్యక్షుడు గోగిరెడ్డి గోవిందరెడ్డి, అనుమాల పేరిరెడ్డి తదితరులున్నారు.

గుంటూరు వార్త

## ఓటుతో ప్రతీ ఒక్కరికీ సమానత్వం

### జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా



**గుంటూరు వెస్ట్, జనవరి 25, ప్రభాతవార్త:** ఓటుతో ప్రతీ ఒక్కరికీ సమానత్వం లభించిందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు.16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఓటరు అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగం ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిందన్నారు. కుల, మత బేధాలు లేకుండా వయోజనులందరికీ ఓటు హక్కును కల్పించడం ద్వారా సమాన అవకాశాల ఇప్పటికీ అనేక మంది ఓటు హక్కును వినియో గించుకోవడం లేదని ఓటరు సరళి చూస ి నపుడు అవగాహన అవుతుంద న్నారు. ఓటు వేయడం మన బాధ్యత, హక్కు అన్నారు. జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ దేశంలో ఎన్నికల




కు శ్రీకారం చుట్టడం జరిగిందని చెప్పారు. అన్ని వర్గాలకు ఓటు హక్కును కల్పించిన ఘనత మన దేశానికి దక్కుతుంద న్నారు. ఓటరుగా సమాజాన్ని తీర్చిదిద్దరంలో కీలక పాత్ర వహించ వచ్చని అన్నారు. ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు కావాలని, తమ ఓటు హక్కును వినియోగిం చుకోవాలి కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి కీలకమని పేర్కొన్నారు. ఓటు హక్కు సక్రమంగా వినియోగించుకోవడం ద్వారా సమాజంలో సమూలమైన మార్పులకు నాంది పలకవచ్చని తెలిపారు. ఓటు నమోదు ప్రక్రియను సైతం ఎన్నికల కమిషన్ సులభతరం చేసిందని ఆన్లైన్ ద్వారా నమోదు కావచ్చని అన్నారు. ఓటరుగా నమోదు కాకుండా మిగిలి ఉన్న యువత ఓటర్లుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఓటు ఒక వజ్రాయుధమని దాని విలువ ఎంతో గొప్పదని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటు ప్రతి పౌరునిలో బాధ్యతను గుర్తు చేస్తుందని అన్నారు. గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ కె.మయూర్ అశోక్ మాట్లాడుతూ ఓటు ఎంతో విలువైనదని దానిని ప్రతీ ఒక్కరూ వినియోగించు కోవాలన్నారు. ప్రక్రియ ఓటు హక్కు వలన సజావుగా సాగుతోందన్నారు. బూత్ స్థాయి అధికారులు ఓటు నమోదు ప్రక్రియలో కీలకంగా వ్యవహరి స్తున్నారని అభినందించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు, ధృవీకరణ పత్రాలు పంపిణీ చేశారు. ఓటరు ప్రతిజ్ఞను చేయించారు. సీనియర్ ఓటర్లను సత్కరించారు. యువ ఓటర్లకు ఓటరు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటూరు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, జిల్లా విద్యా శాఖ అధికారి డా.షేక్ సలీం భాషా, రాజకీయ పార్టీల ప్రతినిధులు టీడీపీ జిల్లా అధ్యక్షులు పిల్లి మాణిక్యారావు, ప్రతినిధులు ఓమ్ కార్, కంచర్ల శివ రామయ్య, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బిళ్ళా సునీల్, బి.ఎస్.పి ప్రతినిధి సి.హెచ్. వాసు, జనసేన పార్టీ ప్రతినిధి త్రినాథ్, అప్ పార్టీ ప్రతినిధి డాక్టర్ సేవ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# అమరావతిలో గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

**గుంటూరు వెస్ట్, జనవరి 25, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని అమరావతిలో మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న 77వ గణతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం అయింది. ఈ వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుంది. సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జె.శ్యామల రావు, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా ఆదివారం ఏర్పాట్లను పరిశీలించారు.సోమవారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ జాతీయ జెండాను ఆవిష్కరించనున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర మంత్రులు, ఉన్నత అధికారులు ఇందులో పాల్గొననున్నారు.రాష్ట్ర రాజధాని అమరావతిలో మొట్ట మొదటిసారిగా నిర్వహిస్తున్న 77వ గణతంత్ర వేడుకలకు జంగారెడ్డి గూడెం ఏ ఎస్పీ, ఐ.పి.ఎస్ అధికారి ఆర్. సుస్మిత పరేడ్ కమాండర్ గా వ్యవహరిస్తున్నారు.భారత ఆర్మీ , ఆంధ్రప్రదేశ్ 2వ పోలీస్ బెటాలియన్, సి.ఆర్.పి.ఎఫ్, పోలీసు సాయుధ దళాలు, ఆంధ్రప్రదేశ్16వ పోలీస్ బెటాలియన్, బాలురు, బాలికల విభాగాల ఎన్.సి.సి క్యాడెట్స్, రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల సంస్థల విద్యార్థులు, రెడ్ క్రాస్ యువ దళం కంటింజెంట్స్, స్పెషల్ పోలీస్ బ్రాస్ బాండ్, స్పెషల్ పోలీస్ భారత ఆర్మీ మ్యూజిక్ బాండ్ లు ఇందులో పాల్గొనున్నాయి.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై 22 శాఖలు వీటిలో వందేమాతరంకు 150 వసంతాలు ఇతివృత్తంగా సాంస్కృతిక శాఖ, పది సూత్రాల మిషన్ కింద పేదరికం లేని సమాజం ఇతివృత్తంతో ప్రణాళికా శాఖ, జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి ఇతివృత్తంతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ లు, నైపుణ్యం, ఉపాధి ఇతివృత్తంతో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, పర్యాటక శాఖ లు, నీటి భద్రత ఇతివృత్తంతో జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖలు, రైతువ్యవసాయ సాంకేతికత



తో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖలు, ప్రపంచ ఉత్తమ లాజిస్టిక్స్ అంశంతో మౌలిక వసతులు పెట్టుబడులు, సముద్ర మరియు వైమానిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ ఖర్చుతగ్గింపు- శక్తి, ఇంధనం ఇతివృత్తంతో నెడ్కాప్ ఇంధనం



ఉత్పత్తి పరిపూర్ణత చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ లు, స్వచ్ఛ ఆంధ్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధిశాఖలు,



జీవితంలోని అన్ని రంగాల్లో లోతైన సాంకేతికత ఇతివృత్తంతో ఆర్టీజీఎస్ శకటాలను ప్రదర్శించనున్నాయి.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, గుంటూరు నగరపాలక సంస్థ



కమిషనర్ కె.మయూర్ అశోక్, ప్రోటోకాల్ సంచాలకులు మోహన రావు, రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### నగర కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 25, (ప్రభాతవార్త) :** గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో నూతన భవన ప్రారంభోత్సవానికి ఈనెల 30వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు నాయుడు వచ్చే అవకాశం ఉన్నందున కార్పొరేషన్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని నగర



కమిషనర్ కె మయూర్ అశోక్ ఆదేశించారు. జి జి హెచ్ లో నూతన భవనం ప్రారంభోత్సవానికి సీఎం పర్యటించే మార్గాన్ని ఆదివారం నగర కమిషనర్ మయూరి అశోక్ కార్పొరేషన్ ఇంజనీరింగ్ విభాగం, టౌన్ ప్లానింగ్ అధికారులు, పారిశుద్ధ్య విభాగం అధికారులతో కలిసి పరిశీలించిన అనంతరం తగు ఆదేశాలు జారీ చేశారు. పోలీస్ పేరేడ్ గ్రౌండ్ నుంచి నగరంపాలెం వైపుగా జిజిహెచ్ వరకు వచ్చే రూట్ మ్యాప్ ప్రకారం మార్గాన్ని ఆయా విభాగాల అధిపతులతో కలిసి పరిశీలించారు. ఆ మార్గంలో యుద్ధ ప్రాతిపదికన రోడ్లకు ప్యాచ్ వర్క్ ల మరమత్తులు చేయించాలని, రోడ్లకు ఇరువైపులా ఆక్రమణలు తొలగించాలని, పారిశుద్ధ్య పనులను చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ పనులు త్వరితగతిన చేపట్టాలని పర్యవేక్షణ నిమిత్తం డిప్యూటీ కమిషనర్లకు,



ఆయా విభాగాల అధిపతులకు ఉత్తర్వులు జారీ చేయాలని అదనపు కమిషనర్ చల్లా ఓబులేసును ఆదేశించారు. ప్రధాన డ్రైన్లను శుభ్రం చేయించాలని, సెంట్రల్ మీడియన్స్ ఐలాండ్ లను శుభ్రంగా ఉంచాలని, అనేక ప్రాంతాల్లో నిర్మాణ వ్యర్థాలను గమనించడం జరిగిందని తక్షణమే వాటిని తొలగించాలని సిటీ ప్లానర్ కు ఆదేశాలు జారీ చేశారు. ఈ పర్యటనలో సిటీ ప్లాను రాంబాబు, ఎస్ ఈ వెంకటేశ్వరరావు, ఈ ఈ లు సుందర్ రామిరెడ్డి, వేణుగోపాల్, ప్రజారోగ్య, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు

## చిరకాలవాంఛగా మిగిలిన

# ఇసుకపల్లి ఖండసారి ఫ్యాక్టరీ పునరుద్ధరణ

**-ఉపాధి అవకాశాల కోసం గీతకార్మికుల ఎదురుచూపు**

**-అప్పటి మంత్రి అనగాని భగవంతరావు కృషి నిరర్థకం**

రేపల్లె-ప్రభాతవార్త

రేపల్లె పట్టణంలోని ఇసుకపల్లిలో తీరప్రాంత కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం నెలకొల్పిన ఖండసారి ఫ్యాక్టరీ నిరుపయోగంగా మిగిలిపోయింది.పాలకులు మారుతున్నా ఖండసారి ఫ్యాక్టరీ పునరుద్ధరణ ప్రశ్నార్థకంగానే మిగిలిపోయిందని గీత కార్మికులు ఆవేదన చెందుతున్నారు.అప్పటి ఆర్థిక శాఖ మంత్రి అనగాని భగవంతరావు కృషి ఫలితంగా 1965 సంవత్సరంలో ఖండసారి ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారు.సజావుగా మూడు సంవత్సరాలు మాత్రమే ఈ ఫ్యాక్టరీ పనిచేసింది. తీరప్రాంతంలో తాటి,ఈత చెట్లు విస్తారంగా ఉండటంతో ఖండసారి ఫ్యాక్టరీ ద్వారా కల్లుగీత కార్మికులకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చునని అనగాని భగవంతరావు ప్రణాళికను రూపొందించారు.తీరప్రాంతంలోని గీత కార్మికులు తాటి చెట్ల నుంచి తాము తీసిన కల్లును ఖండసారి ఫ్యాక్టరీకి తరలించేవారు.గీత కార్మికుల నుంచి



సేకరించిన తేట కల్లుతో తయారు చేసిన పంచదారను తమిళనాడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని హైద్రాబాద్ ప్రాంతానికి ఎగుమతి చేసేవారు.ఆ ప్రాంతాల నుంచి ఆయుర్వేద మందులు తయారుచేసే కంపెనీలకు పంచదార ఎగుమతయ్యేది.అంతా సాఫీగా జరుగుతుందని కల్లు గీత కార్మికులు భావిస్తున్న తరుణంలో ఖండసారి ఫ్యాక్టరీ మూతబడింది.అప్పటి నుంచి గీత కార్మికులు కోరుకుంటున్న ఖండసారి ఫ్యాక్టరీ పునరుద్ధరణ చిరకాల వాంఛగానే మిగిలిపోయింది.ఖండసారి ఫ్యాక్టరీ వ్యవహారం ఎన్నికలలో రాజకీయ పార్టీల నాయకుల వాగ్దానాలకే పరిమితమైంది.

**ఖాదీబోర్డు అధికారుల నిర్లక్ష్యం...**

కల్లుగీత పరిశ్రమ అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఇసుకపల్లిలో ఏర్పాటు చేసిన ఖండసారి ఫ్యాక్టరీ ఖాయిలా పడటానికి ఖాదీబోర్డు అధికారుల నిర్లక్ష్యమే ప్రధాన కారణమని గీత కార్మికులు ఆందోళన చెందుతున్నారు.తేట కల్లు సేకరించడంలో అవసరమైన మెళుకువలను నేర్పనందునే ఫ్యాక్టరీ ప్రారంభించిన అనతి కాలంలోనే మూతబడిందనే అభిప్రాయం గీత కార్మికుల మదిలో నిలిచిపోయింది.అప్పట్లో ఖండసారి ఫ్యాక్టరీలో 20 మంది ఉద్యోగులు పనిచేస్తుండేవారు.ఫ్యాక్టరీ మూతతో ఆ ఉద్యోగులను వేర్వేరు ప్రభుత్వ శాఖలకు బదిలీ చేశారు.తమకు శిక్షణనిచ్చి ఉంటే విస్తారంగా లభించే కల్లుతో ఔషధాల తయారీకి అవసరమైన పంచదార తయారై ఎగుమతులు జరిగేవని కార్మికులు స్పష్టం చేస్తున్నారు.ఇసుకపల్లిలోని ఖండసారి ఫ్యాక్టరీలో కల్లును మరగబెట్టే పాత్రలు,కల్లు వడపోసే యంత్రాలు,పంచదారను సిద్ధం చేసే యంత్రపరికరాలు తుప్పు పట్టాయి. కొన్ని యంత్రాలైతే చోరీకి గురయ్యాయి.గోడలు నెర్రులిచ్చి చెట్లు పెరిగిపోయాయి.ఈ ఫ్యాక్టరీకి సంబంధించిన ఎకరం భూమి ఆక్రమణలకు గురైంది.ఈ భూమి విలువ కోటి రూపాయల వరకు ఉంటుందదని గీత కార్మికులే అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ఖండసారి ఫ్యాక్టరీ అలంకార ప్రాయంగానే మిగిలిపోయింది.

**తాటి బెల్లం తయారీ..**

రేపల్లె తీరంలో 60 కల్లుగీత సొసైటీల పరిధిలో 2 వేల మందికి పైగా గీత కార్మికులు కల్లుగీత వృత్తిపై ఆధారపడ్డారు.కల్లు విక్రయాలు జరుగుతున్నాయి. తాటి బెల్లాన్ని తయారు చేస్తున్నారు.తాటి చెట్టు నుండి సేకరించిన

కల్లును స్వచ్ఛంగా పులియకుండా చూస్తారు.సేకరించిన తేట కల్లును నత్తగుల్ల పెంకుతో చేసిన సున్నం పూసిన కుండలో నింపి అనంతరం జల్లెడపట్టి శుభ్రం చేస్తారు.శుభ్రం చేసిన తేటకల్లును తేనెలాంటి చిక్కదనాన్ని పొందే వరకు ఉడకపెడతారు.ఈ విధానంతో తేట కల్లు చిక్కబడుతూ రుచి మారకుండా ఉంటుంది.తేట కల్లు ముదురు గోధుమ రంగులోకి మారాక చిక్కబడిన మిశ్రమాన్ని చల్లార్చి తాటి ఆకులతో చేసిన కోస్లలో పోస్తారు.ఆ తరువాత వరిగడ్డితో చుట్టి భద్రపరుస్తారు.బెల్లం గడ్డ రూపంలోకి మారుతుంది. తాటి చెట్టుకు చెందిన స్వచ్ఛమైన కల్లు నుంచి తయారయ్యే తాటి బెల్లం సహజమైన ఖనిజాలతో నిండి ఉంటుంది.తాటి బెల్లం తయారీలో ఎటువంటి రసాయనాలు కలపని కారణంగా ఆరోగ్యకరమైన ప్రయోజనాలు అందుతున్నాయి.



**తాటి చెట్టు ఉత్పత్తులను ప్రోత్సహించాలి..**

తాటి చెట్టు ఉత్పత్తుల ఆధారంగా ఉపాధి అవకాశాలను మెరుగుపర్చాలని గీత కార్మిక కుటుంబాలు కోరుతున్నాయి.తాటి చెట్టు ఉత్పత్తులతో ఫ్యాన్సీ ఐటమ్స్,తినే పదార్థాలను తయారు చేసే కుటీర పరిశ్రమలను ఏర్పాటు చేయాలని కార్మికులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఔత్సాహికులను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.తీరంలో 25 వేలకు పైగా తాటి చెట్లు ఉన్నాయి.గతంలో అధికశాతం ప్రజలు పూరిళ్ళలోనే నివసించేవారు.తాటాకు,తాటి చెట్టు దుంగలు,దూలాల వంటి కలపకు మంచి డిమాండ్ ఉండేది.కాలానుగుణంగా ప్రజల ఆర్థిక పరిస్థితులు మెరుగుపడటం,ప్రభుత్వాల సహకారంతో పక్కా ఇళ్ళ నిర్మాణం కొనసాగుతోంది.అయినప్పటికీ ఇంకా పూరిళ్ళు లేకపోలేదు.ఇళ్ళ నిర్మాణంలో వాసాలు,పైకప్పుకు తాటాకు వినియోగంలోనే ఉంది. తాటి నారతో బలమైన తాళ్ళు,తాటి ఆకులతో చాపలు,బుట్టలు,టోపీలు,గొడుగులు,సంచులు,విసనకర్రలు తయారు చేయవచ్చు. వేసవి కాలంలో తాటి ముంజలు ఆరోగ్యానిచ్చే చల్లని ఫలాలను తాటి చెట్టు అందిస్తోంది. తాటి పండుతో తాటి గారెలు,తాటి తేనె తదితర వంటకాలను తయారు చేస్తుంటారు.తాటి పండు గుజ్జు నుంచి తాటి తాండ్ర అనే తీపి పదార్థాన్ని తయారు చేస్తుంటారు.తాటి తేగెలు లభిస్తుంటాయి.తాటి పండు పొట్టు,గింజలను ఇంధనంగా బొగ్గు తయారీకి వినియోగించుకోవచ్చు.ఎండిన తాటి ఆకులతో బయోడిగ్రేడబుల్ ప్లేట్లను తయారు చేయవచ్చు.కంచె నిర్మాణానికి వినియోగించవచ్చు.తీర ప్రాంతాలలో భూ సంరక్షణకు,ఇసుక తిన్నెల స్థిరీకరణకు తాటి చెట్లు ఎంతగానో సహాయపడతాయి.కొన్ని ప్రాంతాలలో అయితే తాటి చెట్లు అంతరించిపోయే పరిస్థితి ఏర్పడింది.తాటి చెట్ల వలన ప్రయోజనం లేదంటూ కొందరు తొలగించేస్తున్నారు.ఇలాంటప్పుడు ప్రభుత్వం తాటి చెట్టు ఉత్పత్తులపై దృష్టి కేంద్రీకరించాల్సి ఉంది. ఖండసారి ఫ్యాక్టరీ పునరుద్ధరణ అంశాన్ని కూటమి ప్రభుత్వం పరిశీలించాలని కార్మిక వర్గాలు కోరుకుంటున్నాయి.

## నేడు కార్పొరేషన్ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంటూరు కార్పొరేషన్, జనవరి 25, (ప్రభాతవార్త) :** గుంటూరు కార్పొరేషన్ కార్యాలయంలో సోమవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జాతీయ జెండా



ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ తెలిపారు. ఉదయం 6.45 గంటలకు జీఎంసి ప్రధాన కార్యాలయంలో జాతీయ జండా ఆవిష్కరణ కార్యక్రమం, అనంతరం విధి నిర్వహణలో ప్రతిభ చూపిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా హిమని సెంటర్లో జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం, జిన్నా టవర్ సెంటర్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు పాల్గొంటారని కమిషనర్ వివరించారు... నేడు ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమం రద్దు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం కార్పొరేషన్ లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార ( పి జి ఆర్ ఎస్) వేదికలో భాగంగా నగరంలో సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని అయితే సోమవారం గణతంత్ర దినోత్సవ సందర్భంగా వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని రద్దు చేయడం జరిగిందని నగర కమిషనర్ కే. మయూర్ అశోక్ తెలిపారు. ఈ విషయాన్ని నగర ప్రజలు గమనించి ఏమైనా సమస్యలు ఉంటే కార్పొరేషన్ కార్యాలయంలో కాల్ సెంటర్ 08632345103 ల్యాండ్ లైన్ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు.

## గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**గుంటూరు వెస్ట్,జనవరి25, ప్రభాతవార్త :** గుంటూరులో జిల్లా స్థాయిలో నిర్వహించనున్న గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలిసి జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా ఆదివారం పరిశీలించారు. ఏర్పాట్లు పక్కాగా చేయాలని ఆదేశించారు. జిల్లా స్థాయి వేడుకలు గుంటూరులో పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చెప్పారు. ఉదయం 11.30 గంటలకు వేడుకలు ప్రారంభం అవుతుందని తెలిపారు. జెండా వందనం, జిల్లా కలెక్టర్ ప్రసంగం, సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాల బహుకరణ ఉంటుంది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి యు. చెన్నయ్య, తహసిల్దార్ వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు పేకాట రాయుళ్ళు అరెస్టు



**కాకుమాను ,జనవరి 25,ప్రభాతవార్త :** మండల పరిధి చిన్నలింగాయపాలెం గ్రామంలో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ పృధ్వి ఏకనాథ్ ఆదివారం తెలిపారు. వారి వద్ద నుండి 11,750/రూపాయలు నగదు, మూడు సెల్‌ఫోన్లు, రెండు బైకులను స్వాధీనం చేసుకున్నారు.నిందితులను త్వరలో కోర్టుకు హాజరు పరుస్తామని ఎ స్ ఐ పేర్కొన్నారు.

## సిఎం సహాయనిధితో పేదలకు ప్రయోజనం : మంత్రి అనగాని సత్యప్రసాద్

**రేపల్లె,,జనవరి25, ప్రభాతవార్త:** తీవ్రమైన అనారోగ్యంతో వైద్య ఖర్చులు భరించలేని పేదలకు,ప్రకృతి వైపరీత్యాల బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి అందుతున్నదని రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.ఆదివారం రేపల్లెలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో 68 మంది లబ్ధిదారులకు రూ.57 లక్షల 18 వేల 719 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు, ఎల్వోసీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పేద,మధ్య తరగతి ప్రజలు వైద్య ఖర్చుల కోసం అప్పుల్లో కూరుకుపోరాదనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు



నాయుడు ఆలోచనతో ముఖ్యమంత్రి సహాయనిధి పథకం అమలవుతున్నదని తెలిపారు.కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమంలో భాగంగా ఆరోగ్యపరిరక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని ఆయన స్పష్టం చేశారు.ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్నవారికి నిబంధనల ప్రకారమే సిఎం సహాయ నిధి చెక్కులను అందజేస్తున్నామని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో రేపల్లె పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకా రామకృష్ణ,తెదేపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా

నరసరావుపేట జనవరి 25 ప్రభాతవార్త ::పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో నిర్వహించనున్న 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లును కలెక్టర్ కృతిక శుక్లా పరిశీలించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద గల పరేడ్ గ్రౌండ్స్ లో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వేదిక సిద్ధం చేస్తున్నారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించిన శకటాలు ప్రదర్శించనున్నారు. అంతేకాకుండా వేడుకలు చూసేందుకు ప్రజా ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉందని, అందువల్ల ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు



లేకుండా అధికారులు పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కృత్తిక శుక్లా కోరారు. వేడుకల తరువాత జిల్లా అధికారులకు ఇచ్చే తేనీటి విందు కార్యక్రమం కోసం ముస్తాబైన కలెక్టర్ క్యాంపు కార్యాలయాన్ని కూడా కలెక్టర్ కృత్తిక శుక్లా పరిశీలించారు. జిల్లా పోలీసులు భద్రత కోసం అన్ని చర్యలు చేపట్టారు.

## ఆంధ్రప్రదేశ్ రెండవ బహుమతి సాధించిన గవిని

రొంపిచర్ల,జనవరి 25 ప్రభాతవార్త ::తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో జరిగిన దక్షి ణ భారత వైజ్ఞానిక ప్రదర్శన 2026 లో పల్నాడు జిల్లా నకరికల్లు మండలంలోని కండ్లగుంట హైస్కూల్ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు గవిని శ్రీనివాసరావుకు ఆంధ్రప్రదేశ్ రెండవ బహుమతి సాధించారు. ఈ ప్రదర్శనలో విద్యుదయస్కాంతత్వము అనే ప్రాజెక్ట్ కు ఈ బహుమతి సాధించారు. ఆరు రాష్ట్రాల ప్రదర్శనలో ఉత్తమ ప్రదర్శనకు గాను గవిని శ్రీనివాసరావుకు ఈ బహుమతి అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వరప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు అభినందించారు.



## అలవాలలో కార్డన్ సెర్చ్

నరసరావుపేట క్రైమ్, జనవరి 25 ప్రభాతవార్త : మండలంలోని అలవాల గ్రామంలో ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "కార్డన్ సెర్చ్"కార్యక్రమం జరిగింది. నరసరావుపేట డిఎస్పీ హనుమంతరావు ఆధ్వర్యంలో పోలీసులు గ్రామంలో మార్చ్ వాక్ నిర్వహించారు. గ్రామంలోని రౌడీషీటర్లు, పాత నిందితుల ఇళ్ళల్లో తనిఖీలు, సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని వాహనములు, కత్తులు, గొడ్డళ్ళు వంటి మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. గ్రామస్తులచే ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా, గొడవలు లేకుండా కలిసి మెలిసి జీవిస్తామని ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా డిఎస్పీ హనుమంతరావు మాట్లాడుతూ గ్రామంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదే విధంగా మద్యం తాగి వాహనాలు నడపరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ లోకేశ్వరరావు, పోలీసులు పాల్గొన్నారు.



## పల్నాడులో ఆటవిక రాజ్యం: వైసీపీ నేతల ధ్వజం

### సాల్మన్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ పోరాటం

నరసరావుపేట,జనవరి 25 ప్రభాతవార్త :: పల్నాడు జిల్లాలో ఆటవిక రాజ్య నడుస్తుందని మాజీ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు అన్నారు. ఆదివారం స్థానిక కాసు మహేష్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ ఎంపీ నందిగామ సురేష్, జిల్లా వైఎస్ఆర్సిపి వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రులు శైలజానాథ్, సుచరిత, విడుదల రజిని, మెరుగ నాగార్జున, మాజీ ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మనాయుడు, సుధాకర్ బాబు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సభకు మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అధ్యక్షత వహించారు. గురజాలలో గడిచిన రెండేళ్లలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలపై జరిగిన దాడులను వీడియో రూపంలో విలేకరులకు ప్రదర్శించి చూపారు. డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబుకు దళితుల ఓట్లు కావాలని వారి ప్రాణాలు అవసరం లేదని అందుకే వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని విమర్శించారు. సుధాకర్ బాబు మాట్లాడుతూ పిన్నెల్లి గ్రామంలో ఇల్లు పంటలు వదిలేసి వలస వెళ్లాయన్నారు. కనీసం చనిపోయిన వారి అంతక్రియలు కూడా చేసుకోలేని పరిస్థితి అక్కడ ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ గ్రీవెన్స్ సెల్ ఇన్చార్జి నారాయణమూర్తి మాట్లాడుతూ టిడిపి చేస్తున్న హత్య రాజకీయాలను ఖండించారు. సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి సుధీర్ భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ చనిపోయిన సాల్మన్ అంత్యక్రియలకు హాజరు కావడానికి, వాటికకు వెళ్లేందుకు ఆధార్ కార్డు పోలీసులకు చూపించాల్సిన






దుస్థితి నెలకొందన్నారు. మాజీ మంత్రి మేరుగ నాగార్జున మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాలలో కన్నా ఏపీలో దళితులపై దాడులు, క్రైమ్ రేట్ లో ఏపీ ఐదవ స్థానంలో ఉందన్నారు. మాజీ మంత్రి విడుదల రజిని మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీ ణించాయని, చట్టం అధికార పార్టీకి చట్టంగా మారిందన్నారు. మాజీ మంత్రి శైలజానాథ్ మాట్లాడుతూ పల్నాడులో వైసీపీ కార్యకర్తలను నాయకులను భయపెట్టే పని పోలీసులు చేస్తున్న అన్నారు. దాచేపల్లి పోలీస్ స్టేషన్ లకు పదివేల మందితో వస్తామని హెచ్చరించారు. మాజీ హోం మంత్రి సుచరిత మాట్లాడుతూ రాష్ట్రంలో రాతియుగం, రాక్షస పాలన సాగుతుందన్నారు. మా మాజీ ఎంపీ నందిగాం సురేష్ మాట్లాడుతూ చంద్రబాబు హత్య రాజకీయాలు చేస్తున్నారని, అతి త్వరలోనే ప్రజలు దుర్మార్గపు పాలన అంతం చేస్తారన్నారు. తిరుపత ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ పల్నాడులో వైయస్సార్సీపీ నాయకులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలను ఢిల్లీ వేదికపై వినిపిస్తామన్నారు. సాల్మన్ కుటుంబానికి న్యాయం చేసేందుకు రాజ్యాంగబద్ధమైన అన్ని సంస్థలకు తెలియజేస్తామన్నారు. మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ చంద్రబాబు పాలన లో తమ నియోజకవర్గంలో ఒక మైనార్టీ యువకుడ్ని నడిరోడ్డుపై నరికి వేశారని గుర్తు చేశారు. ఆ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేయలేదన్నారు. ప్రభుత్వ అరాచకాలు నశించే వరకు తమ పోరాటం కొనసాగుతుందన్నారు.

## మునిసిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో పది విద్యార్థుల ఆత్మీయ సమావేశం

నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త : స్థానిక ఐఎంఏ హాల్లో ఆదివారం నరసరావుపేట మున్సిపల్ బాలుర ఉన్నత పాఠశాలలో 1979 1980 లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం ఆనందోత్సాహంగా జరిగింది. నాలుగున్నార దశాబ్దాల తర్వాత కలిసిన ఆ మిత్రులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. నాడు పాఠశాలలో



చదువుకున్న, ఆడుకున్న మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకొని మురిసిపోయారు. ప్రస్తుతం తాము ఏంచేస్తున్నారో కుటుంబ సభ్యుల వివరాలను ఒకరినొకరు పంచుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విస్మరించుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ ఆత్మీయ సమావేశాన్ని పూర్వ విద్యార్థులు నిర్మాప్రసాద్, భూసా సాంబశివరావు, బేతపూడి రాధా, కాకుమాను శ్రీనివాసరావు, చల్లా నాగరాజు తదితరులు నిర్వహించగా, ప్రతీ ఏటా ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకుందామని ఆత్మీయ వీడ్కోలు చెప్పుకున్నారు.

## ఆలయ పాలక మండలి ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే అరవిందబాబు, ఎంపీ శ్రీకృష్ణ దేవరాయలు

### ఆలయ పునః నిర్మాణం కోసం రూ 1.25 కోట్లను విరాళం అందజేసిన దాతలు

నరసరావుపేట,జనవరి 25 ప్రభాతవార్త ::ఇసప్పాలెం గ్రామంలోని శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం నూతన పాలకమండలి చైర్మన్ బండ్లమూరి చంద్రశేఖర్‌తో పాటు మండలి సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు, నరసరావుపేట పార్లమెంట్ సభ్యులు లావు శ్రీకృష్ణ దేవరాయలు హాజరై, నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి పాలక



మండలి సభ్యులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం మహంకాళి అమ్మవారి ఆలయంలో పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే, 2028 నాటికి ఆలయ నిర్మాణం పూర్తయ్యే విధంగా పాలక మండలి సభ్యులు, దేవాదాయ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భక్తులకు మరింత సౌకర్యాలు కల్పించేలా అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి మాధవిలత, ఆలయ పాలకమండలి సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పునః నిర్మాణం కొరకు భక్తులు రూ. 1.25 కోట్ల విరాళం ఎమ్మెల్యే చేతులు మీదుగా ఆలయ అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ సయ్యద్ జిలాని, కూటమి కపలవాయి విజయకుమార్, రంగిశెట్టి రామకృష్ణ, వాసిరెడ్డి రవి, కొల్లి బ్రహ్మయ్య, వీరవల్లి వంశీ, గట్టుపల్లి సత్యం, కొనకంచి కోటేశ్వరరావు, పమిడి జగన్నాథం, బండ్లమూరి నరసింహారావు, మెహర్, దాసరి నరసింహారావు, ట్రావెల్స్ కోటి, సాంబశివరావు, గాడిపర్తి సురేష్, బండారుపల్లి విశ్వేశ్వరరావు, ఇండ్లమూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వశిష్ట జూనియర్ కళాశాల వార్షికోత్సవం

నరసరావుపేట టౌన్, జనవరి 25 ప్రభాత వార్త: స్థానిక వశిష్ట జూనియర్ కళాశాల మొదటి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రిటైర్డ్ గవర్నమెంట్ హెడ్ మాస్టర్ ఎం.ఎస్.ఆర్.కే. ప్రసాద్ హాజరై విద్యార్థులకు స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని అందించారు. కళాశాల చైర్మన్ మద్దుల కోటేశ్వరరావు, నర్రా శేషగిరిరావు, డైరెక్టర్లు మద్దుల నరేష్ కుమార్, నల్లపాటి శ్రీకాంత్, భవిరిశెట్టి మదన రాజారావు, ప్రిన్సిపాల్ శివ నాగేశ్వరరావు మాట్లాడారు. తాము సాధించిన విజయాలు, ముఖ్యంగా క్రీడలలో మా విద్యార్థులు చూపిన ప్రతిభ మాకు గర్వకారణమని అన్నారు. మా కళాశాల కేవలం విద్యా బోధనకే పరిమితం కాకుండా, విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేస్తుందని తెలిపారు. ముఖ్య అతిథి ఎం.ఎస్.ఆర్.కే. ప్రసాద్ చేతుల మీదుగా లోగోను, కళాశాల యాప్‌ను ఆవిష్కరించారు. ఈ వేడుకలో విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## వర్సిటీ జట్టుకు వాగ్దేవి విద్యార్థి ఎంపిక

నరసరావుపేట, జనవరి 25 ప్రభాతవార్త: : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర కళాశాలల సాఫ్ట్ బాల్ జట్టుకు స్థానిక వాగ్దేవి డిగ్రీ కాలేజీ విద్యార్థి ఎంపికయినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కపిలవాయి రాజేంద్ర ప్రసాద్ ఆదివారం తెలిపారు. ఏఎన్యూ పురుషుల సాఫ్ట్ బాల్ జట్టు పోటీలు ఈనెల 2223 తేదీలలో ఆర్వీఆర్ జేసీ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన పోటీలకు యూనివర్సిటీ పరిధిలోని వివిధ డిగ్రీ కళాశాలల జట్లు పాల్గొనగా, తమ వాగ్దేవి డిగ్రీ కాలేజీ 4వ స్థానంలో నిలువగా, తమ విద్యార్థి మల్లవరపు ఏసుబాబు మంచి ప్రతిభ కనబరిచి ఆల్ ఇండియా సాఫ్ట్ బాల్ జట్టుకు ఎంపికయ్యాడని తెలిపారు. ఆల్ ఇండియా టోర్నమెంట్ ఫిబ్రవరి 01 10 వ తేదీ వరకు మహారాష్ట్రలోని అమరావతి యూనివర్సిటీలో జరుగుతుందని, మల్లవరపు ఏసుబాబు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ టీం తరఫున ప్రాతినిధ్యం వహిస్తాడని కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. మల్లవరపు ఏసుబాబును కళాశాల చైర్మన్ కాట్ల రామకోటేశ్వరరావు, డైరెక్టర్స్ ఒగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కెపల్లి క్రిష్ణకిషోర్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్. రాజా మెర్సిన్ అభినందించారు.



## గ్రామ దేవతల ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్రబిందువులు

నరసరావుపేట, జనవరి 25 ప్రభాత వార్త ::గ్రామ దేవతల ఆలయాలు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు కేంద్రబిందువులని, అలాంటి ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. నరసరావుపేట మండలం ఇసప్పాలెం గ్రామంలో వేంచేసియున్న మహంకాళి అమ్మవారి ఆలయంలో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక అభిషేకాలు, అర్చన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే అరవింద్ బాబు పాల్గొన్నారు. అనంతరం



ఆలయంలో జరుగుతున్న పునర్నిర్మాణ పనులను ఎమ్మెల్యే సమగ్రంగా పరిశీలించారు. తమిళనాడు రాష్ట్రం నుంచి వచ్చిన నైపుణ్యమైన శిల్పకళాకారులు ఆలయంలో చేస్తున్న శిల్పాల తయారీ విధానం, వినియోగిస్తున్న రాయి రకం, శిల్పాల డిజైన్, పనుల పురోగతి తదితర అంశాలపై వారితో ఎమ్మెల్యే మాట్లాడారు. మహంకాళి అమ్మవారి ఆలయాన్ని మరింత భవ్యంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన నిధులు, అనుమతుల విషయంలో తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే అరవిందబాబు హామీ ఇచ్చారు. పండుగల సమయంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆలయ కమిటీకి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## లక్ష్మీతిరుపతమ్మ దేవస్థానంలో ఎంపీ ప్రత్యేక పూజలు

నకరికల్లు, జనవరి 25 ప్రభాతవార్త :: గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దేవస్థానంలో ఆదివారం ఎంపీ లావు కృష్ణదేవరాయలు ప్రత్యేక పూజ నిర్వహించారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి సయ్య జిలాని తో కూటమి నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తిరుపతమ్మ తల్లి దేవాలయ 12 వ వార్షిక శాంతి కళ్యాణంలో లావు శ్రీకృష్ణదేవరాయలు ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర ప్రజలు అందరూ సుభిక్షంగాఉండాలని ఆకాంక్షించారు. నరసరావుపేట జనసేన పార్టీ అధ్యక్షులు సయ్యద్ జిలాని జనసేన పార్టీ ప్రోగ్రామ్ కమిటీ కన్వీనియర్ వీరవల్లి వంశి, షేక్ అష్రఫ్ ( అధికార ప్రతినిధి ), క్రిషంశెట్టి ఏడుకొండలు, చిందుకూరి శ్రీనివాస్ రావు, వెంకటేశ్వర్లు, గురజాల వాసు,హనుమంత్ రావు, పార్ధసారధి,వెంకటేశ్వర్లు, ఖాజావలి,బాషా,గొట్టుపాటి వెంకటేశ్వర్లు వారి బృందం పాల్గొన్నారు. ప్రత్యేకత పూజలు అనుసరించి వారికి తీర్థప్రసాదాలు ఇవ్వటం జరిగింది.



## శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస: ఐఏఎస్ శిక్షకురాలు బాలలత

వినుకొండ,జనవరి25,ప్రభాతవార్త: స్థానిక గీతాంజలి స్కూల్ నందు 9,10 తరగతి చదువుతున్న విద్యార్థులకు మోటివేషనల్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ ఐఏఎస్ కోచింగ్ నిర్వాహకురాలు బాలలత విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించింది. విద్యార్థులు ఆత్మవిశ్వాసం,పట్టుదలతో ప్రయత్నిస్తే అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చన్నారు. తాను పోలియో బారిన పడినప్పటికీ విద్యను ఆయుధంగా మలుచుకొని





రెండుసార్లు ఐఏఎస్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం జరిగిందని చెప్పారు. కేవలం ఉద్యోగం ద్వారా 30 సంవత్సరాలు మాత్రమే సేవ చేయగలనని అదే ఈ 30 సంవత్సరాలు చిన్నారులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దినట్లయితే దేశానికి ఎంతో సేవ చేసే అవకాశం ఉంటుందని ఐఏఎస్ పదవికి రాజీనామా చేసి చిన్నారులు భవిష్యత్తు కోసం ఐఏఎస్ అకాడమీను స్థాపించినట్లు చెప్పారు. తన శిక్షణతో ఎంతోమంది ఐఏఎస్‌లను దేశానికి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా లాయిడ్ గ్రూప్ వారు నిర్వహిస్తున్న ధనిక్ భారత్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ నందు డైరెక్టర్ పనిచేస్తూ ఎంతోమంది విద్యార్థులకు మార్గ నిర్దేశం చేస్తున్నామని పేర్కొన్నారు. జీవితంలో ఎన్ని అవరోధాలు ఎదురైనప్పటికీ శ్రమను ఆయుధంగా చేసుకొని వెనకకు తిరగకుండా ముందుకు సాగినట్లయితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు అని చెప్పారు. శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందన్నారు. కార్యక్రమంలో ధనిక్ భరత్ విద్యా సంస్థల డైరెక్టర్ అజయ్ విక్రమ్,కందిమళ్ళ సాంబశివరావు,శవిరి రాజు,గీతాంజలి విద్యాసంస్థల కరస్పాండెంట్ యెండ్లూరి లక్ష్మణకిషోర్,ప్రిన్సిపల్ శ్రీమతి కృష్ణవేణి,పలు విద్యాసంస్థల డైరెక్టర్లు,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో రథసప్తమి పూజలు

వినుకొండ,జనవరి25,ప్రభాతవార్త: పట్టణంలోని శ్రీనివాసనగర్ నందు వేంచేసియున్న శ్రీ అలివేలుమంగా పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో రథసప్తమి పురస్కరించుకొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి అమ్మవార్లు అశ్వ వాహనము,శేష వాహనము,హనుమంత వాహనము,గరుడ వాహనము మీద మాడవీధులలో ఊరేగింపు ఉత్సవము



చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీనివాసుల శ్రవణ్ కుమార్,ఆలయ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య,సెక్రెటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు,ట్రెజరర్ కాళ్ళ రామ కోటేశ్వరరావు,కమిటీ సభ్యులు గుడిపాటి కోటేశ్వరరావు,మోటమర్రి నాగేశ్వరరావు,రామడుగు కోటేశ్వరరావు,సేవాదళ్ సభ్యులు,భజన బృందాలు,భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సు ఢీకొని వ్యక్తికి గాయాలు

వినుకొండ,జనవరి25,ప్రభాతవార్త: ఆర్టిసి బస్సు ఢీకొని వ్యక్తికి గాయలైన సంఘటన చీకటీగలపాలెం రోడ్డు వద్ద ఆదివారం చోటుచేసుకుంది. ప్రమాదంలో నూజెండ్ల మండలం టి.అన్నవరం గ్రామానికి చెందిన భీమవరం కోటేశ్వరరావు గాయపడ్డారు. స్థానికులు తెలిపిన సంఘటన వివరాల మేరకు మద్యం మత్తులో కదులుతున్న బస్సు వైపుకు రావడంతో ప్రమాదం జరిగింది. వెంటనే చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.



## జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యథావిధిగా కొనసాగించాలి : సిపిఐ డిమాండ్

అచ్చంపేట, జనవరి 25, ప్రభాతవార్త: భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) అచ్చంపేట మండల కార్యాలయంలో సిపిఐ మండల కార్యదర్శి ఎస్కే మస్తాన్ బుజ్జి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా మస్తాన్ బుజ్జి మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం పథకానికి ఉన్న మహాత్మా గాంధీ పేరు తొలగించడంలో ఏదో కుట్ర దాగి ఉందని విమర్శించారు. ఇప్పటివరకు స్వచ్ఛ భారత్ మిషన్‌లో ప్రధాని నరేంద్ర మోడీ తన కళ్లజోడును ఉపయోగించుకున్నారని, ఇప్పుడు గాంధీ గారి పేరును తొలగించాలనే ప్రయత్నం చేయడం దుర్మార్గమని అన్నారు. గాంధీ గారికి జాతీయ స్థాయిలో ఉన్న గౌరవాన్ని తగ్గించడమే కాకుండా ఆయన కుటుంబాన్ని హేళన చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుపేదలు రాజ్యాంగబద్ధంగా సాధించుకున్న ఉపాధి హక్కును నీరుగార్చే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తోందని ఆరోపించారు. పేరు మార్చడంలో చూపుతున్న ఉత్సాహం పథకం సక్రమ అమలులో లేదని, మోడీ ప్రభుత్వానికి ఈ పథకంపై చిత్తశుద్ధి లేదని అన్నారు. గాంధీ గారి పేరుతోనే ఈ పథకాన్ని కొనసాగించాలని సిపిఐ డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పున్న కోటేశ్వరరావు, సంపంగుల ఏడుకొండలు, నరసయ్య తదితరులు పాల్గొన్నారు



## నల్లనయ్యకు పూర్వ వైభవం సంతరించేనా ?

### పీఠం కూలేందుకు సిద్ధంగా ధ్వజస్తంభం: .. వర్షం కురిస్తే ఆలయం జలమయం

యడ్లపాడు, జనవరి 25, ప్రభాతవార్త : చారిత్రక ప్రాశస్త్యం కలిగి గొప్ప దేవస్థానం అది. ప్రపంచంలోనే ఎక్కడా కానరాని విశిష్టత కలిగిన విగ్రహం అందులో కొలువై ఉంది. యడ్లపాడు మండలం చెంఘీజ్ ఖాన్ పేట గ్రామంలో వెన్నముద్దల బాలకృష్ణుడిగా ప్రసిద్ధి చెందిన వేణుగోపాలస్వామి ఆలయమది. శ్రీకృష్ణ దేవరాయల కాలంనాటి ఈ ఆలయంలో ధ్వజస్తంభం శిథిలావస్థకు చేరింది. అప్పట్లో వందలాది మాన్యం భూములు కలిగి నిత్యం ధూపదీప నైవేద్యాలతో వెలుగొందిన ఈ నల్లనయ్య కొవెల ఆధ్యాత్మికంగా దేవదాయశాఖలోనూ, చారిత్రకప రంగా పురావస్తుశాఖ పరిధిలో ఉన్నప్పటీ శతాబ్దాల కాలంగా మరమ్మతులు తప్పా పూర్తి అభివృద్ధి సంబంధిత శాఖల అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ఖండాంతర ఖ్యాతి కలిగిన వెన్న ముద్దల బాలకృష్ణుని ఆలయానికి అభివృద్ధికి చర్యలు తీసుకుని పూర్వవైభవాన్ని తీసుకురావాలని, గాలులకు ఊగిసలాడి పూర్తిగా కిందపడిపోక ముందే కనీసం శిథిలమైన ధ్వజస్తంభాన్ని మార్చాలని నల్లనయ్య భక్తులు, గ్రామస్తులు కోరుతున్నారు. రాజుల కాలంలో రాతిగోడలతో నిర్మించిన మండ పంలోనే నేటికీ నల్లనయ్య పూజలు అందుకుంటు న్నాడు. గుడి ఎత్తు తక్కువగా ఉండటం, గ్రామం లోని అంతర్గత రోడ్లకు, గృహాలకు దిగువుగా లోతట్టున ఉన్నందున వర్షం కురిస్తే ఆలయం అంతా నీళ్లు నిలబడి భక్తుల దర్శనానికి తీవ్ర ఇబ్బంది కలుగుతుంది. ఆ వర్షపు నీరు బయటకు పోయే మార్గం కూడాలేదు. ఎన్నో ప్రకృతి వైపరిత్యాలు వచ్చినా తట్టుకుని నిలబడిన రాజా మానూరురాయణం కాలంలో ప్రతిష్ఠించిన ఆలయ ధ్వజస్తంభంపై ఉన్న పీఠం శిథిలమై ప్రస్తుతం దక్షిణం వైపు కొద్దిగా ఒరిగి కూలేందుకు సిద్ధంగా ఉంది. అన్నింటికీ మించి ఏళ్ల తరబడి ఆలయ ధ్వజస్తంభం శిథిలావస్థలో ఉంటే ఆది ఆ ఊరికే అరిష్టమనే భావన గ్రామస్తులు వ్యక్తం చేస్తున్నారు. ఆలయం ఎత్తును కూడా పెంచి, కొత్త ఆలయాన్ని నిర్మించాల్సి ఉంది. సంబంధిత శాఖల అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి ఖండాంతర ఖ్యాతి కలిగిన వెన్న ముద్దల బాలకృష్ణుని ఆలయానికి అభివృద్ధికి చర్యలు తీసుకుని పూర్వవైభవాన్ని తీసుకురావాలని, గాలులకు ఊగిసలాడి పూర్తిగా కిందపడిపోక ముందే కనీసం శిథిలమైన ధ్వజస్తంభాన్ని మార్చాలని నల్లనయ్య భక్తులు, గ్రామస్తులు కోరుతున్నారు. శ్రీకృష్ణదేవరాయలు జైత్రయాత్రకు గుర్తుగా కోట గ్రామంలో 67 అడుగుల ఏకరాతి విజయస్తూపం. దీనికి ఎదురుగా ఆలయాన్ని నిర్మించి గోపీనాథ స్వామిని ప్రతిష్టించారు. ఆ తర్వాత బహమ్మనీ సుల్తానుల దాడుల మొదలవ్వడంతో ఈ స్వామి విగ్రహాన్ని నాటి బ్రాహ్మణులు భూస్థాపితం చేశారు. బ్రిటీష్ పాలన సమయంలో పంటపొలాల్లో ఈ విగ్రహం బయల్పడింది. వేగుల ద్వారా సమాచారం అందుకున్న అప్పటి చిలకలూరిపేట జమీందార్గా వ్యవహరిస్తున్న మానూరు వెంకటకృష్ణరాయణం అక్కడికి వెళ్లి ముగ్ధమనోహరమైన చిన్న కృష్ణుని విగ్రహాన్ని చూసి అచ్చెరువొందారు. తమ కోట సమీపాన దానిని ప్రతిష్ఠించాలని సంకల్పించుకుని ఎడ్లబండిపై తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో బండి ఇరుసు విరిగిపోయింది. ఆలయ నిర్వహణకు సుమారు 571 ఎకరాల మాన్యాన్ని సైతం రాజామానూరు కానుక ఇవ్వడం జరిగింది. నాటి నుంచి ఈ ఆలయం వెన్నముద్దల బాలకృ ష్ణుని ఆలయంగానే గొప్ప ప్రసిద్ధి చెందింది.



# పల్నాడు జిల్లా వార్త



## 'ఓటుహక్కు పౌరుల ప్రాథమిక హక్కు'

యడ్లపాడు, జనవరి 25, ప్రభాతవార్త : ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు కలిగి ఉండటం మన ప్రాథమిక హక్కులో ఒక భాగమని తహశీల్దార్ విజయశ్రీ పేర్కొన్నారు. యడ్లపాడు గ్రామంలోని లూధరన్ ఉన్నత పాఠశాల అవరణలో 16వ జాతీయ ఓటర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం నూతన ఓటర్లచేత ప్రతిజ్ఞచేయించారు. అనతరం జరిగిన సమావేశంలో అమె ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓట్లు అనే అయుధంతో మంచి భవిష్యత్‌ను ఎన్నుకోవచ్చునని, విధిగా తమ ఓటును సద్వినియోగ పర్చుకోవాలని సూచించారు. తదుపరి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ అధికారులు, విఆర్‌వోలు, బిఎల్‌ఓలు పాల్గొన్నారు.



## జిల్లా ఉత్తమ ఎంపీడీఓగా గంటా శ్రీనివాసరెడ్డి



కారంపూడి, జనవరి 25 ప్రభాతవార్త: పల్నాడు జిలాన్ల ఉత్తమ ఎంపీడీఓ అవార్డు కారంపూడి ఎంపీడీఓ గంటా శ్రీనివాసరావుకు దక్కింది. 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా నరసరావుపేట పల్నాడు జిల్లా అధికారుల చేతుల మీదుగా అవార్డును సోమవారం అందుకోనున్నారు. మండల అభివృద్ధి విషయంలో సత్ఫలితాలు అందించినందుకు గాను ప్రభుత్వం ఈ అవార్డుకు ఎంపిక చేయడం పట్ల మండల సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, మండలంలోని పలు గ్రామాల ప్రజాప్రతినిధులు తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ అవార్డుకు ఎంపికైన హెల్త్ ఆఫీసర్ మల్లయ్య



కారంపూడి, జనవరి 25 ప్రభాతవార్త: గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లాలో ప్రతిభ చూపిన అధికారులకు ఉత్తమ పురస్కారాలతో సత్కరించనున్నారు. ఈ నేపథ్యంలో వైద్యశాఖ తరఫున పల్నాడు జిల్లా ఉత్తమ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా కారంపూడి పీహెచ్‌సీలో పనిచేస్తున్న కె.మల్లయ్య ఎంపికయ్యారు. సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యశాఖాధికారి చేతుల మీదుగా మల్లయ్య అవార్డు అందుకోనున్నారు. ఈ సందర్భంగా కారంపూడి పీహెచ్‌సీ వైద్యాధికారి, సిబ్బంది మల్లయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా ఉత్తమ ఏఈగా యరపతినేని రామయ్య



కారంపూడి, జనవరి 25 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా ఉత్తమ ఏఈగా కారంపూడి ఎన్ఎస్‌పీ ఏఈ యరపతినేని రామయ్య ఎంపికయ్యారు. ఈ మేరకు సోమవారం పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలో జరిగే 77వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్, అధికారుల చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. పల్నాటి ఉత్సవాల సమయంలో మేజర్ కెనాల్ కాలు కట్ట గండి పడటంతో ఏఈ రామయ్య గండి పూడ్చి ఎలాంటి నష్టం కలగకుండా చేసినందుకుగాను ప్రభుత్వం ఈ అవార్డు రామయ్యకు అందించనుంది. రామయ్య అవార్డుకు ఎంపికవడం పట్ల మండలంలోని పలువురు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

## ఓటుహక్కు మన బాధ్యత: తహశీల్దారు

కారంపూడి, జనవరి 25 ప్రభాతవార్త: ఓటుహక్కు మన బాధ్యత అని తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌ఓలు, ఓటర్లు తహశీల్దారు కార్యాలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతిఒక్కరూ ఓటుహక్కు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దారు విద్యాసాగర్, ఆర్ఐ వేముల శ్రీనివాసరావు, వీఆర్వో దేవదాసు, బీఎల్‌ఓలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## మద్యం మత్తులో స్నేహితుడి హత్య

చిలకలూరిపేట, జనవరి 25, ప్రభాతవార్త: పట్టణంలోని రాగినిపాలెం ప్రాంతంలో ఆదివారం మద్యం మత్తులో తలెత్తిన వివాదం ఒకరి ప్రాణాన్ని బలితీసుకుంది. స్నేహితుడి చేతిలోనే మరో స్నేహితుడు హతమైన ఘటన స్థానికంగా కలకలం రేపింది. పట్టణంలోని రాగినిపాలెం జమ్మి చెట్టు సమీపంలో బోయిడి ప్రతాప్, నాగరాజు అనే ఇద్దరు వ్యక్తులు స్నేహితులు. వీరిద్దరూ ఉదయం నుంచి కలిసి మద్యం సేవించారు. అయితే, మద్యం మత్తులో ఉన్న సమయంలో ఇద్దరి మధ్య అకస్మాత్తుగా ఘర్షణ చోటుచేసుకుంది. ఈ గొడవ తీవ్రరూపం దాల్చడంతో నాగరాజు ఆగ్రహంతో ఊగిపోయి, తన కత్తితో ప్రతాప్ గుండె కింద, పొట్ట భాగంలో బలంగా పొడిచాడు. తీవ్ర రక్తస్రావం కావడంతో ప్రతాప్ కుప్పకూలి మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.






సిఎం క్యాంపు కార్యాలయంలో ఆదివారం టిడిపి పార్లమెంటరీ పార్టీ సమావేశంలో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబునాయుడు. పార్లమెంట్ సమావేశాల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై ఎంపీలకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మంత్రి లోకేష్, నరసరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు , ఎపి టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.(గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

## విమానాశ్రయంలో మంత్రి లోకేష్‌కు ఘనస్వాగతం

గుంటూరు, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి: దావోస్ పర్యటనను విజయవంతంగా ముగించుకుని స్వదేశానికి విచ్చేసిన మంత్రి నారా లోకేష్‌కు గన్నవరం విమానాశ్రయంలో టీడీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలుఘనస్వాగతం పలికారు. రాష్ట్ర టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావువిమానాశ్రయానికి పెద్దఎత్తున చేరుకుని మంత్రి నారా లోకేష్ కు ఘనస్వాగతం పలికారు.





రాష్ట్రానికి పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన కోసం మంత్రి నారా లోకేష్ చేసిన కృషి పట్ల ప్లకార్డులు చేతబూని ధన్యవాదాలు తెలిపిన యువ‌ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి మంత్రి నారా లోకేష్ అభిమానులు, కార్యకర్తలతో ఫొటోలు దిగి, పార్టీ కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు.

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గౌస్ పీరా మొహిద్దీన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీమర్రి రాజశేఖర్

చిలకలూరిపేట, జనవరి 25, ప్రభాతవార్త: ఒక ప్రైవేట్ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం చిలకలూరిపేటకు విచ్చేసిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గౌస్ పీరా మొహిద్దీన్‌ను పట్టణంలోని అమరావతి గెస్ట్ హౌస్‌లో శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.






చిలకలూరిపేట ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో వేం చేసియున్న గోదా సమేత వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ శ్రీ లావు శ్రీకృష్ణదేవరాయలు. (చిలకలూరిపేట-ప్రభాతవార్త)

## అన్న క్యాంటీన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మున్సిపల్ కమిషనర్ శ్రీహరిబాబు

చిలకలూరిపేట, జనవరి 25, ప్రభాతవార్త: పేదలకు రూ. 5లకే నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా అన్నా క్యాంటీనల నిర్వహణ చేపడుతుందని మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు అన్నారు, పట్టణంలోని నరసరావు పేట రోడ్డులో ఉన్నా అన్నా క్యాంటీన్‌ను మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరిబాబు శనివారం ఉదయం ఆకస్మిక తనిఖీకి వచ్చి మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందుబాటులో ఉన్నాయో లేదో పరిశీలించారు, తదుపరి క్యాంటీన్ పరిసరాలను క్షుణంగా తనికి చేసి ఆహార పదార్థాల సుబ్రతా మరియు ప్లేట్ల శుభ్రతలను తాగునీటి శుభ్రతను మంచినీటి బబుల్స్ ను వాటి నాణ్యతను పరిశీలించి, పేదలకు ప్రభుత్వం అందిస్తున్న 5 రూపాయలేక నాణ్యమైన భోజనం అందించే దాంట్లో పరిశుభ్రతా మార్గదర్శకాల పాటించడం, ఆహార సురక్షితతా నియమాల అమలు విషయాల్లో జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. మంచినీటి బాటిల్‌లోని నీటి నాణ్యత, లేబుల్ వివరాలు, కాలం చెల్లుబాటు వంటి అంశాలను ప్రత్యేకంగా తనిఖీ చేశారు. ఆహార సేవల్లోపారదర్శకత, ప్రజల ఆరోగ్య భద్రతను కాపాడటానికి కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ స్పష్టం చేశారు. అన్న క్యాంటీన్ల నాణ్యత ప్రమాణాలపై నిరంతర తనిఖీలు చేపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, క్యాంటీన్ సిబ్బంది ఉన్నారు.





ఫిబ్రవరి 6,7,8,9,10, తేదీల్లో గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం లో జరగబోయే భారత్ రంగ్ మహోత్సవం బ్రోచర్‌ను విజయవాడలో విడుదల చేసిన మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు . చిత్రంలో వేదిక అధ్యక్షుడు ముత్తవరపు సురేష్ బాబు వేదిక సభ్యులు తదితరులు (చిలకలూరిపేట-ప్రభాతవార్త)





భారత్ రంగ్ మహోత్సవం బ్రోచర్‌ను చిలకలూరిపేటలో విడుదల చేసిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. బ్రోచర్ విడుదల చేసిన విజయవాడ ఎంపి కేశినేని చిన్ని

## సోషల్ మీడియా ప్రభావంతో నాటక రంగం ప్రాభవం కోల్పోవడం బాధాకరం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, జనవరి 25, ప్రభాతవార్త: కళల్ని ప్రోత్సహించాలన్న కళాకారులు, కళాభిమానుల ఆశయం అభినందనీయమని, ప్రజల సమస్యలే ఇతివృత్తాలుగా, వారి మనసు దోచేలా నాటకాలు ప్రదర్శించడంలో మంచి పేరు ప్రఖ్యాతులు పొందిన సమాజాల్లో తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం ఒకటని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు కొనియాడారు. తెలుగు నాటక




పరిషత్తుల సమ్మేళన సంఘం, నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా ఢిల్లీ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6 నుంచి 10 వరకు 5 రోజుల పాటు గుంటూరులోని వేంకటేశ్వర విజ్ఞానమందిరంలో జరిగే భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవం కరపత్రాలు, గోడపత్రికలను మాజీమంత్రి ప్రత్తిపాటి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకప్పుడు నాటకాలతో ప్రజల్ని జాగృతం చేసిన కళా సమాజాలు నానాటికీ ప్రాభవం కోల్పోవడం భాధాకరమైన అంశమన్నారు. సోషల్ మీడియా ప్రభావంతో నాటికలు, నాటకాలు, క్రమక్రమంగా సినిమాలకు కూడా ఆదరణ తగ్గుతోందన్నారు. ఈ ధోరణి నేటితరానికి, సమాజానికి ఎంతమాత్రం మంచిదికాదని ప్రత్తిపాటి అభిప్రాయపడ్డారు. తెలుగుప్రజలు గర్వపడేలా నాటకాల నిర్వహణలో తనవంతు పాత్ర పోషిస్తున్న వారిలో యడ్లపాడు తెలుగు నాటక సంఘం అధ్యక్షులు ముత్తవరపు సురేశ్ బాబు ఒకరని ప్రత్తిపాటి చెప్పారు. భారత్ రంగ్ అంతర్జాతీయ నాటక మహోత్సవ కార్యక్రమాల్లో భాగంగా గుంటూరులో బాలోత్సవాలు, నాటకోత్సవాలు నిర్వహిస్తున్నట్టు. వాటికి ప్రత్యేక అతిథిగా ప్రత్తిపాటిని ఆహ్వానించినట్టు తెలుగు నాటక పరిషత్తుల సమ్మేళన సంఘం అధ్యక్షులు ముత్తవరపు సురేశ్ బాబు తెలిపారు.

## ప్రజలను తప్పుదారి పట్టించే జగన్‌రెడ్డిని ఎవరూ నమ్మరు: యాగంటి

మాచర్ల, జనవరి 25 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాల మీద తప్పుడు ప్రచారంతో ప్రజలను తప్పు దారి పట్టించాలని జగన్‌రెడ్డి చేస్తున్న కుటిలనీతిని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. దేవతలు నడయాడిన ప్రజా రాజధానిలో నిర్మిస్తున్న నిర్మాణాల మీద కూటమి ప్రభుత్వం అధిక ఖర్చు చేస్తుందని జగన్ తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జగన్‌రెడ్డి జల్సాల కోసం పబ్జి ఆటలు ఆడుకోవడం కోసం రుషికొండ మీద నిర్మించిన ప్యాలెస్ చ.అ.కి 15,600 ఖర్చు పెట్టిందన్నారు. దాదాపు 580 కోట్లు ప్రజాధనాన్ని విలాసాల కోసం జగన్‌రెడ్డి ఖర్చు పెట్టారని ప్రశ్నించారు. ప్రజలు ఒక్కసారి అవకాశం ఇచ్చినందుకు ఆంధ్ర రాష్ట్రాన్ని దివాలా తీయించిన వ్యక్తి జగన్‌రెడ్డి అని, వైసీపీ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని రాష్ట్ర ప్రజలు ఎవరూ నమ్మవద్దని, నమ్మి మోసపోవద్దని ఆయన కోరారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఒక బాధ్యత: తహశీల్దారు కిరణ్‌కుమార్

మాచర్ల, జనవరి 25 ప్రభాతవార్త: ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటుహక్కు ఒక గొప్ప బాధ్యత అని తహశీల్దారు కిరణ్‌కుమార్ అన్నారు. ఆదివారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ సెంటర్ వరకు మున్సిపల్, రెవెన్యూ, సచివాలయ



అధికారులు, సిబ్బందితో ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ కూడలి వద్ద మానవహారంగా ఏర్పడి ప్రతిజ్ఞ చేయించారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు. ప్రలోభాలకు లోనుకాకుండా సరైన నాయకుడిని ఎన్నుకోవాలని అవగాహన కల్పించారు. ర్యాలీ



అనంతరం తహశీల్దారు కార్యాలయ ఆవరణలో జరిగిన కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్‌ను సన్మానించారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, మాజీ మున్సిపల్ ఛైర్మన్, అధికారులు, సిబ్బంది, నూతన ఓటర్లు పాల్గొన్నారు.

## యర్రగొండపాలెం ఎమ్మెల్యే చంద్రశేఖర్‌కు సన్మానం

గురజాల, జనవరి 25 ప్రభాతవార్త : యర్రగొండపాలెం శాసనసభ్యుడు తాటిపర్తి చంద్రశేఖర్‌ను ఆదివారం వైసీపీ నేతలు దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. గురజాల మీదుగా వెళ్తున్న ఎమ్మెల్యేను చంద్రశేఖర్‌ను వైసీపీ నేతలు కలిసి పట్టణంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ స్టేట్ కౌన్సిల్ సభ్యుడు కొమ్మినేని వెంకటేశ్వర్లు (కెవి), బూత్ కమిటి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్రా చిన కోటేశ్వరరావు, పట్టణ కార్యదర్శి కర్రా గిరిబాబు, నవులూరి చెన్నారెడ్డి, కలకండ ఆంధ్రయ్య, కుక్కమూడి అన్నారావు, పోలా సతీష్, కటికల రవి, దేవండ్ల వెంకటనారాయణ, కోట చందు, పేరెల్లి పిచ్చయ్య, చాగంటి పుల్లారావు, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.





ఆదివారం మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవిస్‌తో కలిసి నాందేడ్ గురుద్వారాను సందర్శించిన డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)



రాష్ట్ర రాజధాని అమరావతి పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆయన సతీమణి అన్నా కొణిదెల పాల్గొననున్నారు. కాగా ఆదివారం సాయంత్రం మహారాష్ట్రలోని నాందేడ్ లో నిర్వహించిన గురు తేగ్ బహదూర్ షాహిది సమాగమంలో పాల్గొని అక్కడి నుంచి పవన్, అన్నా దంపతులు గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. (గుంటూరు-ప్రభాతవార్త )

## 'పద్మ' అవార్డుగ్రహీతలకు అభినందన: మంత్రి లోకేష్

గుంటూరు, జనవరి 25, ప్రభాతవార్త ప్రతినిధి: 2026 గానూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డులకు ఎంపికైన తెలుగు వెలుగులకు అభినందనలు అని మంత్రి నారా లోకేష్ ప్రకటన చేశారు. ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడు పద్మభూషణ్, సినీనటుడు గద్దె బాబూ రాజేంద్ర ప్రసాద్ , మాగంటి మురళీ మోహన్ (కళలు) కృష్ణమూర్తి బాల సుబ్రహ్మణియన్ (సైన్స్ అండ్ ఇంజినీరింగ్), పాల్కొండ విజయ్ ఆనంద్ రెడ్డి (వైద్యం), గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (కళలు), డాక్టర్ కుమారస్వామి తంగరాజ్ ( సైన్స్), వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం), గూడూరు వెంకట్రావు (వైద్యం) , దీపికారెడ్డి (నృత్యకారిణి), గడ్డమనుగు చంద్రమౌళి (సైన్స్ విభాగం), యూజీసీ మాజీ ఛైర్మన్ మామిడాల జగదీశ్ కుమార్‌లకు పద్మశ్రీ వరించడం చాలా సంతోషంగా ఉంది. ఆయారంగాల ద్వారా విశిష్ట సేవలు అందించి తమదైన ముద్రవేసిన ప్రముఖులకు అత్యున్నత పురస్కారాలు ప్రకటించడం సముచితం. తెలుగువారి ఖ్యాతిని ఇనుమడింపజేసి పద్మ అవార్డులకు ఎంపికైన స్ఫూర్తిప్రదాతలకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నానని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

## ప్రజాసామ్యంలో ఓటు హక్కు కీలకం



**నగరం,జనవరి25,ప్రభాతవార్త:** ప్రజాసామ్యంలో ఓటుహక్కు కీలకమని శ్రీవెలగపూడి రామకృష్ణ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ ,తహశీల్దార్ జి.నాంచారయ్య అన్నారు.ఆదివారం శ్రీవెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాలలో రెవిన్యూశాఖ,ఎన్ఎస్ఎస్,ఎన్‌సీసీ సంయుక్త ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు.స్థానిక మండల పరిధిలో విద్యార్థులు మానవహారంగా ఏర్పడి ఓటరు ప్రతిజ్ఞ నిర్వహించారు.ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని కళాశాలలో విద్యార్థులకు రంగోలి,వ్యాసరచన,వక్తృత్వ పోటిలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది కళాశాల అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది,ఎన్ఎస్ఎస్,ఎన్‌సీసీ ,వాలంటీర్లు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యునిగా బాలాజీ

**రేపల్లె, జనవరి 25, ప్రభాతవార్త:** ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ కమిటీ సభ్యుడిగా గొట్టుముక్కల బాలాజీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి ఎన్నికయ్యారు.ఆదివారం కాకినాడలోని గోదావరి కళాక్షేత్రంలో జరిగిన ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జాతీయ స్థాయి సమావేశంలో బాలాజీని నియమించారు. ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా పనిచేస్తున్న బాలాజీ సేవలకు గుర్తింపుగా జాతీయ కమిటీలో స్థానం కల్పించారు.ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ చేనేత పరిశ్రమ సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా పనిచేస్తానని చెప్పారు.



## వైభవంగా రథసప్తమి వేడుకలు

భట్టి ప్రోలు(రేపల్లె), జనవరి 25, ప్రభాతవార్త:సప్తరథాలపై పయనించే సూర్యభగవాన్ మానవుల జీవితాలలోని చీకటిని తొలగించి ఆరోగ్యం,ఆయుష్షు,ఐశ్వర్యాన్ని ప్రసాదిస్తాడని జిల్లా ధర్మప్రచారక్ జంజనం హేమశంకరరావు చెప్పారు.ఆదివారం భట్టిప్రోలులోని శ్రీ విశ్వశాంతి ఇంగ్లీషు మీడియం విద్యా సంస్థలో పవిత్ర రథసప్తమి వేడుకలు తిరుమల తిరుపతి దేవస్థానములు, ఉమ్మడి గుంటూరు జిల్లా హిందూ ధర్మ ప్రచార పరిషత్ శాఖ ఆధ్వర్యంలో వైభవంగా జరిగాయి.ఈ సందర్భంగా జంజనం హేమశంకరరావు మాట్లాడుతూ భక్తి భావంతో ముందుకు సాగితే ఎంచుకున్న లక్ష్యాలను సులువుగా సాధించగలరన్నారు.సూర్యుడిని దర్శిస్తూ ఆరాధించడం వలన ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని ఆయన వెల్లడించారు.విద్యార్థులతో సూర్య నమస్కారాలు,ఆసనాలను చేయించారు.ఈ కార్యక్రమంలో శ్రీ విశ్వశాంతి ఇంగ్లీష్ మీడియం విద్యా సంస్థ కరస్పాండెంట్ ఎం.పి.వెంకట్రావు,జిల్లా దేవాలయ ప్రముఖ్ పొన్నపల్లి సత్యనారాయణ,మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు,యోగా శిక్షకుడు టి.శ్రీనివాసరెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అతి పురాతన వైద్యం ఆయుర్వేదం

**నిజాంపట్నం, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రపంచంలో అతి పురాతన వైద్యం ఆయుర్వేదం అని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ఆవరణలో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల భవన నిర్మాణానికి ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్ల వైద్యంలో చికిత్స దొరకని ఎన్నో రోగాలకు ఆయుర్వేద వైద్యంలో మందులు ఉన్నాయన్నారు. అతి పురాతనమైన ఆయుర్వేద వైద్యానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. చాలా మంది ఆయుర్వేద వైద్యం వైపు వెళుతున్నారని ఆయన తెలిపారు. ఆయుర్వేద వైద్యశాల నూతన భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేయటం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ లక్ష్మి, జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, మండల తెదెపా అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు, ఖాదర్‌బాబు, జనసేనపార్టీ రేపల్లె నియోజకవర్గ పిఒసి మత్తి భాస్కరరావు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం మురహరిరావు, నాయుడు గోపి, శ్రీనివాసరావు, నాగరాజు తెదెపా, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రూ.17.34లక్షల సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**నిజాంపట్నం, జనవరి 25, ప్రభాతవార్త:** అనారోగ్యానికి గురై చికిత్స చేయించుకునే స్తోమతలేని పేదల కోసం ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయం అందిస్తున్నదని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. ఆదివారం నిజాంపట్నం వచ్చిన సందర్భంగా లబ్దిదారులకు ఆయన రూ.17.34ల విలువైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆపదలో ఉన్నవారిని ఆదుకోవటం ప్రభుత్వ కనీస ధర్మమన్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యుడు నర్రా సుబ్బయ్య, అగ్నికుల క్షత్రియ కార్పోరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ, మండల తెదెపా అధ్యక్షుడు దండుప్రోలు వెంకటేశ్వరరావు, పట్టణ తెదెపా అధ్యక్షుడు ఖాదర్‌బాబు, జనసేనపార్టీ రేపల్లె నియోజకవర్గ పిఒసి మత్తి భాస్కరరావు, బాపట్ల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గుర్రం మురహరిరావు, నాయుడు గోపి, శ్రీనివాసరావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత నేత్ర వైద్య శిబిరాలు వృద్ధుల కంటి చూపుకు ఎంతో దోహదపడతాయి : ఎంఆర్‌కె మూర్తి

**చెరుకుపల్లి, జనవరి 25, ప్రభాతవార్త :** అన్ని దానాలలో నేత్రదానం కూడా ఒక ప్రధానమైనదని అటువంటి నేత్రదానం ద్వారా పదిమందిని చూడగలిగే కంటిచూపు నివ్వడం గొప్ప విషయం అని టిడిపి సీనియర్ నాయకులు ,డిసి చైర్మన్ ఎం ఆర్ కె మూర్తి అన్నారు. చెరుకుపల్లి గ్రామస్తులు మల్లెల సాంబశివరావు జ్ఞాపకార్థం పెదకాకాని శంకర కంటి ఆసుపత్రి మరియు జిల్లా అందత్వ నివారణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో ముఖ్యఅతిథిగా ఎం ఆర్ కే మూర్తి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధాప్యంలో ఎంతోమందికి ప్రధానంగా కంటి సమస్య వస్తుందని అటువంటి కంటి సమస్య నివారణకు ఇటువంటి ఉచిత కంటి వైద్య శిబిరాలు ఎంతగానో దోహదపడతాయన్నారు. మల్లెల శ్రీనివాసరావు, సురేష్ లు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయించి ఎంతో మందికి కంటిచూపు మెరుగుపరచడంలో దోహదపడటం అభినందనీయమన్నారు. శిబిరంలో డాక్టర్ మనోజ్, డాక్టర్ వందనములు 230 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించగా 115 మంది కంటి శుక్ల ఆపరేషన్లకు అర్హులైన వారుగా గుర్తించినట్లు వారు తెలిపారు. అర్హులైన వారందరికీ పథకాన్ని శంకర కంటి వైద్యశాలలో ఉచితంగా అన్ని సదుపాయాలతో ఆపరేషన్లు చేయించనున్నట్లు నిర్వాహకులు శ్రీనివాసరావు ,సురేష్ తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటూరి లక్ష్మీనారాయణ,చెన్నుపాటి వెంకటేశ్వరరావు ,లోయ శ్రీను, గ్రామస్తులు, వైద్యశాల సిబ్బంది పలువురు పాల్గొన్నారు.



## నిరంతరం ఓటుహక్కుపై చైతన్యం రావాలి

### రేపల్లె ఆర్డీవో రామలక్ష్మి

**రేపల్లె, జనవరి 25, ప్రభాతవార్త:** నియోజకవర్గ కేంద్రమైన రేపల్లె పట్టణంలో ఆదివారం 16వ అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు.పట్టణంలోని ర్యాలీ నిర్వహించారు.




స్థానిక అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన సభలో రేపల్లె ఆర్డీవో,ఎలక్ట్రోరల్ రిజిస్టర్ ఆఫీసర్ ఎన్.రామలక్ష్మి మాట్లాడుతూ ఓటు హక్కు ప్రాధాన్యతపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు.365 రోజులు ఓటుహక్కుపై చైతన్యం కల్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె తెలిపారు.భారత రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది వంటిదని చెప్పారు.ఓటు హక్కు వినియోగంతోనే భారతదేశ ప్రగతి సాధ్యపడుతుందని అందరూ గుర్తించాలని రామలక్ష్మి సూచించారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో జరిగే ప్రతి ఎన్నికలో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆమె కోరారు.అంతర్జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా సీనియర్ సిటిజన్లను ఘనంగా సన్మానించారు.నిర్వహించిన వివిధ పోటీలలోని విజేతలకు సర్టిఫికెట్లు అందజేశారు.ఉత్తమ సేవలు అందించిన అధికారులు,బూత్ లెవల్ ఆఫీసర్లుకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు,రేపల్లె మండల తహశీల్దార్ ఎం.శ్రీనివాసరావు, రేపల్లె పట్టణం,రేపల్లె రూరల్,చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాల్లోని ఎఇఆర్‌వోలు, సూపర్‌వైజర్లు,బిఎల్‌వోలు పాల్గొన్నారు.

## హిందు సమ్మేళనం జయప్రదం చేయాలి

**నగరం,జనవరి25,ప్రభాతవార్త:** హిందూ సమ్మేళనం జయప్రదం చేయాలని యల్లాప్రగడ సీతాపతి అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడూతూ జనవరి 26వ తేది సాయంత్రం 3గంటల నుండి హిందూ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ప్లాస్టిక్ వాడకం తగ్గించి పర్యావరణాన్ని రక్షించే దిశగా ప్రతి ఒక్కరు అడుగులు వేయాలని ,హిందువులు కుల,మత భేదాలు లేకుండా ఐక్యంగా ఉండాలనే హిందు సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి శ్రీశ్రీశ్రీ రామానుజ దాస స్వామిజీ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొన్నపల్లి సత్యనారాయణ,యార్లగడ్డ చింతయ్య,చింతల మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన వారు ఓటుకు దరఖాస్తు చేసుకోవాలి

**వేమూరు జనవరి 25 (ప్రభాతవార్త) :** 18-19సంవత్సరాల నిండిన యువతీ యువకులు నూతన ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహశీల్దార్ సుశీల తెలియజేశారు. జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం వేమూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని, అదే విధంగా కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటును సద్వినియోగపరుచుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కుల విషయాలు అవగాహన కల్పించారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ జేమ్స్‌పాల్, సీనియర్ అసిస్టెంట్ శ్రీజ, తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు తదితరులు ఉన్నారు.




## జాతీయ ఓటరుదినోత్సవం సందర్భంగా ర్యాలీ

**తెనాలి టౌన్ జనవరి25(ప్రభాతవార్త):** జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఆదివారం పట్టణంలో పురపాలక సంఘ సిబ్బంది మరియు రెవెన్యూ సిబ్బంది స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నుండి కొత్తపేటలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రం వరకు ర్యాలీ నిర్వహించారు ఈ ర్యాలీలో మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ ర్యాలీలో మున్సిపల్ సూపర్వైజర్లు బిఎల్వోలు పాల్గొని నూతన ఓటు నమోదు మరియు ఓటర్ లిస్టులో మార్పులు చేర్పులపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం రామకృష్ణ కవి కళాక్షేత్రంలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో ఓటరు నమోదు మరియు ఓటు వేయటం ప్రజలందరి బాధ్యత అనే అంశంపై నిర్వహించిన కార్యక్రమానికి గుంటూరు జిల్లా డిప్యూటీ కలెక్టర్ తెనాలి రెవిన్యూ డివిజనల్ ఇంచార్జ్ అధికారి ఏ.లక్ష్మీకుమారి సభాధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా తెనాలి మండల తాసిల్దార్ కేవీ గోపాలకృష్ణ మరియు కొల్లిపర మండల తహసిల్దార్ జి సిద్ధార్థ పాల్గొన్నారు. అనంతరం బాల బాలికలచే నృత్య ప్రదర్శనలు, తదుపరి తెనాలి నియోజకవర్గంలోని సూపర్వైజర్లు, బిఎల్ఓ లచేత జాతీయ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సీనియర్ సిటిజెన్లు పులివర్తి వీర బ్రహ్మయ్య పులివర్తి పార్వతి కారుమూరి బిక్షాలు లకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు అలాగే నూతన ఓటర్లుగా నమోదు చేసుకున్న ఐదుగురికి కొత్త ఓటర్ కార్డులు అందించారు. మరియు 2కే రన్ కార్యక్రమంలో పాల్గొన్న విజయతల కు మరియు చిత్రలేఖనం పోటీలు వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.




## వైభవంగా రథసప్తమి వేడుకలు

**వేమూరు జనవరి 25 (ప్రభాతవార్త) :** మండలంలోని జంపని గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానంలో ఆదివారం రథసప్తమి వేడుకలను ఆగమ శాస్త్ర ప్రకారం వైభవంగా నిర్వహించారు. అర్చకులు శ్రీనివాసమూర్తి ఆధ్వర్యంలో జరిగిన వార్షిక పూజా కైంకర్యాలలో సూర్య భగవానుని పంచలోహ ప్రతిమకు పంచామృత అభిషేకం జరిపారు. అనంతరం విశేష పూజలు నిర్వహించి భక్తుల చేత సూర్య అష్టకం సూర్య అష్టోత్తర నామాలు, సూర్య స్తోత్రాలు పారాయణం చేయించారు. భక్తులు సామూహికంగా సూర్య ప్రార్థనతో అర్ఘ్యం వదిలి అనంతరం నమస్కారాలు చేశారు. రథసప్తమి పర్వదినం విశిష్టతను శ్రీనివాసమూర్తి భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా సూరిబోయిన సుబ్బయ్య గంగా భవాని దంపతులు ప్రసాద వినియోగం చేశారు. పెరుమాల వెంకటసుబ్బయ్య మాధవి దంపతులు త్రిమూర్తి స్వరూప చిత్రపటాలను భక్తులకు అందజేశారు.



## నకిలీ సిగిరెట్లు పోలీసుల స్వాధీనం

**తెనాలి మున్సిపాలిటీ జనవరి25(ప్రభాతవార్త):** గుంటూరు జిల్లా రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారుల ఆధ్వర్యంలో ఆదివారం తెనాలి పట్టణంలో నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఇటువంటి పిల్లలు లేకుండా నిల్వ ఉంచిన రెండు దుకాణాలపై దాడులు చేసి



రు.18.43 లక్షల విలువైన నకిలీ సిగరెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టణంలోని మార్కెట్ ఏరియా నందు రావి అంజయ్య వీధిలోని చైతన్య జనరల్ గోడౌన్లో నిల్వ ఉంచిన నకిలీ సిగరెట్లు, జిటిపిఎల్,గోల్డ్,మిడ్ ల్యాండ్ అనే పేరుతో నకిలీ సిగరెట్లను నిల్వ ఉంచిన సమాచారంతో, దుకాణదారులను అరెస్టు చేసి నకిలీ సిగరెట్లను స్వాధీనం చేసుకొని,కేసులు నమోదు చేసి, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

## ప్రజలఆకాంక్షని నెరవేర్చని గణతంత్ర దినోత్సవం : సిఐటీయు విమర్శ

తెనాలి టౌన్ జనవరి25(ప్రభాతవార్త): గణతంత్రదినోత్సవం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా లేదని,సిఐటీయు ప్రజాసంఘాల నాయకులు పేర్కొన్నారు.ఆదివారం, చెంచుపేట లోని ప్రజాసంఘాల కార్యాలయంలో ప్రజలగణతంత్ర దినోత్సవం అనే అంశంపై చార్వక విజ్ఞాన కేంద్రం తెనాలి శాఖ ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.ఈసదస్సుకు ఎన్.నారాయణరావు




సదస్సుకు అధ్యక్షత వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, 76ఏళ్ళ రిపబ్లిక్ ప్రజా ఆకాంక్ష లకు అనుగుణంగా సాగలేదన్నారు. ప్రజా స్వామికపాలన స్థానంలో దానికి భిన్నంగా నిరంకుశ పాలన కొనసాగుతోందని తెలిపారు.సీఐటీయూ నాయకులు కెబి. ప్రసాద్ మాట్లాడుతూ,డాక్టర్ బిఆర్.అంబేద్కర్ 1949నవంబర్ 26రాజ్యాంగసభ ముగింపు సమావేశంలో చెప్పిన మాటలు గుర్తుచేశారు.రాజ్యాంగం ఎంతమంచిదైనా అదిఅమలు చేసేవారు చెడ్డవారు అయితే అది ప్రజలకు చెరుపు చేస్తుందని,ఆయన చేసిన ఆ హెచ్చరిక ఇప్పుడు మనకు తెలుస్తోందన్నారు.రాజ్యాంగ పీఠికలో వున్న సర్వ సత్తాక సామ్యవాద,లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా నిర్మించాలని వున్నదని,అందులోని సామ్యవాదం, లౌకిక అంశాలను తొలగించి వాటి స్థానములో హిందుత్వ,మనువాద సిద్ధాంతం కోసం ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.వాటిని తిప్పి కొట్టడానికి ఇలాంటి సదస్సులు,సభలు విస్తృతంగా జరపాలని కోరారు.సంపద బాగా పెరిగింది అని అది అసమానతలకు దారి తీసింది అన్నారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 39కి భిన్నమైన పాలన జరుగుతోందన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్.విజయలక్ష్మి ఎస్.సుబ్రహ్మణ్యం,వి. ఆదినారాయణ,ఎస్బి.భాస్కర రావు,ఎం.ఆదినారాయణ,ఆర్.ఆంజనేయులు,పి.సాంబశివ రావు,జి.రవీంద్ర రావు, షేక్ హుస్సేన్ వలి, టీ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వేమూరు ఎక్సైజ్ సీఐకి రాష్ట్ర ఉత్తమ అవార్డు

**వేమూరు జనవరి 25 (ప్రభాతవార్త) :** వేమూరు ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ విభాగం సీఐ రవికి రాష్ట్ర ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఎక్సైజ్ శాఖ కమీషనర్ శనివారం విడుదల చేసిన అవార్డు ప్రధాన జాబితాలో వేమూరు సీఐ రవి పేరు ఉండటం పట్ల పలువురు హర్షం వ్యక్తపరిచారు. విధివిధానాలతో తనదైన శైలిలో పని చేయడంతో పాటు పరిపాలనా విభాగంలో మెరుగైన సేవలు అందించడం రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనల మేర విధులు నిర్వహించడం రెవెన్యూ పరంగా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చే విషయంలో గ్రామాల్లో అక్రమ మద్యం అమ్మకాలను నిలిపివేసే విషయంలో పటిష్ట చర్యలు చేపట్టడం లాంటి సేవలను గురించి ఆయనకు రాష్ట్రస్థాయి అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా సర్కిల్ పరిధిలోని సిబ్బంది ఆయనకు అభినందనలు తెలియజేశారు. సోమవారం నిర్వహించే రిపబ్లిక్ డే దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వం నుండి ఆయన ఈ అవార్డు అందుకోనున్నారు.



## శాతధిక వృద్ధురాలు మృతి

**తెనాలి టౌన్ జనవరి25(ప్రభాతవార్త):** రూరల్ మండల గ్రామం తేలప్రోలు కి చెందిన,శతాధిక వృద్ధురాలు వేజెండ్ల విశ్రాంతమ్మ శనివారం రాత్రి వయోభారం కారణంగా మహిమప్రవేశం చేయగా, ఆదివారం భూస్థాపన కార్యక్రమం నిర్వహించారు.వేజెండ్ల ఆనందరావు సతీమణిగా



విశ్రాంతమ్మ గ్రామంలో ప్రతి ఒక్కరిని ఆప్యాయతగా పలకరిస్తూ వంద సంవత్సరాల వయసులో కూడా ఎవరి మీద ఆధారపడకుండా తన పనులు తానే చేసుకుంటూ ప్రతి ఒక్కరికి తలలో నాలుకల మెలిగేదని బంధువులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గుర్రం జాషువా విజ్ఞాన సమితి ప్రధాన కార్యదర్శి పినపాటి రవికుమార్,జిల్లా బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఉప్పులూరి శరత్ బాబు, టిడిపి లీగల్ సెల్ అధ్యక్షులు ఇందుపల్లి రాజారాం,దివంగత విశ్రాంతమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి,వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఇంకా కొండముది రమేష్,వేజెండ్ల రత్నం,శుద్ధపల్లి మురళీధర్,తెనాలి బ్రహ్మం, మరియు గ్రామస్తులు దివంగత విశ్రాంతమ్మ పార్థివదేహానికి నివాళులు అర్పించారు.

## శ్రీవాసవి సేవాసమితి నూతన పాలకవర్గం నియామకం

**తెనాలి మున్సిపాలిటీ జనవరి25(ప్రభాతవార్త):** శ్రీవాసవి సేవా సమితి 2026 28 సంవత్సరాలకు నూతన పాలకవర్గాన్ని ఎన్నుకున్నారు.ఆదివారం పట్టణంలోని గంగానమ్మపేటలో గల ఆర్యవైశ్య విద్యానిధికమిటీ కార్యాలయం నందు నిర్వహించిన ఈ కార్యక్రమంలో, వైశ్య విద్యానిధి కమిటీ అధ్యక్షులు,సుగ్గుల వెంకటప్పయ్య అధ్యక్షతన నూతన కమిటీని ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా వరద వెంకట శేషగిరిరావు, ఉపాధ్యక్షునిగా తలిశెట్టి సుధాకర్రావు,కార్యదర్శిగా పెండేల సుబ్బారావు,సహాయ కార్యదర్శి తాళ్లూరి సూర్యనారాయణ,కోశాధికారి గ్రంధి సేతు మాధవరావు లను ఎన్నుకోగా కార్యవర్గ సభ్యులుగా, కోన వెంకట నాగేశ్వరరావు,యక్కల శ్రీమన్నారాయణ,వెల్లంపల్లి సత్యనారాయణమూర్తి, వక్కలగడ్డ రామ్మోహన్రావు, మాడిశెట్టి గౌరేశ్వరరావు,గుర్రం భాస్కర వెంకట మదార్, తాళ్లూరి వెంకటేశ్వరరావు, సాయి రమేష్,గొల్ల కాశీ విశ్వనాథం,పెండేల చంద్రశేఖర రావు,దేసు వెంకట శ్రీనివాసరావు,కొల్లిపర రాధాకృష్ణమూర్తి,తల్లం మారుతీ ప్రసాద్,దర్శి వెంకట సురేష్,మాటూరు సతీష్ బాబు,గుర్రం సాంబశివరావు లను కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకోవటం జరిగిందని శ్రీ వాసవి సేవా సమితి పాలకవర్గం నాయకులు తెలియజేసారు.



## రథసప్తమి సందర్భంగా శ్రీనివాసునికి గ్రామోత్సవం

**తెనాలి మున్సిపాలిటీ జనవరి25(ప్రభాతవార్త):** పట్టణంలోని వైకుంఠపురంలో వేంచేసిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం నందు రథసప్తమి సందర్భంగా ఆదివారం శ్రీ స్వామి అమ్మవార్లను సూర్యప్రభ వాహనంపై గ్రామోత్సవం నిర్వహించినట్టు దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి మంతెన అనుపమ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామోత్సవం పట్టణ పురవీధుల గుండా సాగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకుని కానుకలు సమర్పించి, తీర్థప్రసాదాలు స్వీకరించారు.



26-1Pg5ex H 9_26-1Pg5ex H.qxd 25/Jan/26 10:21 PM Page 1



# జలసంరక్షణలో 'అనంత' మార్గదర్శకం



## మన్‌కిబాత్‌లో అనంతపురం ప్రజలను అభినందించిన ప్రధాని మోడీ

## ప్రకృతి పరిరక్షణలో ఆ జిల్లా రోల్ మోడల్ - సంస్కృతి, సంప్రదాయాలను మలేసియాలోని భారతీయులు పరిరక్షిస్తున్నారని వ్యాఖ్య

**న్యూఢిల్లీ, జనవరి 25:** జలవనరులను పునరుద్ధరించడానికి కృషి చేస్తున్న అనంతపురం ప్రజలు అభినందనీయులని ప్రధానమంత్రి నరేంద్రమోడీ వ్యాఖ్యానించారు. జలసంరక్షణలో మార్గదర్శకులుగా, ప్రకృతి పరిరక్షణలో రోల్ మోడల్‌గా నిలిచారని కొనియాడారు. ఆదివారం 130వ మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ మాట్లాడుతూ, "ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం లో ప్రజా భాగస్వామ్య ప్రయత్నమే ఒకటి కనిపించింది. అనంతపురం జిల్లా తీవ్ర కరువుతో అల్లాడుతున్న ప్రాంతం. ఇక్కడి నేల ఎర్రగా, ఇసుకతో కూడి ఉంటుంది, అందుకే ప్రజలు నీటి కొరతను ఎదుర్కొంటున్నారు. ఇక్కడి చాలా ప్రాంతాలలో చాలా కాలం పాటు వర్షాలు కురవవు. ప్రజలు కొన్నిసార్లు అనంతపురం జిల్లాను ఎడారి కరువుతో కూడా పోలుస్తారు. ఈ సమస్యను పరిష్కరించ డానికి, స్థానికులు చెరువులను శుభ్రం చేయాలని సంకల్పించారు. ఆ తర్వాత, ప్రభుత్వ యంత్రాంగం మద్దతుతో 'అనంత నీరు సంరక్షణ ప్రాజెక్ట్' ప్రారంభించబడింది. ఈ ప్రయత్నం కింద, 10కి పైగా చెరువులకు పునరుజ్జీవం పోశారు. ఇప్పుడు ఈ చెరువులు నీటితో నిండుతున్నాయి. అదే సమయంలో, 7వేలకు పైగా మొక్కలు నాటారు. అంటే, నీటి సంరక్షణతో పాటు అనంతపురంలో పచ్చదనం కూడా పెరిగింది. ఇప్పుడు పిల్లలు కూడా ఇక్కడ ఈత కొట్టి ఆనందించగలుగు తున్నారు. ఒక విధంగా, ఇక్కడి మొత్తం పర్యావరణ వ్యవస్థకు పునరుజ్జీవం లభించింది" అంటూ అనంతపురం జిల్లా ప్రజలను అభినందించారు. జలసంరక్షణకు కృషి చేయడాన్ని ప్రజలు కర్తవ్యంగా భావించారని ప్రధాని మోడీ దేశ ప్రజలకు వివరించారు. అనంతపురం జిల్లా ప్రజల స్ఫూర్తి ప్రశంస నీయమైనదని పేర్కొన్నారు. సంస్కృతి, సంప్ర దాయాలను పరిరక్షించడంలో మలేసియాలో భారతీయ కృషి అభినందనీయమని, మలేసియా పర్యటనలో తాను స్వయంగా పరిశీలించానని ప్రధాని వివరించారు. తమిళం, తెలుగు, పంజాబీ, ఇతర భాషలను బోధించడం నుండి వారసత్వ నడకలను నిర్వహించడం వరకు, అలాగే వస్త్రాలతోపాటు పశ్చిమబెంగాల్ సంగీతాన్ని ప్రదర్శించడం వంటి అద్భుతాలను మలేసియాలోని భారతీయ సమాజం చేస్తున్నదని పేర్కొన్నారు. ఇక జనవరి 26న, మనం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని ప్రధాని మోడీ తెలిపారు. మన రాజ్యాంగం ఈ రోజున అమల్లోకి వచ్చింది. జనవరి 26 మన రాజ్యాంగ వ్యవస్థాపకులకు నివాళి అర్పించే అవకాశాన్ని అందిస్తుందని ప్రధాని పేర్కొన్నారు. అలాగే, జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ముఖ్యమైన పండుగలా జరుపుకోవాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. ఓటర్లు ప్రజాస్వామ్యానికి ఆత్మ అని, ఒక యువకుడు మొదటిసారి ఓటరుగా మారినప్పుడల్లా, మొత్తం పొరుగు ప్రాంతం, గ్రామం, నగరం వారిని అభినందించడానికి స్వీట్లు పంచి అభినందించాలన్నారు.

ఇది ఓటు వేయడం గురించి అవగాహన పెంచుతుంది.

మీకు 18 ఏళ్లు నిండితే, వెంటనే మీరు ఓటరుగా నమోదు చేసుకోండి అని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు.



## బంగ్లాదేశ్‌లో మరో హిందూ

# యువకుడి సజీవ దహనం

### పథకం ప్రకారమే హత్య చేశారు: మృతుడి కుటుంబం ఆరోపణ

**ఢాకా, జనవరి 25: బంగ్లాదేశ్‌లో మైనార్టీలు,** ముఖ్యంగా హిందువుల హత్యాకాండలు ఆగడం లేదు. తాజాగా మరో యువకుడు దారుణ హత్యకు గురయ్యాడు. గ్యారేజ్‌లో నిద్రపోతున్న యువకుడిని సజీవ దహనం చేశారు. ఈ ఘటన బంగ్లాదేశ్ రాజధాని ఢాకాకు 50 కి.మీ. దూరంలో నార్సింగ్ది ప్రాంతంలో శుక్రవారం రాత్రి చోటుచేసుకుంది. తాజా ఘటనతో బంగ్లాదేశ్‌లో మైనారిటీల భద్రతపై ఆందోళనలు అధికమయ్యాయి. వివరాలిలా ఉన్నాయి. కుమిల్లా జిల్లా లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన ఖోకాన్ చంద్రభౌమిక్ కుమారుడు చంచల్‌చంద్ర భౌమిక్ (23) నార్సింగ్ది పట్టణంలోని ఖానాబరీ మసీదు మార్కెట్ ప్రాంతంలోని గ్యారేజ్‌లో పని చేస్తున్నాడు. శుక్రవారం రాత్రి తన పని ముగించుకున్న భౌమిక్.. అలసిపోయి గ్యారేజ్ లోపలే నిద్రపోయాడు. ఇంతలో అల్లరి మూక షట్టర్ మూసివేసి పెట్రోల్‌పోసి నిప్పు అంటించింది. దీంతో నిద్రపోతున్న చంచల్ భౌమిక్ మంటల్లో కాలిబూడిదయ్యాడు. అతడు చనిపోయాడని ధ్రువీకరించుకున్న తర్వాతే దుండగులు పారిపోయినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. చంచల్ భౌమిక్ తండ్రి కొన్నేళ్ల కిందటే చనిపోగా.. తల్లి, ఇద్దరు సోదరులు ఉన్నారు. అతడి సంపాదనపైనే ఆ కుటుంబం ఆధారపడి జీవిస్తోంది. గ్యారేజీలో గత ఆరేళ్లుగా అతడు పని చేస్తున్నాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. గ్యారేజ్ సమీపంలోని సిసిటివి ఫుటేజ్‌లను స్వాధీనం చేసుకున్నారు. కుట్రదారులను గుర్తించి, అరెస్టు చేయడానికి గాలింపు కొనసాగుతున్నది. వివిధ బృందాలను ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. పక్కా పథకం ప్రకారమే దుండుగులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు బాధిత కుటుంబం, గ్యారేజ్ యజమాని ఆరోపిస్తున్నారు. గతేడాది డిసెంబరులో దీపుచంద్రదాస్, ఖోకొన్ దాస్ అనే వ్యక్తులను కూడా అల్లరిమూక ఈ విధంగా హత్య చేసిన విషయం తెలిసిందే. గత వారం రాజ్‌బరి జిల్లాలలో బంకులో పెట్రోల్ పోయించుకుని డబ్బులు అడిగినందుకు హిందూ యుకుడిని కారుతో తొక్కి చంపి పారిపోయారు. బంగ్లాదేశ్ జనాభాలో దాదాపు 8 శాతంగా ఉన్న హిందువులు.. ప్రస్తుతం భయం భయంగా బతుకుతున్నారు.

# హెచ్-1బి దరఖాస్తుదారులకు షాక్..

## స్టాంపింగ్ ఇంటర్వ్యూలు 2027లోకి మార్పు!



**వాషింగ్టన్, జనవరి 25:** భారతీయ వృత్తి నిపుణులకు అమెరికా ప్రయాణాల్లో మరింత జాప్యం చోటుచేసుకోనుంది. హెచ్-1బి వీసాల స్టాంపింగ్ ఇంటర్వ్యూల అపాయింట్‌మెంట్లు 2027లోకి మారాయి. కొత్త ఇంటర్వ్యూల స్లాట్లకు కొరత ఏర్పడటంతో ఈ పరిస్థితి నెలకొంది. దీంతో వేలాది మంది వృత్తి నిపుణులు భారత్‌లోనే చిక్కుకుపోయే పరిస్థితి నెలకొంది. మరికొందరి ఉద్యోగాలు ప్రమాదంలో పడే పరిస్థితి తలెత్తింది. భారత్‌లోని అమెరికా కాన్సులేట్లలో బ్యాక్‌లాగ్‌లు భారీగా పెరిగిపోయాయి. ఫలితంగా వీసా స్టాంపింగ్ ఇంటర్వ్యూలు 2027లోకి మారాయి. వాస్తవానికి డిసెంబరు 2025లో వీటిలో తొలిసారి జాప్యం చోటుచేసుకుంది. నాడు ఇంటర్వ్యూలను 2026 మార్చికి మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత ఆ తేదీలు అక్టోబరుకు.. ఇప్పుడు 2027కు మారినట్లు మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. ఢిల్లీ, ముంబై, చెన్నై, హైదరాబాద్, కోల్‌కతా కేంద్రాల్లో కొత్త ఇంటర్వ్యూ స్లాట్లు లేవు. దీంతో ప్రస్తుతం ఉన్న అపాయింట్‌మెంట్లను అధికారులు 18 నెలలు తర్వాతకు మార్చాల్సి వచ్చింది. ఫలితంగా 2027 సంవత్సరం మధ్యలోకి అవి చేరాయి. దీంతో ఇమిగ్రేషన్ నిపుణులు ప్రస్తుతం అమెరికాలో ఉన్న వృత్తి నిపుణులు వీసా స్టాంపింగ్ కోసం తిరిగి భారత్‌కు వెల్లవద్దని సూచిస్తున్నారు. హ్యూస్టన్‌కు చెందిన ఇమిగ్రేషన్ సంస్థ భాగస్వామి ఎమిలీ న్యూమన్ మాట్లాడుతూ.. తాము గత 50 రోజుల్లో భారత్ కోసం కొత్త వీసా ఇంటర్వ్యూల స్లాట్లు ఉన్నట్లు చూడలేదన్నారు. అదే సమయంలో అమెరికాలో ఉన్న వృత్తి నిపుణులు కూడా భారత్‌లో స్టాంపింగ్ ఇంటర్వ్యూ అపాయింట్‌మెంట్ల కోసం ప్రయత్నించడం లేదని చెప్పారు. 2027 వరకు ఎటువంటి రెగ్యులర్ అపాయింట్‌మెంట్లు లేవని 'అమెరికన్ బజార్' వెల్లడించింది. ఇప్పటికే స్టాంపింగ్ కోసం భారత్‌కు వచ్చిన వారికి కూడా ఇంటర్వ్యూలు రద్దయినట్లు తెలిపింది. జనవరి, ఫిబ్రవరి అపాయింట్‌మెంట్లు ఉన్న వారికి కూడా.. వాటిలో మార్పులు చేసి యేడాది తర్వాత డేట్లను కేటాయిస్తూ ఈ మెయిల్స్ వచ్చాయి. ఇప్పటికే వీసా స్టాంపింగ్ కోసం భారత్‌కు చేరుకొన్న వేలాది మంది వృత్తి నిపుణులు తిరిగి అమెరికా వెళ్లలేక ఇక్కడే చిక్కుకుపోయారు. వీరిలో కొందరి భార్యాపిల్లలు అమెరికాలో ఉండగా..

తల్లిదండ్రులు భారత్‌లో ఉండిపోవాల్సిన పరిస్థితి నెలకొంది. ఎంప్లాయిమెంట్ కాంట్రాక్టులు, హౌసింగ్ అగ్రిమెంట్లలో సమస్యలు తలెత్తుతున్నాయి. వీసా గడువు ముగిసిన చాలామంది ఉద్యోగులకు.. వారి సంస్థల యజమానులు పొడిగింపులను కూడా ఇవ్వడం లేదు. దీనికి తోడు లక్ష డాలర్ల ఫీజు ఉండటంతో కొత్త హెచ్-1బి వీసాల కోసం కంపెనీలు దరఖాస్తులు చేయడంలేదు. మరోవైపు ఈ సమస్యను మరింత జటిలం చేసేలా అమెరికా విదేశాంగ శాఖ కొన్నాళ్ల క్రితం కీలక నిర్ణయం తీసుకుంది. దీని ప్రకారం భారతీయులు మరో దేశంలోని అమెరికా కాన్సులేట్లలో వీసా స్టాంపింగ్ చేయించుకునే అవకాశాన్ని నిలిపివేసింది.

దీంతో భారతీయ కాన్సులేట్లలో అపాయింట్‌మెంట్లకు డిమాండ్ ఒక్కసారిగా పెరిగిపోయింది.

## వాయుకాలుష్యంతో కోట్లాదిమందిపై భారం

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ



**న్యూఢిల్లీ, జనవరి 25:** వాయు కాలుష్యం సమస్య కారణంగా ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా చిన్నారులు, వయోవృద్ధుల పరిస్థితి దారుణంగా ఉందని చెప్పారు. ఈ సంక్షోభాన్ని విస్మరించకూడదని, మార్పు దిశగా మొదటి అడుగు మన గళాన్ని వినిపించడమేనని తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ఓ పోస్టు పెట్టారు 'వాయు కాలుష్యం కారణంగా ఆరోగ్యం, ఆర్థిక రూపంలో ప్రజలు భారీ మూల్యం చెల్లించుకుంటున్నారు. కోట్లాది మంది సామాన్య పౌరులు రోజూ ఈ భారాన్ని మోస్తున్నారు. ప్రజల జీవనోపాధి దెబ్బతింటోంది. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, రోజువారీ కూలీలపై తీవ్ర ప్రభావం పడుతోంది' అని రాహుల్‌గాంధీ పేర్కొన్నారు. వాయు కాలుష్యం ఎలా ప్రభావితం చేసిందో ప్రజలు తమ అనుభవాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజల గొంతుకను వినిపించడం తన కర్తవ్యమని చెప్పారు. ఢిల్లీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వాయు కాలుష్యంపై సుప్రీంకోర్టు ఇటీవల తీవ్రంగా స్పందించిన విషయం తెలిసిందే. దేశ రాజధానికి ఊపిరి పోయడానికి తక్షణమే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. ఇందులో భాగంగా కేంద్రంతోపాటు ఢిల్లీ ప్రభుత్వానికి స్పష్టమైన గడువు విధించింది. వాయు నాణ్యత నిర్వహణ కమిషన్ సూచించిన సిఫార్సులను ఎలా అమలు చేస్తారో చెబుతూ.. రాబోయే 4 వారాల్లో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది.

## దేశభవిష్యత్తు రూపకల్పనలో కీలకం ఓటుహక్కు.. ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ,జనవరి 25:** ప్రజాస్వామ్య ప్రక్రియల్లో యువత భాగం కావాలని ప్రధాని నరేంద్ర మోడీ పిలుపునిచ్చారు. ఓటు హక్కును వినియోగించుకోవడం కేవలం దేశ ప్రజల హక్కు మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును రూపొందించడంలో మనకు ఉన్న బాధ్యత అని అన్నారు. ఓటు వేయడం రాజ్యాంగం మనకు ఇచ్చిన గొప్ప హక్కు అని చెప్పారు. ఓటు ద్వారానే దేశ భవిష్యత్తుకు దారి ఏర్పడుతుందని ప్రధాని అన్నారు. దేశ అభివృద్ధి ప్రయాణంలో కీలకపాత్ర పోషించే భాగ్యవిధాతలు ఓటర్లేనని చెప్పారు. మన దేశ విధిని మార్చగలిగే శక్తి ప్రజలు వేసే ఓట్లకు ఉంటుందని తెలిపారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా మై భారత్ వాలంటీర్లకు మోడీ లేఖలు రాసారు. ప్రజాస్వామ్య ప్రక్రియలను బలోపేతం చేయడానికి భారత ఎన్నికల కమిషన్ చేస్తున్న కృషిని ప్రధాని అభినందించారు. దేశంలో ఎన్నికలను ఈసీ నిబద్ధతతో నిర్వహిస్తోందని చెప్పారు. ఏదైనా రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినప్పుడు ఇతర ప్రాంతాలకు వెళ్లి స్థిరపడిన ఎందరో తమ గ్రామాలకు వెళ్లి ఓటు హక్కు వినియోగించుకుంటుంటారని మోదీ పేర్కొన్నారు. హిమాలయాలలో, అండమాన్ దీవుల్లో, దట్టమైన అడవుల్లో ఉన్నా ఎన్నికల సమయానికి తమ స్వస్థలాలకు చేరుకుంటారని చెప్పారు. ఈ చర్యలు ప్రజాస్వామ్య విలువల పట్ల వారికున్న బాధ్యతను తెలియజేస్తాయని అన్నారు. రాబోయే తరాలు కూడా ఇదే నిబద్ధతతో ఉండాలని హితవు పలికారు.

## జీవనశైలి మార్పులతో గుండెపోటు ముప్పు!

**న్యూఢిల్లీ, జనవరి 25:** దేశ ప్రజల్లో అత్యధిక శాతం మందిలో రక్తంలో చెడు కొలెస్టరాల్ అధికంగా ఉండటంతో గుండె జబ్బులు పెరుగుతున్నాయి. విదేశీయులతో పోలిస్తే పదేండ్ల ముందుగానే వారు గుండె జబ్బుల బారిన పడుతున్నారు. భారతీయుల్లో అధిక చెడు కొలెస్టరాల్ ఎందుకు ఉంటుందనే విషయాన్ని జన్యు శాస్త్రం కొంతవరకు వివరిస్తున్నాయని నిపుణులు తెలిపారు. బాడీ మేకప్, కొవ్వులు, చక్కెరలను కణాలు ఉపయోగించుకునే తీరు, వారసత్వ లక్షణాలు భారతీయులకు త్వరగా గుండె జబ్బులు రావడానికి అనుకూలంగా మారుతున్నాయన్నారు. ఇది కేవలం ఆహారం, జన్యువులకు సంబంధించిన విషయం కాదని, జన్యుపరమైన ఈ ధోరణి వల్ల చాలా మంది భారతీయులకు పాశ్చాత్య దేశాల్లోని వారి కన్నా పదేండ్ల ముందుగానే గుండె సమస్యలు వస్తాయని చెప్పారు. చెడు కొలెస్టరాల్ కేవలం జన్యువుల నుంచి మాత్రమే రాదు, జీవన శైలి వల్ల కూడా వస్తుందన్నారు. అనారోగ్యకరమైన ఆహారం, జంక్ ఫుడ్, చక్కెర ఎక్కువగా ఉండే స్నాక్స్, ఫ్యాటీ మీల్స్ తినడం, రోజూ తగినంత వ్యాయామం చేయకపోవడం, ఒత్తిళ్లు, బరువు పెరగడం వంటివి కూడా ప్రభావం చూపుతాయని తెలిపారు. వీటివల్ల చెడు కొలెస్టరాల్ (ఎల్‌డీఎల్) పెరగడం మాత్రమే కాకుండా మంచి కొలెస్టరాల్ (హెచ్‌డీఎల్) తగ్గుతుంది. ఎల్‌డీఎల్ పెరిగి, హెచ్‌డీఎల్ తగ్గితే, గుండె జబ్బుల ముప్పు పెరుగుతుంది. అందుకే 30 ఏండ్లు పైబడినవారు, తమ వంశంలో గుండె జబ్బుల చరిత్ర ఉన్నవారు తరచూ వైద్య పరీక్షలు చేయించుకోవాలి. చెడు కొలెస్టరాల్‌ను తగ్గించుకోవాలనుకొనే వారు పండ్లు, కూరగాయలు, పప్పులు, లీన్ ప్రొటీన్స్ తినాలి. రోజూ కనీసం 30 నిమిషాలపాటు నడవాలి. ప్రాసెస్ చేసిన ఆహారం, చక్కెర ఎక్కువగా ఉండే పానీయాలను తీసుకోవడం తగ్గించాలి. ఒత్తిడిని మేనేజ్ చేసుకోవాలి, బరువును నియంత్రించుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు.

# ఆర్జేడి వర్కింగ్‌ప్రెసిడెంట్‌గా తేజస్వియాదవ్

## సోదరుడి నియామకంపై సోదరి రోహిణి సెటైర్లు



**పాట్నా,జనవరి 25:** బీహార్‌కు చెందిన రాజకీయ పార్టీ ఆర్జేడీ (రాష్ట్రీయ జనతా దళ్) జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా లాలూ ప్రసాద్ యాదవ్ తనయుడు తేజస్వి యాదవ్ నియమితులయ్యారుఈ పార్టీ జాతీయ కార్యనిర్వాహక కమిటీ ఆమోదం తెలిపింది. బీహార్ రాజధాని పాట్నాలోని ఒక హోటల్‌లో ఆదివారం జరిగిన సమావేశానికి పార్టీ అధినేత, బీహార్ మాజీ సీఎం లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన సతీమణి, మాజీ సీఎం రబ్రీదేవి, తేజస్వి యాదవ్, మిసా భారతి సహా కీలక నేతలు హాజరయ్యారు. ఈ సమావేశంలోనే తేజస్విని జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నట్లు కమిటీ ప్రకటించింది. పార్టీలో నాయకత్వ మార్పు అవసరమని, అలాగే యువతకు అవకాశం ఇవ్వాలని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. పార్టీ అధినేత లాలూ కొన్నేళ్లుగా వృద్ధాప్యం, అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. దీంతో పార్టీ నిర్వహణ కష్టమైపోతోంది. అందుకే కొత్త నాయకుడిగా తేజస్వి యాదవ్‌ను ఎన్నుకున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం జరుగుతున్న జాతీయ కార్యవర్గ సమావేశంలో పార్టీకి సంబంధించి మరికొన్ని నిర్ణయాలు తీసుకోనున్నారు. పార్టీ భవిష్యత్ వ్యూహాలు, నిర్మాణాత్మక మార్పులు, నిర్వహణ లోపాలు సరిదిద్దడం, పార్టీ కమిటీల పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలపై కూడా ఈ సమావేశంలో నిర్ణయం తీసుకోబోతున్నారు. వచ్చే తరాల్ని ఆకట్టుకునేలా పార్టీని సమూలంగా మార్చాలని తేజస్వి భావిస్తున్నట్లు తెలుస్తోంది. తేజస్వి నియామకంపై లాలూ కుమార్తె రోహిణి ఆచార్య తేజస్విపై పరోక్ష విమర్శలుచేసారు. అణగారిన వర్గాల అభివృద్ధికి ఏర్పాటుచేసినపార్టీని కొందరు నాశనంచేయాలని చూస్తున్నారని అన్నారు.

## సంక్షిప్తంగా..

### తాడు లేకుండానే 101 అంతస్తుల భవనం ఎక్కిన రాక్‌క్లైంబర్



**తైపీ, జనవరి 25:** తైవాన్‌లోని అత్యంత ఎత్తయిన భవనం తైపీ 101ను రాక్ క్లైంబర్ అలెక్స్ హోన్నోల్డ్ అత్యంత సునాయాసంగా అధిరోంచాడు. ఈ సాహసాన్ని వేలాది మంది వీధుల్లో నిలబడి వీక్షించారు. 508 మీటర్ల ఎత్తున్న ఈ భవనాన్ని ఎక్కేందుకు అతడు ఎటువంటి తాడు లేదా.. ఇతర పరికరాలను ఉపయోగించలేదు కేవలం ఒట్టి చేతులతో ఈ సాహసం చేయడం గమనార్హం. మొత్తం 1,667 అడుగుల ఎత్తుకు చేరుకొనేందుకు అతడికి 90 నిమిషాల సమయం పట్టింది. ఆ భవనంలో ఎత్తయిన ప్రదేశానికి చేరుకొన్నాక అతడు చేతులు ఊపి ప్రజలకు అభివాదం చేశాడు. గతంలో హోన్నోల్డ్ యస్మైట్ నేషనల్ పార్క్‌లోని 900 మీటర్ల ఎత్తున్న ఎల్ క్యాప్టన్ అనే భారీ శిలను ఎక్కి పాపులర్ అయ్యాడు. తాజాగా అతడు తైపీ 101 భవనం బయట భాగంలో ఓ ఉన్న ఎల్ ఆకారపు నిర్మాణాలను చేత్తో పట్టుకొని ఎక్కాడు.

### అమెరికా రాయబారితో జైశంకర్ కీలక భేటీ!



**న్యూఢిల్లీ, జనవరి 25:** అమెరికా రాయబారి, ట్రంప్ సన్నిహితుడు సెర్గియా గోర్‌తో భారత విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ నేడు భేటీ అయ్యారు. ఇరుదేశాల మధ్య భద్రత, వాణిజ్యం, సంక్లిష్ట టెక్నాలజీల్లో సహకారం వంటి అంశాలు పురోగతి సాధించేలా చర్చలు జరిగినట్లు ఎస్.జైశంకర్, గోర్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. భారత్ అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కీలక దశలో ఉన్న వేళ ఈ భేటీ జరగడం ప్రాధాన్యం సంతరించుకొంది. మరోవైపు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ గణనీయంగా తగ్గించిన నేపథ్యంలో 25 శాతం టారిఫ్‌లను వెనక్కి తీసుకునే అవకాశం ఉంది. ఈ విషయాన్ని ఆ దేశ ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ కూడా ఇటీవల ధ్రువీకరించారు.

### తమిళనాడులో ఎప్పటికీ హిందీకి చోటు ఉండదు: స్టాలిన్



**చెన్నై,జనవరి 25:** తమిళనాడులో హిందీకి అప్పుడూ, ఇప్పుడూ, ఎప్పటికీ చోటు లేదని డీఎంకే అధినేత, సీఎం ఎం.కె. స్టాలిన్ స్పష్టం చేశారు. ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా భాషా అమరవీరుల దినోత్సవం సందర్భంగా గతంలో హిందీ వ్యతిరేక ఉద్యమంలో ప్రాణత్యాగం చేసిన వారిని ఆయన స్మరించుకున్నారు. హిందీని బలవంతంగా రుద్దడాన్ని తమ రాష్ట్రం ఎప్పటికీ వ్యతిరేకిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా స్టాలిన్ చెన్నైలోని భాషా అమరవీరులు తల ముత్తు, నటరాజన్ స్మారకం వద్ద నివాళుల ర్పించారు. అనంతరం సీఎండీఏ భవనంలో వారి విగ్రహాలను ఆవిష్క రించారు. "తమిళ భాషను ప్రాణంలా ప్రేమించే రాష్ట్రం, హిందీ రుద్దడాన్ని ఐక్యంగా ఎదుర్కొంది. ప్రతిసారీ అదే తీవ్రతతో నిరసన తెలిపింది" అని స్టాలిన్ సోషల్ మీడియాలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీ వ్యతిరేక ఉద్యమ చరిత్ర, డీఎంకే నేతలు సీఎన్ అన్నాదురై, ఎం. కరుణానిధి పాత్రను వివరిస్తూ ఒక వీడియోను కూడా పంచుకున్నారు.

## భార్యకు చికిత్సకోసం రిక్షాపైనే 600 కిమీ.. ప్రయాణం



**సంబల్‌పూర్,జనవరి 25:** అంబులెన్స్‌కోసం సొమ్ములులేని దీనావస్థలో ఒక నిరుపేద 600 కిలోమీటర్లు రిక్షా తొక్కడానికి సిద్ధపడ్డాడు ఓ 70 ఏళ్ల వృద్ధుడు. 300 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్లి అదే విధంగా ఇంటికి తిరుగు ప్రయాణం అయ్యాడు. ఈ ఎముకలు కొరికే చలి, రోడ్డు ప్రమాదం జరిగినా ఆగిపోలేదు. ఒరిస్సాలో జరిగిన ఘటన హృదయాలను కలచివేస్తోంది. సంబల్‌పూర్‌లోని మోడిపాడ ప్రాంతానికి చెందిన బాబు లోహర్ రిక్షా తొక్కుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. 2025 నవంబర్‌లో అతడి భార్య జ్యోతి పెరాలటిక్ స్ట్రోక్ (మెదడుకు రక్త ప్రసరణలో అంతరాయం ఏర్పడి మెదడు కణాలు చనిపోవడానికి దారితీసే పరిస్థితి) వచ్చింది. దీంతో స్థానిక వైద్యులు కటక్‌లో ఉన్న ఎస్‌సీబీ ప్రభుత్వ మెడికల్ కాలేజీకి సిఫార్సు చేశారు. ఇందుకోసం అంబులెన్స్‌లో లేదా ఇతర వాహనంలో తన భార్యను ఆసుపత్రికి తీసుకెళ్లడానికి బాబు లోహర్ వద్ద డబ్బులు లేవు. దీంతో తన రిక్షాలోనే భార్యను ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించుకున్నాడు. బాబు లోహర్ రిక్షాపై కొన్ని పాత మెత్తలు వేసి తన భార్యను వాటిపై కూర్చోబెట్టాడు. అనంతరం దేవుడి నామాన్ని జపిస్తూ రిక్షా తొక్కినట్లు తెలిపాడు. "నాకు జీవితంలో కేవలం రెండు ప్రేమలు మాత్రమే ఉన్నాయి. ఒకటి నేను ఇంటికి తిరిగి తీసుకెళ్తున్న నా భార్య. మరొకటి నా రిక్షా. ఈ రెండింటిలో ఏది లేకున్నా నేను ఉండలేనని చెప్పాడు. రోజుకు దాదాపు 30 కిలోమీటర్ల చొప్పున రిక్షా తొక్కాడు బాబు లోహర్. పగలు ప్రయాణిస్తూ, రాత్రిపూట రోడ్డు పక్కన ఉన్న దుకాణాల దగ్గర ఆగుతూ.. తొమ్మిది రోజుల తర్వాత కటక్ ఆసుపత్రికి చేరుకున్నాడు. రెండు నెలల సుదీర్ఘ చికిత్స తర్వాత లోహర్ ఈనెల 19న మోడిపాడలోని తన ఇంటికి తిరిగి ప్రయాణం ప్రారంభించాడు. ఈ క్రమంలో కటక్ జిల్లాలోని టంగి పోలీస్ స్టేషన్ పరిధిలోని చౌద్వార్ సమీపంలో ఈ దంపతులు ఒక చిన్న ప్రమాదానికి గురయ్యారు. ఓ వాహనం ఓవర్‌టేక్ చేస్తున్నప్పుడు రిక్షాను రాసుకుంటూ వెళ్ళింది. దాంతో జ్యోతి రోడ్డుపై పడి తలకు గాయమైంది. లోహర్‌కు ఎలాంటి గాయం కాలేదు. అనంతరం జ్యోతికి స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో చికిత్స అందించాడు. రాత్రి బస చేసి 20వ తేదీ ఉదయం సంబల్‌పూర్‌కు తమ ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించారు.

# స్వతంత్రంగానే పోటీ చేస్తాం

## రాజీపడే ప్రసక్తి లేదు: టివికె చీఫ్ విజయ్



**మహాబలిపురం, జనవరి 25:** తమిళనాడులో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు కేవలం పోటీగా కాకుండా అత్యంత కీలకమైన ప్రజాస్వామ్య యుద్ధంగా అభివర్ణించారు టీవీకే విజయ్. ఒత్తిళ్లకు తలొగ్గేది లేదని, దేనికీ రాజీపడే ప్రసక్తే లేదని పేర్కొన్నారు. అన్నాడీఎంకే ప్రత్యక్షంగా, డీఎంకే పరోక్షంగా బిజెపికి సరెండర్ అయ్యాయని విమర్శించారు. తమిళనాడులో అవినీతి అంతానికి సమయం ఆసన్నమైందని చెప్పారు. డిఎంకె ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ఆదివారం మహాబలిపురంలో నిర్వహించిన సభలో విజయ్ మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ఇప్పుడు జరగబోయయేది కేవలం ఎన్నిక కాదు. ఒక ప్రజాస్వామ్య యుద్ధం. దీనికి నాయకత్వం వహించబోయే సేనాపతులు మీరే. ప్రస్తుతం అధికారంలో ఉన్న దుష్టశక్తిని, గతంలో రాష్ట్రాన్ని పాలించిన అవినీతి శక్తిని ఎదుర్కొనే ధైర్యం, దృఢ సంకల్పం కేవలం టీవీకేకు మాత్రమే ఉంది. ఏ దుష్ట లేదా అవినీతి శక్తులు రెండూ తమిళనాడును పాలించకూడదు. అలాంటి పార్టీలను నిజంగా ధైర్యంగా వ్యతిరేకించే ధైర్యం, ధృఢ సంకల్పం కేవలం మాకు మాత్రమే ఉంది. ప్రజలను రక్షించడానికి, హాని తలపెట్టే వారి నుంచి ఈ నేలను కాపాడానికి మేం ఇక్కడ ఉన్నాం. రాజకీయ నిజాయితీకి కట్టుబడి ఉంటాం. మేం ఎవరి కోసమో లేదా దేనికోసమో ఎప్పటికీ రాజీ పడం అని విజయ్ అన్నారు. ఎన్నికలు, పొత్తుల గురించి చాలా అంచనాలు వేస్తున్నారని, తనని కూడా తక్కువ చేసి మాట్లాడతున్నారని విజయ్ తెలిపారు. మా కోసం ఎవరూ నిలబడరని చెబుతున్నారు.

### కెనడాలో భారత సంతతి వ్యక్తి హత్య



బర్నబే(కెనడా), జనవరి 25: కెనడాలో భారత సంతతికి చెందిన ఓ వ్యక్తి దారుణ హత్య కు గురయ్యాడు. దిల్ రాజ్ సింగ్ గిల్ అనే 28 ఏళ్ల వ్యక్తిని గుర్తుతెలియని దుండుగులు హతమార్చారు. ఈ ఘటన బ్రిటిష్ కొలంబియాలోని బర్నబే వద్ద చోటుచేసుకుంది. వాంకోవర్ వాసి అయిన దిల్‌రాజ్ హత్యకు గ్యాంగ్ వార్ కారణమై ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ నెల 22న3700 కెనడా వ్తే లో కాల్పులు జరిగినట్లు పోలీసులకు సమాచారం అందింది. వారు అక్కడికి చేరుకునేసరికి అక్కడ ఓ వ్యక్తి రక్తపు మడుగులో పడి ఉన్నాడు. అతడిని కాపాడేందుకు పోలీ సులు యత్నించినా ఫలితం లేకుండాపోయింది. ఆ తర్వా త బక్స్‌టోన్ వీధిలో ఓ వాహనం తగలబడటాన్ని అధికారులు గుర్తించారు. ఈ రెండు ఘటనల మధ్య సంబంధం ఉండి ఉండొచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

# దూరవిద్య పరీక్షల్లో అబ్జర్వర్‌లదే కీలక బాధ్యత..!

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జనవరి25, ప్రభాతవార్త:** ఏఎన్‌యు దూరవిద్య పరీక్షా కేంద్రాలలో అబ్జర్వర్‌లకు కోఆర్డినేటర్ సింహస్వప్నంగా మారినట్లు తెలుస్తోంది. ఆకస్మికంగ పరీక్షా కేంద్రాల తనిఖీలు, కోఆర్డినేటర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన వార్‌రూం సేవలు, నిరంతర పర్యవేక్షణలు సత్ఫలితాలిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా పరీక్షా కేంద్రాలలో అబ్జర్వర్‌ల విధులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు రాండమ్‌గా వీడియో కాల్ చేసి వారి లొకేషన్ చెక్ చేయడం ద్వారా అబ్జర్వర్‌ల పనితీరును మెరుగుపరుస్తున్నారు. ముఖ్యంగా నకిలీ విద్యార్థుల వ్యవహారంలో తగ్గేదేలా అంటూ ఆయన చూపిస్తున్న తెగువ ఒకింత కష్టతరమైనా తప్పనిసరి కావడంతో నకిలీ విద్యార్థి వ్యవహారం లేని పరీక్షలుగా దూరవిద్య పరీక్షలు జరుగనున్నాయనే అభిప్రాయం వ్యక్తమౌతుంది. ఈ పరీక్షల్లో పరిశీలకులదే కీలక బాధ్యత అని పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ మరోకసారి స్పష్టం చేశారు. ఈనెల 20వ తేదీ నుంచి జరుగుతున్న పరీక్షలపై ఆయన మాట్లాడారు. మొత్తం 114 పరీక్షా కేంద్రాలలో అబ్జర్వర్‌లు విధుల నిర్వహణలో ఎంతో సమర్థవంతంగా నిర్వహిస్తున్నారని అభినందించారు. కొన్ని కేంద్రాలలో వచ్చిన చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరిస్తున్నట్లు వివరించారు. అలాగే కొన్ని పరీక్షా కేంద్రాలలో అబ్జర్వర్‌లు అందించిన సమాచారంతో వారి బాధ్యత ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చునని చెప్పారు. ఒ పరీక్షా కేంద్రంలో జరిగిన నిర్లక్ష్య వ్యవహారం, నిబంధనలకు విరుద్ధంగా పరీక్షల నిర్వహణపై తక్షణ చర్యలు వర్సిటీ పరీక్షలపై నమ్మకాన్ని కలిగించేలా ఉన్నాయని చెప్పారు. గూగుల్ ఫారమ్ ద్వారా ఉదయం 9గం. పరీక్ష వివరాలను 10గం.లోపు జీపీఎస్ విధానంలో పంపడం, పరీక్ష రాస్తున్న విద్యార్థుల వివరాలను నోటీస్‌బోర్డులో ఉంచడం, డి.ఫామ్స్ పంపడం, ఇదే విధానం మధ్యాహ్నం 2.గం. పరీక్షకు అమలుచేయడంపై అబ్జర్వర్‌లు కీలకంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. పరీక్షలు ముగిసిన తరువాత పోస్ట్ చేయడం, ప్రశ్నాపత్రాలు బధ్రపరిచే స్ట్రాంగ్ రూంకు సీల్ వేయడం వంటి విధులపై అబ్జర్వర్‌లను ఆయన అభినందించారు. అబ్జర్వర్‌ల పనితీరుకు అద్దంపట్టేలా వారి పనితీరును బట్టి గ్రీన్ జోన్, రెడ్ జోన్ విధానం అమలుచేయడం పలు సంస్కరణలు మార్గం చూపినట్లు తెలుస్తోంది. పరీక్షల ఛీఫ్ సూపరింటెండెంట్‌ల సహకారంతో విద్యార్థులకు సమస్యలు తలెత్తకుండ సజావుగా పరీక్షల నిర్వహణ జరుగుతుందని ఆచార్య రామచంద్రన్ స్పష్టం చేశారు.



# సురక్షితంగా ప్రయాణించండి : ఎస్పీ వకుల్ జిందాల్

**గుంటూరు క్రైమ్, జనవరి25,ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవ వేడుకలకు హాజరయ్యే వాహనదారుల కోసం తుళ్లూరు ట్రాఫిక్ పోలీసుల ట్రాఫిక్ డైవర్షన్ సూచనలు చేశారు. రాష్ట్ర స్థాయి గణతంత్ర దినోత్సవ వేడుకలు నేడు రాయపూడి గ్రామంలో నిర్వహించబడనున్న నేపథ్యంలో, వేడుకలకు హాజరయ్యే వీవీఐపీలు, వీఐపీలు, ఇతర ప్రముఖులు మరియు ప్రజల వాహనాల రాకపోకల సౌలభ్యం కోసం క్రింది ట్రాఫిక్ మార్గాలను కేటాయించడమైనది. రూట్ పాస్ హోల్డర్స్,¬ంతులులోటస్ – కరకట్ట – ఎమ్మెస్సార్ ఆశ్రమం – సీడ్ యాక్సెస్ రోడ్ – ఎమ్మెల్యే క్వార్టర్స్ ఎడమ వైపు మార్గం ద్వారా వేడుకల మైదానానికి చేరుకోవాలి. రూట్ నెం.2 :టీ1, టీ2 పాస్ హోల్డర్స్ మరియు రైతులు ఎమ్మెల్యే క్వార్టర్స్ ముందు నుండి – వెస్ట్ బైపాస్ రోడ్ ద్వారా వేడుకల మైదానానికి చేరుకోవాలి. సాధారణ వాహనాల మార్గాలు :గుంటూరు వైపు నుండి:మురుగన్ హోటల్ సెంటర్ వెస్ట్ బైపాస్ ఎన్8 అండర్‌పాస్ మందడం వెలగపూడి మోదుగులింగాయపాలెం ఎన్4 రోడ్ జంక్షన్ ఎన్4 పార్కింగ్ ప్రదేశం. విజయవాడ వైపు నుండి:ప్రకాశం బ్యారేజ్ ఉండవల్లి పెనుమాక కృష్ణాయపాలెం మందడం వెల¬పూడి మోదుగులింగాయపాలెం ఎన్4 పార్కింగ్ ప్రదేశం. గొల్లపూడి వైపు నుండి:విజయవాడ వెంకటపాలెం ఎన్8 అండర్‌పాస్ మందడం వెలగపూడి మోదుగు లింగాయపాలెంని 4 పార్కింగ్ ప్రదేశం. తుళ్లూరు వైపు నుండి:తుళ్లూరు ఎన్6 వెస్ట్ పార్క్ రోడ్ హైకోర్టు ఎన్4 జంక్షన్ఎన్4 పార్కింగ్ ప్రదేశం. హైకోర్టు లాయర్స్ వాహనాలు ప్రకాశం బ్యారేజ్ ఉండవల్లి పెనుమాక కృష్ణాయపాలెం మందడం వెలగపూడిని 4 పార్కింగ్ ప్రదేశం. ప్రజలు, వాహనదారులు పోలీసుల సూచనలు గమనించి, సహకరించగలరని గుంటూరు జిల్లా పోలీసులు మనవి చేస్తున్నారు. సురక్షితంగా ప్రయాణించండి గణతంత్ర దినోత్సవ వేడుకలను సాఫీగా నిర్వహించేందుకు అందరూ సహకరించండి అని ఎస్పీ కోరారు.

# కడప ఇస్తేమా ప్రార్థనల్లో ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు వెస్ట్, జనవరి 25,ప్రభాతవార్త:** ఇస్లాం శాంతి, సహనం, కరుణ మార్గాలను చూపుతుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. కడప నగర శివారులో జరుగుతున్న అంతర్జాతీయ తబ్లీక్ జమాత్ దీని ఇస్తేమాకు ఆదివారం మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ మౌలానా ముస్తాక్ అహ్మద్, గుంటూరు తూర్పు మైనారిటీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే నసీర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక ప్రార్థనలు చేశారు. 40 ఏళ్ల తర్వాత కడపలో అంతర్జాతీయ ఇస్తేమా నిర్వహణకు కూటమి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుందని తెలిపారు కార్యక్రమానికి విచ్చేసిన లక్షల మందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సదుపాయాలు కల్పించిందన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచే కాకుండా దేశ వ్యాప్తంగా ఇస్తేమాకు మత గురువులు, ఆధ్యాత్మిక ప్రవచనకర్తలు హాజరయ్యారని వెల్లడించారు. వారి ప్రసంగాలు సర్వమానవాళిని సన్మార్గంలో నడిపే విధంగా ఉన్నాయని వివరించారు. ప్రత్యేక ప్రార్థనలకు విచ్చేసిన వారికి కోసం వలంటీర్లను నియమించి, వారికి సేవలందించారని తెలిపారు. అల్లాహ్ చెప్పిన విధంగా ఎదుటి వారికి సాయం చేయాలనే సందేశాన్ని మత గురువులు అందించారని వివరించారు. ఈ సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గ ప్రజలకు మంచి జరగాలని అల్లాహ్ ను ప్రార్థించినట్లు చెప్పారు.



# నిందితులకు పోలీసు మార్క్ కౌన్సెలింగ్

**గుంటూరు క్రైమ్, జనవరి25,ప్రభాతవార్త:** స్వర్ణభారతి నగర్, ఐద్వా నగర్ ప్రాంతాల్లో జరిగిన రెండు హత్యాయత్నం కేసుల్లో నిందితులను అరెస్ట్ చేసిన నల్లపాడు పోలీసులు మార్క్ కౌన్సెలింగ్ నిర్వహించి, మార్చ్ ఫాస్ట్ చేయించారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులకు సంబంధించి సామాజిక ఉద్దేశంతో హత్యాయత్నానికి పాల్పడిన నిందితులను నల్లపాడు పోలీసులు గుర్తించి ఈ నెల24వ తేదీన వేర్వేరు ప్రాంతాల్లో వారిని అరెస్ట్ చేసి, న్యాయ రిమాండ్‌కు పంపించారని పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల17న ఐద్వా నగర్ 4వ లైన్‌లో ఫిర్యాదుదారి ఇంటిపై కర్రలు, ఇనుప రాడ్లు, రాళ్లతో దాడి చేసి ఫిర్యాదుదారు, అతని కుమారులు, బంధువులకు గాయాలు కలిగించిన సంఘటనలో 12 మందిని ప్రధాన నిందితులుగా గుర్తించి, 10 మందిని అరెస్ట్ చేయగా, ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారు. అదే తేదీన స్వర్ణభారతి నగర్ 21వ లైన్‌లో పాత కక్షల నేపథ్యంలో ఫిర్యాదుదారిపై, అతని స్నేహితులపై కర్రలు, ఇనుప రాడ్లతో దాడి చేసిన సంఘటనలో 8 మందిని అరెస్ట్ చేయగా, కొందరు నిందితులు ఇంకా పరారీలో ఉన్నారు. పైన తెలిపిన రెండు కేసుల్లో అరెస్ట్ చేసిన నిందితులకు "పోలీస్ మార్క్ కౌన్సెలింగ్" నిర్వహించడం జరిగింది. అనంతరం శనివారం సాయంత్రం, స్వర్ణభారతి నగర్ మెయిన్ రోడ్లపై మార్చ్ ఫాస్ట్ చేయించడం ద్వారా ప్రజలకు చట్టంపై అవగాహన కల్పించడం, అలాగే నేరప్రవృత్తులకు పాల్పడే వారిలో భయభ్రాంతులు కలిగించే చర్యలు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సౌత్ డీఎస్పీ భానోదయ, నల్లపాడు సీఐ వంశీధర్ మాట్లాడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించేది లేదని, అటువంటి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు శాంతియుతంగా జీవించాలని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని విజ్ఞప్తి చేశారు. గుంటూరు జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉందని, రౌడీ షీటర్లపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, నేరాల నియంత్రణకు కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.



# రోటరీ నేషన్ బిల్డర్ అవార్డుల ప్రదానోత్సవం

**మంగళగిరి, జనవరి 25, ప్రభాతవార్త** మంగళగిరి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ¬నేషన్ బిల్డర్త్ అవార్డుల ప్రదానోత్సవం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ మేరకు ఆదివారం సాయంత్రం మంగళగిరి నగర సమీప లిటిల్ విలేజ్ ఫంక్షన్ హాలులో మంగళగిరి రోటరీ క్లబ్ అధ్యక్షుడు ప్రెగడ రాజశేఖర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. సమాజం, దేశ నిర్మాణానికి విశిష్ట సేవలు అందించిన ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించేందుకుగాను మంగళగిరి రోటరీ క్లబ్ విద్యార్థుల ఫీడ్ బ్యాక్ ఆధారంగా మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న 28మంది ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఎంపికచేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 3150 డిస్ట్రిక్ట్ లెర్నింగ్ ఫెసిలిటేటర్ పీడీజీ తాళ్ల రాజశేఖర్ రెడ్డి, అతిథులుగా బేసిక్ ఎడ్యుకేషన్, లిటరరీ డిస్ట్రిక్ట్ చైర్మన్ రొటేరియన్ బండారు లక్ష్మీనారాయణరావు, అసిస్టెంట్ గవర్నర్ ఈవీ పూర్ణచంద్ లతోపాటు మంగళగిరి రోటరీ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ అనిల్ చక్రవర్తి ఇసునూరు, కార్యదర్శి పారేపల్లి నిరంజన్ గుప్తా, కోశాధికారి కేవీఎస్ ప్రకాశరావు, సర్వీస్ ప్రాజెక్ట్స డైరెక్టర్ చనుమోలు గోపాల్, పాస్ట్ ప్రెసిడెంట్లు గాజుల శ్రీనివాసరావు, త్రిపురమల్లు సతీష్ బాబు, పాస్ట్ సెక్రటరీ అందె మురళీమోహనరావు, రొటేరియన్లు అందె రేవంత్ కుమార్, మాయకుంట క్రాంతికుమార్, రావెల శ్రీనివాసరావు, నూతలపాటి వెంకటేశ్వరరావు, కె.రాజ్ కుమార్, జొన్నాదుల బిక్షారావు, కన్నెగంటి వెంకటేశ్వర్లు, గల్లా అమరేష్, డాక్టర్ నవీన్ కుమార్, అవార్డు గ్రహీతలు, ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. నేషన్ బిల్డర్ అవార్డుకు ఎంపికయిన ఉపాధ్యాయినీఉపాధ్యాయులను శాలువా, పూలదండ, మెమెంట్, సర్టిఫికెట్ లతో సముచిత రీతిన సన్మానించి రొటేరియన్లు తమ అభిమానాన్ని చాటుకున్నారు. అవార్డులు పొందిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు ఎంతో సంతోషం వ్యక్తం చేశారు. వారితోపాటు కుటుంబసభ్యులు ఆ ఆనందంలో పాలు పంచుకున్నారు. నగరాల్లో జరిగే అవార్డుల ప్రదానోత్సవాలకు ఏమాత్రం తీసిపోనిరీతిలో మంగళగిరి రోటరీక్లబ్ ¬నేషన్ బిల్డర్ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించడం విశేషం.




# ఆడ పిల్లలకు అండగా నిలుద్దాం

తాడేపల్లి,జనవరి 25,ప్రభాతవార్త : గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ స్వచ్ఛంద సంస్థ వారి చైల్డ్ ప్రొటెక్షన్ ప్రాజెక్టులో భాగంగా తాడేపల్లి శ్రీకళ్ళం వెంకటరెడ్డి జెడ్పిహెచ్ స్కూల్లో జాతీయ బాలికల దినత్సోవం కార్యక్రమం జరిగింది. కాన్వెంట్ సుపీరియర్ సిస్టర్ మెర్సీ జార్జ్ మాట్లాడుతూ భారతదేశం అంతటా ప్రతి సంవత్సరం జనవరి 24న జాతీయ బాలికా దినోత్సవాన్ని జరుపుకుంటారని ఆడపిల్లల ప్రాముఖ్యత గురించి దీర్ఘకాలిక అవగాహన కల్పించడానికి భారత ప్రభుత్వ మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖ 2008లో దీన్ని ప్రారంభించింది. సిహెచ్ అపర్ణ మహిళా ఎస్సై తాడేపల్లి పట్టణ పోలీసు మాట్లాడుతూ సమాజంలో ఆడపిల్లలపై జరిగే లైంగిక వేధింపుల నుంచి రక్షించబడటానికి సమాజంలో బాలికల మారుతున్న అవసరాలను హైలైట్ చేసే విధంగా ప్రభుత్వం ఎప్పటికప్పుడు చట్టాలు రూపొందిస్తూనే ఉందన్నారు. శీలం నాగార్జున సమాచార హక్కు చట్టం ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ టెక్నాలజీ పెరగటం ఒకింత మంచి పరిణామమే అయినా ఈ మొబైల్ ఫోన్‌లో వస్తున్న చాలా రకాల సోషల్ మీడియా యాప్‌లు ఆడపిల్లలపై ఎక్కువ ప్రభావం చూపిస్తున్నారు. ఫోన్‌లో వస్తున్న తెలియని లింక్స్ ను ఓపెన్ చేయడం వలన సైబర్ మోసాలకు గురవుతున్నారు. ఇన్‌స్టా గ్రామ్, ఫేస్‌బుక్ లాంటి వాటిల్లో పిల్లలు వారి ఫోటోలను అప్‌లోడ్ చేసి డీపీలు పెట్టడం వలన సైబర్ నేరగాళ్ళు వాటిని మార్ఫించ్ చేసి పిల్లలను బెదిరింపు కాల్స్ చేస్తూ వారిని మానసికంగా కృంగదీస్తూ ఉండడంతో పిల్లలు ఆ సమస్య నుండి బయటకు రాలేక అర్థాంతరంగా తనువు చాలిస్తూ తల్లిదండ్రులకు తీరని దు:ఖాన్ని మిగులుస్తున్నారని అలాంటి పరిస్థితులను అర్థం చేసుకొని గుడ్ షెఫర్డ్ సిస్టర్స్ ఇటువంటి అనేక చైత్య కార్యక్రమాలు పాఠశాలలో, గ్రామ, మండల స్థాయిలో ఏర్పాటు చేసి ఆడపిల్లలకు అండగా ఉంటున్నామన్నారు. కార్యక్రమంలో గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిబ్బంది అత్తోట పోతురాజు, ఎన్.నాగమణి, పి.అనిల్‌కుమార్, జె.ఇశ్రాయేల్, స్కూల్ టీచర్స్, 496మంది బాలికలు పాల్గొన్నారు.




## నేడు రిపబ్లిక్ డే సందర్భంగా జెండా ఆవిష్కరణకు నిబంధనలు పాటించాలి

**వట్టిచెరుకూరు, జనవరి 25, ప్రభాతవార్త:** నేడు గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని కార్యాలయాలు, పాఠశాలలు ముస్తాబయ్యాయి. భారత రాజ్యాంగ నిబంధనల ప్రకారం నేడు జెండాని ఎగుర వేసేందుకు కొన్ని నిబంధనలు అమలు చేయాల్సి ఉంటుంది. ప్రతి భారతీయ పౌరుడి గర్వంగా చెప్పుకునే రెండు ముఖ్యమైన రోజులు ఆగస్టు 15, జనవరి 26వ తేదీలు. ఆగస్టు15న స్వాతంత్ర్య దినోత్సవాన్ని, జనవరి 26న గణతంత్ర దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా జరుపు కుంటాం. త్రివర్ణ పతాకానికి సంబంధించి ఈ రెండు రోజులు ప్రత్యేకమైన పద్ధతులు, నియమ నిబంధనలు కలిగి ఉంటాయి. అయితే ఈ రెండు పండుగలలో జెండా ఎగరవేసే విధానం, జెండా ఆవిష్కరణ మధ్య ఉండే తేడా చాలా ఉందని గెజిట్ తెలుపుతున్నాయి. ఆ తేడాలను ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. ప్లాస్టిక్ జెండాలను వాడకూడదు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాల నుంచి భారతదేశాన్ని పోరాటం చేసి కొన్ని వేలమంది ప్రాణత్యాగం చేసిన తరువాత మన దేశానికి స్వాతంత్రం వచ్చింది. 1947 ఆగస్టు15న భారతదేశం స్వాతంత్ర్యం పొందిన రోజుగా జరుపుకుంటాం. ఈ రోజున న్యూఢిల్లీలోని ఎర్రకోట ప్రాంగణంలో ప్రధానమంత్రి జాతీయ పతాకాన్ని ఎగురవేస్తారు. త్రివర్ణ పతాకం జెండా స్తంభం దిగువ భాగంలో కడతారు. ఈ పతాకాన్ని పైకిలాగి ఆపై రెపరెపలాడించడం ద్వారా భారతదేశం స్వతంత్రమైందన్న గౌరవాన్ని తెలియజేస్తాము. ఇది బ్రిటిష్ పాలన నుంచి స్వతంత్ర దేశంగా అవతరించిందని గుర్తుచేసే ప్రత్యేక పద్ధతి. జనవరి 26న గణతంత్ర దినోత్సవంస్వాతంత్రం అనంతరం భారత రాజ్యాంగాన్ని కమిటీ ద్వారా ఏర్పాటు చేసుకున్నారు. భారతదేశానికి రాజ్యాంగం సుప్రీం గా ఉంటుంది. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమలులోకి రావడంతో ఈ రోజున గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఈ రోజు జెండా ఆవిష్కరణను జెండాను స్తంభం పైభాగంలో ముందుగానే కడతారు. ఆపై ఆవిష్కరించబడుతుంది. ఇది దేశం ఇప్పటికే స్వతంత్ర దేశమని తెలియజేసే పద్ధతి. స్వాతంత్ర దినోత్సవం రోజున ఎవరు జెండా ఎగరవేయాలి, గణతంత్ర దినోత్సవం రోజున ఎవరు జెండా ఎగరవేయాలి అన్న అంశాలను భారత రాజ్యాంగంలో వివరంగా పొందుపరిచారు. రెండింటి మధ్య తేడాలుస్వాతంత్ర్య దినోత్సవం రోజున ఢిల్లీ ఎర్రకోటపై ప్రధాన మంత్రి జెండాను ఎగురవేస్తారు. గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రపతి జెండాను ఆవిష్కరిస్తారు. ఆగస్టు 15న ఎర్రకోట ప్రాంగణంలో వేడుకలు జరుగుతాయి. జనవరి 26న రాజ్‌పథ్ వద్ద జెండా ఆవిష్కరణ జరుగుతుంది. జెండా ఎగరవేయుట, ఆవిష్కరఆగస్టు 15న జెండాను స్తంభం దిగువన కట్టి, పైకి లాగి ఎగురవేస్తారు. జనవరి 26న జెండాను ముందుగ¬నే స్తంభం పైభాగంలో కట్టి ఉంచి, ఆపై ఆవిష్కరించబడుతుంది. ఈ తేడాల వెనుక అంతర్భావం ఉందని ప్రజాప్రతినిధులు తెలుపుతున్నారు. జెండాకు మూడు రంగులు ఉంటాయి. పైన కాషాయం రంగు, మధ్యన తెలుపు, కింద ఆకుపచ్చ రంగుతో జాతీయ జెండా ఉంటుంది. జెండా ఆవిష్కరణ సమయంలో కాషాయ రంగు పైకి ఉండాలి, ఆకుపచ్చ రంగు క్రిందకు ఉండేవిధంగా ప్రతిఒక్కరూ అమర్చుకోవాలి. 1947లో స్వాతంత్రం వచ్చినప్పటికి భారత రాజ్యాంగం అమలులోకి రాలేదు. ఆ కాలంలో రాజ్యాంగాధికారి అయిన రాష్ట్రపతి పదవి లేకపోవడంతో ఆగస్టు15వ తేదీన ప్రధాని జెండా ఎగురవేశారు. కానీ 1950 జనవరి 26న రాజ్యాంగం అమల్లోకి రావడంతో గణతంత్ర దినోత్సవానికి రాష్ట్రపతి జెండాను ఆవిష్కరించడం ఆనవాయితీగా మారింది. జెండా పండుగపై అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని రాజ్యాంగం సూచిస్తుంది. త్రివర్ణ పతాకం మన సార్వభౌ మత్వానికి, ఐక్యతకు ప్రతీక. పతాకానికి సంబంధించిన ఈ తేడాలు ప్రతి భారతీయ పౌరుడికి తెలియాలి. ముఖ్యంగా విద్యార్థులకు జాతీయ పండుగల స్ఫూర్తి తెలియజేయాల్సి ఉంటుందని జెండా రెపరెపలాడుతున్న ప్రతిసారి దేశభక్తి గర్వాన్ని మన గుండెల్లో నిలుపుకుందాం అనే భావన ప్రతి ఒక్కరిలో కలగాలి. జిల్లా, మండల స్థాయిలోనూ స్వాతంత్ర దినోత్సవం రోజున మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు జెండాను ఆవిష్కరిస్తారు. గణతంత్ర దినోత్సవం రోజున జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, మండల స్థాయిలో మండల అధికారులు, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించటం ఆనవాయితీగా వస్తుంది. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కూడా ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేయటం గమనార్హం. కొంతమంది రాజకీయ నాయకులూ జెండా ఎగురువేత అంశాన్ని గ్రామస్థాయిలో పలు ఆటంకాలు కలుగజేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీన మండల స్థాయిలో అధికారులు, పాఠశాల స్థాయిలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరిస్తారు. స్వాతంత్ర దినోత్సవం రోజున మండల స్థాయిలోను, గ్రామస్థాయిలోనూ ఎంపీపీలు సర్పంచ్‌లు, ఎమ్మెల్యేలు జెండాను ఆవిష్కరించాలని ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. నిబంధనల మేరకే ఈ ఉత్తర్వులు జారీ అయ్యాయని అధికారులు పేర్కొంటున్నారు... జెండాను కాళ్లతో తొక్క కూడదు. దానిపై ఎలాంటి రాతలు రాయకూడదు. జెండా మధ్యలో అశోక ధర్మచక్రం ఉంటుంది. జెండాను చెత్తబుట్టలోను వేయరాదు. అలాచేస్తే పది సంవత్సరాలు కఠినగారా శిక్ష అని చట్టం చెబుతుంది. నిబంధనలన్నీ పాటించాల్సి ఉంటుంది.

## ఫిబ్రవరి 4,5,6 తేదీలలో "విశాల సాధుసంత్ సమాగమన మహోత్సవం"

**గుంటూరు విద్య జనవరి 24 ప్రభాతవార్త:** ఫిబ్రవరి నెల నాలుగు, ఐదు, ఆరు తేదీలలో స్థానిక నంబూరు శ్రీ శ్రీ రాధా గోవిందా మందిరం లో ఖి విశాల సాధుసంత్ సమాగమన మహోత్సవాలుఖి పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు కార్యక్రమాల నిర్వహకులు ఎం భాస్కర్ రెడ్డి, నందిగల లలిత లక్ష్మి లు పేర్కొన్నారు. బ్రాడీపేట హోటల్ సింధూరి సమావేశ మందిరంలో శ్రీ రాధా గోవింద పీఠాధీస్వర్ భాగవత ధర్మ సమాజ్ సంస్థాపకాచార్య అనంత శ్రీ విభూషిత జగద్గురు శ్రీ కృష్ణ చైతన్య మాధ్వ గౌడేశ్వరాచార్య శ్రీపాద కృష్ణ బలరామ స్వామీజీ మహారాజు ప్రభుపాద వారిచే ఆహ్వాన పత్రికల ఆవిష్కరించిన అనంతరం నిర్వాహకులు భాస్కర్ రెడ్డి, లక్ష్మి లు మాట్లాడుతూ అగస్త్య మహర్షి తపస్థల ధర్మ భూమి అయిన గుంటూరు జిల్లా లోని నంబూరు గ్రామంలో శ్రీ శ్రీ రాధా గోవిందా కృష్ణ మందిరమునకు గురుదేవులు అనంత శ్రీ విభూషిత జగద్గురు శ్రీకృష్ణ చైతన్య మాధవ గౌడేశ్వరాచార్య శ్రీపాద కృష్ణ బలరామ స్వామీజీ మహారాజ్ ప్రభుపాద శ్రీ రాధా గోవిందా పీఠాధిస్వర్ల వారు ఉత్తర ప్రదేశ్ లోని మధుర, బృందావనం లో జగద్గురు పద ప్రతిష్ఠితులై నంబూరుకు ప్రథమ ఆగమనం సందర్భంగా సమాగమ మహోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నాలుగో తేదీ బుధవారం ఉదయం 7 గంటల నుండి సుదర్శన యజ్ఞం, రాత్రి 7 గంటలకు భరతనాట్యం, జానపద నృత్యాలు, ఐదో తేదీ ఉదయం ఏడు గంటలకు నృసింహ యజ్ఞం, ఉదయం 11.30 గంటలకు నుండి జగద్గురు సన్మాన సమరోహం, రాత్రి 7 గంటల నుండి కృష్ణ లీలలు, శ్రీనివాస కళ్యాణం కార్యక్రమం, ఆరో తేదీ శుక్రవారం ఉదయం 10 గంటల నుండి విశేష శోభాయాత్ర(గ్రామోత్సవం) వేలాది మంది భక్తులుతో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ అనంతరం రాత్రి 8 గంటల నుండి బాణసంచా కార్యక్రమం పెద్ద ఎత్తున ఉంటుందని వివరించారు. కావున భక్తులు వేలాదిగా తరలివచ్చి మూడు రోజుల పాటు తిలకించి, ఆధ్యాత్మిక అలోకికానందం పొందుతూ కార్యక్రమాలను జయప్రదం చేయవలసిందిగా కోరారు. విలేకరుల సమావేశంలో విశ్వనాథ దాస్ బ్రహ్మాచారి, సర్వత్మ దాస్, శ్రీనివాస ప్రభు, లోకేష్ దాస్, విష్ణు దాస్, భాగవత ధర్మ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పేకాట రాయుళ్ల అరెస్టు

**గుంటూరు క్రైమ్, జనవరి25,ప్రభాతవార్త:** నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలో పేకాట ఆడుతున్న వారిపై టాస్క్ ఫోర్స్ బృందం దాడి చేసి ఏడుగురిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. నల్లపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పెదపలకలూరు గ్రామం క్వారీ ప్రక్కన ఉన్న పొలాల్లో ఆదివారం పేకాట ఆడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు, శీతీ ది।-1 ఆదేశాలపై టాస్క్ ఫోర్స్ ది। నల్లపాడు శీతీ సిబ్బందితో కలిసి దాడి నిర్వహించారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న 7 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని, వారి వద్ద నుండి7 టూవీలర్లు, 6 సెల్‌ఫోన్లు, రూ. 5,010/ నగదుస్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిని తదుపరి విచారణ నిమిత్తం నల్లపాడు పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించారు. పారిపోయిన కొంతమంది పేకాటరాయుళ్ల వివరాలు సేకరించి, వారిపై కూడా తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# స్నేహ పరిమళం రజతోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య జనవరి 25 ప్రభాతవార్త:** స్నేహ పరిమళం రజితోత్సవ వేడుకలు స్థానిక అమరావతి రోడ్డు లోని హిందూ కాలేజీ ఫార్మసీ కళాశాల నందు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి 150 మంది రిజిస్టర్ చేసుకొనగా 140 మంది సభ్యులు పాల్గొన్నారు. అదనంగా ఒక 20 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కొన్ని నియమాలు ఏర్పాటు చేసుకున్నారు. 60 సంవత్సరాలు నిండిన వాళ్ళు గుంటూరులో కనీసం కొద్ది సంవత్సరాలు మెడికల్ రిప్రజెంటేటివ్ గా మరియు మేనేజర్ గా పని చేసిన వారు అయి ఉండాలి. వేరువేరు ప్రదేశాలకు ట్రాన్స్ఫర్ అయ్యి స్థిరపడి ప్రొఫెషన్ను వదిలి సమాజంలో మంచి పదవుల్లో స్థిరపడ్డవాళ్ళు ఆదివారం 30 సంవత్సరాల తర్వాత కలిసి వారి అనుభవాలను పంచుకున్నారు. బ్యాచిలర్స్ గా జీవనాన్ని ప్రారంభించి స్నేహితుడిగా మారి ఇప్పుడు తాతలుగా కలుసుకున్న సరదా అనుభవం వారి మధ్య జరిగింది. ఈ కార్యక్రమానికి 95 కంపెనీల డెలిగేట్స్ పాల్గొన్నారు. 45 కంపెనీల నుంచి ముగ్గురు ఆపై సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బాంబే ,చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ ,విదేశాల నుంచి వచ్చినటువంటి వాళ్లలో లండన్ నుంచి అమెరికా నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి గత రెండు రోజుల క్రితం వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ అపూర్వ సమ్మేళనాన్ని నిర్వహించడంలో డాక్టర్ కాకాని పృథ్వీరాజ్ కన్వీనర్ గా, డాక్టర్ ఎస్ వి రమణ కో కన్వీనర్ గా, ఆర్గనైజింగ్ టీం లో ఉన్న లక్ష్మీపతి, సింగంలక్ష్మీ నారాయణ, వేదాంతం వినోద్ కిషన్ ,జీవి సూర్యనారాయణ, కొండా రవిశంకర్, పింగళి రాజేశ్వరరావు, బుచ్చిబాబు, సలీమ్, రమేష్ తదితరులు ఈ కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగించారు. ప్రతి ఒక్కరిని వ్యక్తిగతంగా పరిచయం చేసుకొని వారికి సర్ పార్టిసిపేషన్ సర్టిఫికేట్ మరియు ఒక కిట్ బహుమతిగా ఇచ్చారు. కొంతమంది మధ్య మధ్యలో సాంస్కృతక కార్యక్రమాలు ప్రదర్శించారు. భోజనం తర్వాత కార్యక్రమంలో 75 సంవత్సరాలు నిండిన 13 మందికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో అత్యధిక వయస్సు 85 సంవత్సరాలు ఉన్నవారు పాల్గొన్నారు. తరువాత 84 సంవత్సరాలు పూర్తి చేసిన జి ఎన్ ప్రసాద్ కంపెనీలో పని చేశారు వారు తర్వాత జనార్ధన్ రావు , ఎంఎస్డి కంపెనీలో పనిచేసే వారు వారికి 83 సంవత్సరాలు వారిని కూడా సన్మానం చేశారు. ఈ వృత్తి లోనే ఉంటూ ఉన్నత చదువులు అభ్యసించిన డాక్టరేట్ పూర్తి చేసినటువంటి ఐదుగురికి సన్మానం చేశారు .సన్మాన గ్రహీతలలో డాక్టర్ కాకాని పృథ్వీరాజు ,డాక్టర్ ఎస్వి రమణ, డాక్టర్ పివి రావు ,డాక్టర్ ఎస్వి రావు తదితరులు ఉన్నారు. ఒకే కంపెనీలో 25 సంవత్సరాలు పనిచేసిన 25 మంది సభ్యులను ఎంపిక చేసి వారికి జ్ఞాపికలు అందజేసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమం ఎంతో ఉత్సాహంగా ఉల్లాసంగా పాత స్మృతులను నెత్తికి తెచ్చుకుంటూ ఆనందంగా రోజంతా గడిపారు.



# ఇంజనీరింగ్ విద్యార్థినికి ఆర్థిక సాయం

**మంగళగిరి, జనవరి 25, ప్రభాతవార్త:**

పెదవడ్లపూడిలో స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర ఐటి, విద్యాశాఖల మంత్రివర్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని గ్రామ మాజీ సర్పంచ్, టీడీపీ శాశ్వత సభ్యులు అన్నే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆదివారం ఇంజనీరింగ్ విద్యను అభ్యసిస్తున్న గ్రామానికి చెందిన పేద మెరిట్ విద్యార్థిని ఆవుల శిరీష కు 20 వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. అన్నే చంద్రశేఖర్ పదివేల రూపాయలు, లింగినేని సుధాకర్ బాబు పదివేల రూపాయలు కలిపి 20 వేల రూపాయలు విద్యార్థిని శిరీష కు అందజేశారు. ముఖ్య అతిథిగా మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ హాజరై విద్యార్థిని శిరీష కు ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పేద మెరిట్ విద్యార్థిని ప్రోత్సహిస్తూ శిరీష కు చంద్రశేఖర్ గత ఏడాది మాదిరిగానే ఈ ఏడాది కూడా ఆర్థిక సాయం అందించడం అభినందనీయమన్నారు. చంద్రశేఖర్ తమ పిల్లల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని, భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి కార్యక్రమాలు చేస్తూ ముందుకు వెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్, మొద్దుకూరి రమేష్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, యేళ్ళ శంకరరావు, వెలగపూడి బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన భారతమాత పూజా దినోత్సవ వేడుకలు

**గుంటూరు కల్చరల్, జనవరి 25, ప్రభాతవార్త :** స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం శ్రీ పద్మావతి కళ్యాణమండపం వేదికగా నిర్వహించిన పోటీల్లో దూర ప్రాంతాలనుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానంతో ఉదయం కార్యక్రమాలు ముగిసాయి. తొలుత జరిగిన సభా కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, ఆలయ పాలకమండలి ఉపాధ్యక్షులు లంక విజయబాబు, సహ కార్యదర్శి వూటుకూరి నాగేశ్వరరావు, సంస్కార భారతి అధ్యక్షులు ఇండ్ల శ్రీధర్‌బాబు మరియు వారి బృందం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను అందించారు. ప్రత్యేకంగా ముగ్గురు విద్యార్థులు ప్రత్యేక పురస్కారం, ఉపాధ్యాయులను సత్కరించి గౌరవించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థిని విద్యార్థులు అనేక నృత్య కార్యక్రమాలను నిర్వహించారు. చిన్నారుల దేశభక్తుల వేషధారణ జరిగింది. సాయంత్రం అన్నమయ్య కళావేదికపై బహుమతులు పొందిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు, గుంటూరు పరిసర ప్రాంతాల నుండి పోటీల్లో పాల్గొన్న వారికి బహుమతి ప్రధానంతో భారత మాత పూజా దినోత్సవాలు ముగిసాయి.



# తెలుగు భాషా పండితులుగా తీర్చిదిద్దిన ఘనత సంస్కృత కళాశాలదే

-విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ వేదాల వెంకట సీతారామాచార్యులు
-ఘనంగా సాగిన పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం
-పూర్వ విద్యార్థిని రచించిన మాగాణం పుస్తకావిష్కరణ

పొన్నూరు, జనవరి 25,ప్రభాతవార్త: రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది తెలుగు భాషా పండితులను అందించిన ఘనత శ్రీ భావనారాయణస్వామి సంస్కృత కళాశాలకే దక్కుతుందని విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ వేదాల వెంకట సీతారామాచార్యులు అన్నారు. స్థానిక శ్రీ సాక్షి భావనారాయణస్వామి దేవాలయ ఆవరణలో సంస్కృత కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న విశ్రాంత ప్రధానాచార్యులు డాక్టర్ వేదాల వెంకట సీతారామాచార్యులు మాట్లాడుతూ పరేశాయ నమస్తుభ్యం.....పరానందాయేతనమ: అనే కళాశాల ప్రార్ధనను ఒకసారి గుర్తు చేశారు. భావదేవుని చెంత విద్యనభ్యసించిన ఎంతో మంది ఉన్నతులుగా ఎదిగారన్నారు. ఎంతో మంది ఈ కళాశాలలో చదివి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, అధ్యాపకులుగా, విశ్వవిద్యాలయ ప్రొఫెసర్లుగా ఎదిగి కళాశాల ఖ్యాతిని రాష్ట్రం నలు దిశలా వ్యాపింపచేశారన్నారు. పూర్వ విద్యార్థులందరూ ఇక్కడ కలవడం, ఈ కార్యక్రమంలో తమను ఆహ్వానించడం పూర్వ విద్యార్థులకు ఈ కళాశాల నేర్పించిన వినయాన్ని, క్రమశిక్షణను, నైతిక విలువలను తెలియజేస్తుందన్నారు. తిరుపతి పద్మావతి విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్గా పనిచేసిన దావులూరికృష్ణకుమారి రచించిన మాగాణం అనే వ్యాకరణ వర్ణనాత్మక వ్యాసాలను వేదాల వెంకట సీతారామాచార్యులు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. తరతరాల భాషా విజ్ఞాన ఖని వ్యాకరణమని, భాషకు ఎంతో మంది వ్యాకరణాలు రచించారన్నారు. అయితే దావులూరి



కృష్ణకుమారి రచించిన వర్ణణాత్మక వ్యాసాల ప్రత్యేక వేరని చెప్పారు. విషయ పరిజ్ఞానంలో సంస్కృత వ్యాకరణ విజ్ఞానంలో మెదడుకు మేతపెట్టగలిగేవిధంగా మాగాణం పేరుతో వ్యాసాలను ప్రచురించడం అభినందనీయమన్నారు. గ్రంథకర్త దావులూరి కృష్ణకుమారి మాట్లాడుతూ వ్యాకరణం అనేది భాషల నిర్మాణ రీతులను తెలియజేసే విధంగా ఉండాలన్న తలంపుతో మాగాణం పేరుతో ఈ వ్యాసాలను ప్రచురించడం జరిగిందన్నారు. మాతృభాషలో వ్యవహరించే వారికి ఈ వ్యాకరణ శాస్త్ర అవగాహన ప్రాథమికంగా కూడా అవసరం ఉంటుందనే ఉద్దేశంతో రచించడం జరిగిందన్నారు. పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమావేశంలో మా గురువులు సీతారామాచార్యులు చేతుల మీదుగా ఆవిష్కరించుకోండం ఆనందంగా ఉందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పూర్వ విద్యార్థులు ఆత్మీయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఆత్మీయతానురాగాలు పంచుకొన్నారు. చిననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొన్నారు. తొలుత పూర్వ విద్యార్థుల చేతుల మీదగా సావనీర్ను ఆవిష్కరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పిన్నమ్మనేని గాంధీ, వంగిపురపు వీరరాఘవాచారి, సూరా రామారావు, కొత్త పద్మావతి,నారాయణం మురళీధర, దావులూరి రాజేంద్రప్రసాద్, ఆర్టీసి వెంకట్రావు, కలపాల పద్మేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో రథసప్తమి వేడుకలు

-వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జనవరి 25,ప్రభాతవార్త:** పాతపొన్నూరులో వేంచేసియున్న శ్రీభద్రావతి సమేత శ్రీ భావనారాయణస్వామి దేవాలయంలో జరిగిన రథసప్తమివేడుకల్లో ఎమ్మెల్యే నరేంద్రకుమార్ పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. రథసప్తమి నాడు స్వామివారిని దర్శించుకొంటే సర్వపాపాలు తొలుగుతాయని, అందరికీ మంచి జరుగుతుందన్నారు. రథసప్తమి నాడు దేవతలు ప్రత్యక్షమై భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తారని శాస్త్రాలు చెప్తున్నాయన్నారు. అందులో భాగంగా దేవాలయం శాంతి కళ్యాణం నిర్వహించారు. భక్తులందరికీ తీర్థప్రసాద గోష్ఠి జరిగింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా కమిటి సభ్యులు ఏర్పాట్లు చేశారు.



# ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత కీలకం : తహశీల్దార్ క్షమారాణి

వట్టిచెరుకూరు, జనవరి 25, ప్రభాతవార్త : ప్రజాస్వామ్య వ్యవస్థ లో ఓటుహక్కు అత్యంత కీలకమని తహసిల్దార్, మండల మెజిస్ట్రేట్ క్షమారాణి అన్నారు.16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం మండలంలోని చమళ్లమూడి గ్రామంలో ఓటర్ల అవగాహన ర్యాలీ, సీనియర్ ఓటర్లను సత్కరించే కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తహసీల్దార్ హాజరై మాట్లాడుతూ.. భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పటిష్టంగా నిర్వహించేందుకు 1950లో భారత ఎన్నికల సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రజలలో ఓటు హక్కుపై అవగాహన పెంపొందించేందుకు 2011 జనవరి 25 నుండి జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని




దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మండలంలో మొత్తం 38,201మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో పురుషులు 18494 మంది, మహిళలు 19707మంది ఓటర్లు ఉన్నారని వివరించారు. మండలంలో మొత్తం 45 పోలింగ్ బూత్ లు ఉన్నాయని, పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 1213 మంది అదనంగా ఉన్నారని చెప్పారు. ప్రపంచ ప్రజాస్వామ్య దేశాలలో భారతదేశ ఎన్నికల ప్రక్రియ అత్యంత పారదర్శకంగా నిర్వహించబడుతోందని, భారత ఎన్నికల సంఘం అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నిష్పక్షపాతంగా ఎన్నికలను నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాలలో వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు సౌకర్యవంతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. నూతన ఓటర్ల నమోదు కోసం ఆన్‌లైన్ పోర్టల్స్ ద్వారా సౌకర్యం కల్పించడంతో పాటు, బూత్ లెవల్ అధికారులు ఇంటింటికి వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను చేపడుతున్నారని తెలిపారు. గతంలో సంవత్సరానికి ఒకసారి మాత్రమే నిర్వహించబడిన ఓటరు నమోదు, ప్రస్తుతం ప్రతి ఆరు నెలలకు ఒకసారి నిర్వహిస్తుందని వెల్లడించారు. ఎవరికి ఓటు వేశామన్న విషయం గోప్యంగా ఉంటుందని, ఎన్నికల సంఘం ఈ అంశంలో పారదర్శకతను మరింత పెంచేందుకు నిరంతరం చర్యలు చేపడుతోందని తెలిపారు.భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తరువాత నేటి వరకు ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టంగా కొనసాగుతున్నదని, దీనికి ప్రధాన కారణం దేశానికి ఉన్న బలమైన రాజ్యాంగం మరియు ప్రజలకు కల్పించిన ఓటుహక్కు అని తెలిపారు. అనంతరం గ్రామానికి చెందిన సీనియర్ ఓటర్లు కోడూరి కోటిరత్నం, కొమ్మాలపాటి లక్ష్మీ నరసమ్మ, కొణిదెల బసవయ్య లను ఘనంగా సత్కరించారు. గ్రామంలోని ప్రధాన వీధుల్లో ఓటర్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎడ్లపల్లి లెనిన్, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మూల్పూరి రాజేంద్రప్రసాద్, క్లస్టర్ ఇంచార్జ్ అరికపూడి బాలమురళీకృష్ణ, వీఆర్వో పార్వతీశం, బిఎల్ఒలు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరూ ఓటు హక్కు పొందండి

-నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కంభంపాటి శ్రీనివాస్

**పొన్నూరు, జనవరి 25,ప్రభాతవార్త:** 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు పొందాలని నియోజకవర్గ ఎలక్ట్రోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కంభంపాటి శ్రీనివాస్ కోరారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా




పట్టణంలో భారీ అవగాహనా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఓటు హక్కు పొందిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. తద్వారా ఉన్నత విలువలు కలిగిన నాయకుడిని ఎన్నుకోవాలని, సువరిపాలన దిశగా అడుగులు వేసే అవకాశం ఉంటుందన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ద్వారానే సరైన నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఓటర్లది నోత్సవం సందర్భంగా నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నుంచి తెలగపాలెం రామమందిరం మీదుగా మునిసిపల్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మహమ్మద్ జియావుల్ హక్, మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళరమేష్‌బాబు, డిఇ వెంకయ్య, పట్టణ ప్రణాళికాధికారి రఘురాం, రెవెన్యూ ఆఫీసర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చదరంగం ఆటతో ఏకాగ్రత పెంచుకోవచ్చు

-ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్

**పొన్నూరు, జనవరి 25,ప్రభాతవార్త:** చిన్ననాటి నుంచే చదరంగం ఆటను ఆడడం ద్వారా ఏకాగ్రతను పెంచుకోవచ్చని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సూచించారు. స్థానిక లయన్స్‌పాలీ సర్వీస్ సెంటర్‌లో ఆదివారం చెస్ అకాడమీ, లయన్స్‌క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో చదరంగం పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే ధూళిపాళ్ళ మాట్లాడుతూ చిన్నపిల్లలను చిన్నప్పటి నుంచే చెస్ ఆడడం



ద్వారా జ్ఞాపకశక్తిని పెంచుకోవచ్చన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు చిన్ననాటి నుంచి చెస్‌లో శిక్షణ ఇప్పించాలని సూచించారు. చదరంగం ఆటలో సుమారు 300మంది క్రీడాకారులు పాల్గొన్నారు. చెస్ కోచ్‌లు అయిన జి.మురళీకృష్ణ, షేక్ బాజిబాషాలను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు నన్నపనేని రఘునాథ్, ఆకుల సాంబశివరావు, లక్ష్మణరావు, త్రినాథ్‌గుప్త, ఆంజనేయులునాయుడు, నరసింహాచారి, నన్నపనేని మధుకర్ పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణలో భాగస్వాములు అవ్వండి

**పొన్నూరు, జనవరి 25,ప్రభాతవార్త:** 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈ నెల 26వ తేదీ సాయంత్రం 4గంటలకు నిడుబ్రోలు నుండి



ఐక్యతా ర్యాలీ ప్రారంభమవుతుందన్నారు. ఆరు గంటలకు అమెరికన్ హాస్టిల్ వద్ద కీర్తిశేషులు కంచర్ల జైపాల్‌రావు స్మరక వేదికపై మాల మహాసభ జైభీమ్ సమూహం ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ సభ జరుగుతుందని జైభీమ్ సభ్యులు తెలిపారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు అందుబాటులో ఉంటూ కుల, మత సామరస్యాన్ని కాపాడుతున్న పొన్నూరు, నిడుబ్రోలు పలువురు పెద్దలకు స్వరణపురి సంఘమిత్ర అవార్డు ప్రధానోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జైభీమ్ సభ్యులు కోరారు. సమావేశంలో మాల మహాసభ వ్యవస్థాపకులు మల్లెల వెంకట్రావు, ఎద్దు రత్నరాజు, జంగా రాజేష్, అక్కిదాసు జోసెఫ్, ఎడ్ల వందనం, చల్లపల్లి ఆనంద్, వేముల బాబు డానియేల్ పాల్గొన్నారు.

# గుంటూరు జిల్లా సంగీత కళాకారుల సంఘం 14వ వార్షిక వేడుకలు

**గుంటూరుకల్చరల్,జనవరి25,ప్రభాతవార్త :** స్థానిక అమరావతిరోడ్డు ,అన్నదాన సమాజం ఆడిటోరియం వేదికగా గుంటూరు జిల్లా సంగీత కళాకారులు సంఘం 14వ వార్షిక వేడుకలు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ముద్దు వెంకటస్వామి ఆధ్వర్యంలో కందుకూరి రవి బృందం చే అనురాగం విరిసేనా సంగీత విభావరి జరిగింది.కార్యక్రమంలో ప్రత్యేకంగా పి.సుశీల సినీ గీతాలను మరియు ఘంటసాల సినీ గీతాలతోపాటు అనేక సినీ గీతాల తెలుగు సినీ సంగీత విభావరిఉత్సాహంగా సాగింది.గాయనీ గాయకులు సుధీర్, మల్లేశ్వరరావు,



గాయత్రి,సౌజన్య,సుభాషిణి శ్రావ్యంగా సినీ గీతాలను ఆలాపించి అభిమానులను అలరించారు.వీరికి కీబోర్డుపై కె.రవిబాబు, తబలపై పి.బాలాజీ,ఎస్.వెంకట్ ప్యాడ్స్‌పై ఏ.రమణ చక్కటి వాయిద్య సహకారం అందించారు.ఈ సందర్భంగా జరిగిన సభకు ముఖ్యఅతిధిగా సంస్థ సహ కార్యదర్శి డి.బి.బాలస్వామి సభా సదులను ఆహ్వానించారు.తొలుత అధ్యక్షులు ముద్దువెంకటస్వామి సంస్థ నివేదికను సమర్పించారు.అనంతరం సన్మాన గ్రహీతలు సాంస్కృతిక సంగీత కళావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు మిరియాల ప్రసాదరావు,విశ్రాంత డిపో మేనేజర్ వి.ఎస్.ఎస్.మల్లేశ్వరరావు లను అతిథులు మిర్యాల గోపి కుమార్,జాస్తి వీరాంజనేయులు,బండ్ల మూడి గాంధీ,మేకల రవీంద్రబాబు,పలువురు పుర ప్రముఖులు,సంస్థవారు ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో అనేక మంది అతిధులు,సన్నిహితులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

-ముగ్గుల పోటీలో విజేతలకు బహుమతులు -ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**కొల్లిపర, జనవరి 25, ప్రభాతవార్త:** మండల రెవెన్యూ కార్యాలయంలో ఆదివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ఓటర్లతో ప్రతిజ్ఞా కార్యక్రమం జరిగింది.ముగ్గుల పోటీలలో అధిక సంఖ్యలో మహిళలు పాల్గొనటం విశేషం.ఈ పోటీలలో ప్రథమ,ద్వితీయ,తృతీయ స్థానాలు సాధించిన విజేతలకు మండల తహశీల్దార్ సిద్ధార్ధ,ఎఎస్‌వో మనోహర్‌రెడ్డి బహుమతులను అందజేశారు.ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి మహిళకు ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు.ప్రజలను ఉద్దేశించి కొల్లిపర మండల తహశీల్ధార్ సిద్ధార్ధ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఓటు హక్కును విధిగా వినియోగించు కోవాలన్నారు.ఓటు హక్కు గురించి అందరికీ తెలిసే విధంగా డ్వాక్రా మహిళలు తెలియ జేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ వంశీకృష్ణ,విఆర్‌వోలు పాల్గొన్నారు.



# ముస్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం కల్పించాలి

నోబెల్ టీచర్స్ అసోసియేషన్

**గుంటూరు విద్య, జనవరి 25, ప్రభాతవార్త:** గుంటూరు కృష్ణా జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ని మున్సిపల్ ఉపాధ్యాయుల పిఎఫ్ సమస్యపై కలిసి ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేయమని విన్నవించటం జరిగింది. పిఎఫ్ అనేది ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగంలో ప్రతి ఉద్యోగికి తప్పనిసరిగా ఉండాలి అని, గత ప్రభుత్వ హయాంలో 2022 నుండి రాష్ట్రంలో మున్సిపల్ ఉపాధ్యాయులను స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ పర్యవేక్షణ కిందకు తీసుకొని వచ్చిన తర్వాత నుండి పిఎఫ్ ఎకౌంట్లు లేక మున్సిపల్ ఉపాధ్యాయులు తీవ్ర



ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం చాలా సందర్భాలలో బకాయిలను పిఎఫ్ అకౌంట్లకు జమ చేస్తుందని, మున్సిపల్ ఉపాధ్యాయులకు పిఎఫ్ సౌకర్యం లేకపోవడం వల్ల త్రిశంకు స్వర్గంలో ఉన్నారని, తక్షణమే ఈ సమస్యను పరిష్కరించాలని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి హైమారావు నేతృత్వంలోని మున్సిపల్ ఉపాధ్యాయ నాయకులు గౌరవ ఎమ్మెల్సీ గారికి సమస్య తీవ్రతను తెలియపరచటం జరిగింది. దీనికి స్పందించిన గౌరవ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ వీలైనంత త్వరగా ఈ సమస్యకు పరిష్కారం కనుగొనేందుకు మున్సిపల్‌శాఖ మంత్రి నారాయణకి, విద్యా మరియు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ బాబు కి ఈ విషయాన్ని తెలియపరచి ప్రభుత్వ పక్షాన వెంటనే ఈ సమస్య పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి షేక్ అబ్దుల్ ఖలీల్, గుంటూరు జిల్లా అధ్యక్షులు పిసాయివిశ్వనాథ్, అసోసియేట్ అధ్యక్షులు పి లలితబాబు, ఉపాధ్యక్షులు ఏవి కృష్ణారావు, గుంటూరు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు కెవి రాఘవులు, టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ బిఎల్ఓ అవార్డు అందుకుంటున్న శ్రీనివాస్ చల్లా

వట్టిచెరుకూరు, జనవరి 25, ప్రభాతవార్త: మండలంలోని గారపాడు సచివాలయంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా చల్లా శ్రీనివాస్ విధులు నిర్వర్తిస్తూ రాష్ట్రస్థాయి ఉత్తమ బూత్ లెవల్ అధికారిగా (బిఎల్ఓ) అవార్డు సచివాలయ వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ చల్లా శ్రీనివాస్ కి అవార్డు లభించిందని తెలియ జేశారు.మండలంలోని గారపాడు సచివాలయంలో వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా మరియు బూత్ లెవెల్ ఆఫీసర్ గా శ్రీనివాస్




అందుకున్నారని తహసీల్దార్ క్షమారాణి ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గారపాడు పోలింగ్ బూత్ నంబర్ 127లో చల్లా శ్రీనివాస్ బిఎల్ఓ గా విధులు నిర్వహిస్తూ 97.5శాతం స్పెషల్ ఇన్సెంటివ్ రివిజన్ పూర్తి చేసినట్లు తెలిపారు. 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా విజయ వాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో 2025 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయనంద్ చేతులమీదుగా రాష్ట్రస్థాయి ఉత్తమ బిఎల్ఓ గా అవార్డును అందుకున్నారని చెప్పారు. క్రియాశీలకంగా పనిచేయడంతో విధులు నిర్వహిస్తున్నారని చెప్పారు. విధుల్లో అత్యుత్తమ పనితీరును కనపర్చినందులకు గాను ఈ అవార్డు లభించిందని తెలియజేశారు. ఓటర్ల నమోదు, జాబితా రూపకల్పన, విధుల్లో అంకితభావానికి ఈ గుర్తింపు దక్కిందని, ఎవడు రావడానికి ఎలాంటి రికమండేషన్లు, పైరవులు లేవని కేవలం అంకితభావంతో పని చేసినందుకు గాను అధికారులు రాష్ట్రస్థాయి బిఎల్ఓ అవార్డుకు ఎంపిక చేసినట్లు పురస్కార గ్రహీత చల్లా శ్రీనివాస్ తెలిపారు. రాష్ట్రస్థాయి బిఎల్ఓ అవార్డు అందుకున్న శ్రీనివాస్‌కు మండల స్థాయి అధికారులు, రెవెన్యూ, సచివాలయ సిబ్బంది, తోటి బిఎల్వోలు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

# అవగాహన సంస్థకు మెనిశెట్టి సాంబశివరావు రూ.50వేల విరాళం అందజేత

గుంటూరు కల్చరల్,జనవరి 25,ప్రభాతవార్త : అవగాహన సంస్థకు మహాత్ముని మైక్‌గా పేరొందిన ప్రముఖ గాంధేయవాది,విశ్రాంత అధ్యాపకులు మెనిశెట్టి సాంబశివరావు కార్యక్రమాల నిర్వహణకు రూ.50వేలు విరాళం అందజేశారు.స్థానిక కొత్తపేటలోని ఆయన స్వగృహంలో జరిగిన కార్యక్రమంలో మెనిశెట్టి సాంబశివరావు మాట్లాడుతూ గత 34సంవత్సరాలుగా నిర్విరామంగా,నిరాటంకంగా



ప్రజాచైతన్య కార్యక్రమాలను నిర్వహిస్తున్న అవగాహన సంస్థకు తన భార్య దివంగత మెనిశెట్టి లక్ష్మీ సామ్రాజ్యం పేరిట రూ.50వేలు అందజేస్తున్నానన్నారు.ప్రతిఫలాపేక్ష లేకుండా ప్రజలకు సేవలందిస్తున్న అవగాహన లాంటి స్వచ్ఛంద సంస్థకు తోడ్పాడు నివ్వాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.ఈ సందర్భంగా అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ గత 25సంవత్సరాలుగా అవగాహన సంస్థ సభ్యుడిగా కొనసాగుతున్న గాంధీయవాది మెనిశెట్టి సాంబశివరావు అనారోగ్యంతో ఉండి కూడా అవగాహన సంస్థకు ఈ విధంగా సాయం అందించడం గొప్ప విషయమన్నారు.మహాత్ముని మైక్‌గా గుంటూరు వాసులకు చిరపరిచితుడైన మెనిశెట్టి సాంబశివరావు గాంధాయభావాలు,సిద్దాంతాల ప్రచారం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించి అందరిమన్ననలు పొందారన్నారు.కార్యక్రమంలో అవగాహన సంస్థ సభ్యులు కె.సాంబయ్య,ఎన్.సదాశివం లు పాల్గొన్నారు.

# ఆర్‌విఆర్‌జెసి ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, జనవరి 25, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో ఓటు హక్కు కీలకమని , ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా నాయకత్వాన్ని ఎన్నుకునే దిశగా ఆలోచించాలని, ఓటు వేయడం కేవలం హక్కు మాత్రమే కాదని, దేశ భవిష్యత్తును నిర్దేశించే గొప్ప బాధ్యత అని కళాశాల అధ్యక్షులు డా.



వినియోగించుకోవాలని మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్,పొలిటికల్ సైంటిస్ట్, జి . కోటేశ్వర ప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ఓటు యొక్క ప్రాముఖ్యతను, ఓటు నమోదు ప్రక్రియను విద్యార్థులకు వివరించారు .సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని, యువత ఓటు ప్రాముఖ్యతను అవగాహన చేసుకొని ఎన్నికల ప్రక్రియలో చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో ఓటు ప్రతిజ్ఞ చేయించారు. యువత ఓటు విలువను తెలుసుకుని, మంచి రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు .విద్యార్థులు చదువుతో పాటు దేశ పౌరులుగా తమ బాధ్యతలను గుర్తించి, ప్రజాస్వామ్య పరిరక్షణకు కృషి చేయాలని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ సూచించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విభాగాల ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేడు అవగాహనలో రిపబ్లిక్ డే వేడుకలు

గుంటూరు కల్చరల్,జనవరి 25,ప్రభాతవార్త : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో 77వ రిపబ్లిక్ డే వేడుకలు జనవరి 26వ తేది సోమవారం ఉదయం 9గంటలకు సంస్థ కార్యాలయంలో జరుగుతుందని సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి తెలిపారు. అవగాహన సంస్థ కార్యాలయంలో జాతీయ జెండాను విద్యావేత్త ఇ.చంద్రయ్య ఆవిష్కరిస్తారు.కార్యక్రమంలో సంస్థ సీనియర్ సభ్యుల సందేశాలు,దేశభక్తి గీతాలాపన, 80సంవత్సరాలు నిండిన ఇద్దరు సీనియర్ సిటిజన్స్‌కు సత్కారం,తదితర కార్యక్రమాలు ఉంటాయన్నారు. రాజ్యాంగం--సక్రమ అమలు--ప్రజా చైతన్యం అన్న అంశంపై చర్చా కార్యక్రమం నిర్వహించబడుతుంది.

# తెలుగు వ్యవహారిక భాషోద్యమానికి తన జీవితాన్ని అంకితం చేసిన గిడుగు రామ్మూర్తి

**గుంటూరు కల్చరల్,జనవరి 25,ప్రభాతవార్త :** గ్రాంధికంలో ఉన్న వచనాన్ని తెలుగువాడుక భాషలోనికి తీసుకొచ్చిన గిడుగు రామ్మూర్తి ఒకప్పుడు పండితులకు మాత్రమే పరిమితమైన సాహిత్యాన్ని సామాన్యులకు సైతం అర్థం చేసుకునే స్థాయికి తీసుకొచ్చారని ఆయన వర్థంతి కార్యక్రమంలో అవగాహన మనమూ పాడుదాం రండి బృందసభ్యులు,తెలుగు భాషాభిమానులు నివాళులర్పించారు.స్థానిక అరండల్‌పేటలోని సంస్థ కార్యాలయంలో తెలుగు వ్యవహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి వర్థంతి కార్యక్రమం జరిగింది.కార్యక్రమంలో సీమాంధ్ర మేధావుల ఫోరం కన్వీనర్ పి.ఎస్.మూర్తి మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమానికి గొడుగు పట్టిన గిడుగు బహుభాషా శాస్త్రవేత్త,చరిత్రకారుడు కూడా అన్నారు.గాయని యార్లగడ్డ లక్ష్మీ మాట్లాడుతూ గిడుగు రామ్మూర్తి వ్యవహారిక భాషోద్యమం కోసం,సవర గిరిజనుల సముద్ధరణ కోసం జీవితం అంకితం చేశాడన్నారు.

# ఘనంగా ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోత్సవం

**గుంటూరు విద్య జనవరి 24 ప్రభాతవార్త :** ఎల్ ఐ సి ఏజెంట్స్ వృత్తి పరిరక్షణ దినోత్సవం గుంటూరు అరండల్ పేటలోని ఆర్య సమాజం సమావేశ మందిరంలో అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా సెక్రెటరీ జనరల్ బి. మార్కండేయులు హాజరయ్యారు. డివి రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మార్కండేయులు మాట్లాడుతూ ఏజెంట్ల న్యాయపరమైన హక్కుల సాధన కొరకు లియాఫీ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఇంకా మనం సాధించుకోవలసిన డిమాండ్స్ ఉన్నాయని పేర్కొన్నారు. ఏజెంట్స్ కు కమిషన్ పెంచాల్సిన అవసరం ఉందని, పాలసీదారులకు బోనస్ పెంచాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఏజెంట్లకు పిఎఫ్ ఫెసిలిటీ వర్తింప చేయాలని, పాలసీ లోన్ పై రేట్ ఆఫ్ ఇంట్రెస్ట్ తగ్గించాలని, కూడా ఈ సందర్భంగా ఆయన ఎల్ఐసి యాజమాన్యాన్ని కోరారు. తోకల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఏజెంట్స్ అందరూ కూడా ఐక్యతగా ఉన్నప్పుడే హక్కులు సాధించుకోగమని పేర్కొన్నారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా ఆల్ ఇండియా లియాఫీ నాయకులు కే. వేణుగోపాల్ రెడ్డి, పి. నాగేశ్వరరావు , ఎన్. కే. షా, లు హాజరు కాగా గౌరవ అతిథులుగా . ఎన్ వెంకటేశ్వరరావు, ఎస్. రాంబాబు, ఏ. రవీంద్రారెడ్డి, పి. జగన్నాథం, ఎస్ రఘు, ఎం. రామచంద్ర రావు లు హాజరయ్యారు. అతిథులుగా ఎస్.కె అలీ మియా, పి . భావనారాయణ, కే. శ్రీనివాసరెడ్డి, కే. మారుతి, ఏఎస్ఎన్ మల్లికార్జున్ రావు, వివి రాఘవయ్య, వైవి సుబ్బారావు, జి. ప్రభాకర్ రావు, పి. సుబ్బారావు, తదితరులు హాజరై ఎల్ఐసి ఏజెంట్స్ యొక్క సమస్యలపై సాధించాల్సిన అంశాలపై మాట్లాడారు.6 88 బ్రాంచ్ సెక్రటరీ టి. రామకృష్ణ, 6 99 బ్రాంచ్ సెక్రటరీ కే. రాజబాబు ,సిఏబి 706 బ్రాంచ్ సెక్రటరీ ఎస్. జగదీష్ , గుంటూరు పరిశుద్ధ రావు తదితరులు హాజరయ్యారు. లంచ్ స్పాన్సర్ చేసిన ఆదిత్య మెడికవర్ హాస్పిటల్ వారిని ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. సమావేశంలో యూనియన్ నాయకులు పలు కీలకమైన అంశాలపై తీర్మానాలు చేసి ఆమోదించారు.



26-1pg10exBTCHA 12 GNT_26-1pg10exBTCHA.qxd 25/Jan/26 10:25 PM Page 1



# ప్రపంచ కప్‌తో కటాఫ్



## బోర్డర్ల గొడవ, బాంబుల భయం

## 30 యేళ్లలో 6 ప్రధాన జట్లు బాయ్‌కాట్

**న్యూఢిల్లీ:** ప్రపంచ క్రికెట్‌లో ఐసిసి టోర్నీలు అంటేనే హై వోల్టేజ్ పోరుకు కేరాఫ్ అడ్రస్. కానీ కొన్నిసార్లు ఆటగాళ్ల టాలెంట్ కంటే రాజకీయ వైషమ్యాలు, భద్రతాపరమైన ఆందోళనలే కీలకంగా మారుతాయి. తాజాగా 2026 టి20 వరల్డ్ కప్ కోసం భారత్ వచ్చేందుకు బంగ్లాదేశ్ సృష్టిస్తున్న రచ్చ ఈ చర్చను మళ్లీఉ తెరపైకి తెచ్చింది. గత 30 ఏళ్లలో వరల్డ్ కప్ ఆడేందుకు నిరాకరించిన ఆరు ప్రధాన ఘటనలు ఉన్నాయి. వీటిలో క్రికెట్ చరిత్రలో తొలిసారిగా ఒక పెద్ద జట్టు 1996, వరల్డ్ కప్ ఆడబోమని తేల్చి చెప్పింది. శ్రీలంక, భారత్, పాకిస్థాన్‌లు సంయుక్తంగా ఈ టోర్నీని నిర్వహించాయి. అప్పట్లో శ్రీలంకలో ఎల్టీటీఈ అంతర్యుద్ధం తారాస్థాయిలో ఉంది. కొలంబోలోని సెంట్రల్ బ్యాంక్ సమీపంలో భారీ బాంబు పేలుడు సంభవించడంతో ఆస్ట్రేలియా, వెస్టిండీస్‌లు లంకలో అడుగుపెట్టేందుకు భయపడ్డాయి. ఐసిసి ఎన్ని హామీలు ఇచ్చినా అవి వినలేదు. ఫలితంగా శ్రీలంకకు వాకోవర్ లభించింది. అలాగే సౌతాఫ్రికా, జింబాబ్వే, కెన్యా వేదికగా 2003లో ఈ టోర్నీ జరిగింది. అప్పట్లో జింబాబ్వేలో రాబర్ట్ ముగాబే పాలనపై తీవ్ర నిరసనలు ఉండేవి. మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని ఆరోపిస్తూ ఇంగ్లండ్ హరారేలో జింబాబ్వేతో ఆడేందుకు నిరాకరించింది.

ఈ నిర్ణయంతో ఇంగ్లండ్ పాయింట్లను కోల్పోయి టోర్నీ నుంచి నిష్క్ర మించాల్సి వచ్చింది. అదే 2003 వరల్డ్ కప్‌లో మరో వివాదం చోటుచేసుకుంది. నైరోబీలో భద్రతా పరిస్థితులు ఏమాత్రం బాగాలేవని, తీవ్రవాద ముప్పు పొంచి ఉందని న్యూజిలాండ్ కెన్యాలో ఆడేందుకు నిరాకరించింది.

ఐసిసి పట్టుబట్టినప్పటికీ న్యూజిలాండ్ వెనక్కి తగ్గలేదు. దీనివల్ల కెన్యాకు పాయింట్లు లభించాయి. 2009 టోర్నీ మిగిలిన వాటికంటే కాస్త డిఫరెంట్. బ్రిటన్‌తో ఉన్న దౌత్యపరమైన విభేదాల కారణంగా జింబాబ్వే ఇంగ్లండ్‌లో జరగాల్సిన వరల్డ్ కప్ నుంచి తన పేరును వెనక్కి తీసుకుంది. జింబాబ్వే క్రికెటర్లకు వీసాలు ఇచ్చేందుకు ఇంగ్లండ్ నిరాకరించడంతో ఈ వివాదం తలెత్తింది. దీంతో ఆ ప్లేస్‌లో స్కాట్లాండ్‌కు అవకాశం వచ్చింది. బంగ్లాదేశ్ వేదికగా 2016 అండర్19 వరల్డ్ కప్‌కు ఆస్ట్రేలియా రాలేదు. తమ దేశ ఇంటలిజెన్సీ హెచ్చరికలతో బంగ్లాదేశ్‌లో ఉగ్రవాద దాడులు జరిగే అవకాశం ఉందని ఆసీస్ భావించింది.

ఐసీసీ అత్యున్నత భద్రత కల్పిస్తామని చెప్పినా ఆసిస్ బహిష్కరించడంతో ఆ ప్లేస్‌లో ఐర్లాండ్ పాల్గొంది. ఇప్పుడు 2026 టీ20 వరల్డ్ కప్‌కు భారత్ రావడానికి బంగ్లాదేశ్ నిరాకరిస్తోంది. దౌత్యపరమైన ఉద్రిక్తతల వల్ల తాము ఇండియాలో ఆడలేమని బంగ్లాదేశ్ ప్రకటించింది. తమ మ్యాచ్‌లను శ్రీలంకకు మార్చాలని ఐసీసీని కోరింది. అయితే భద్రతా పరంగా భారత్‌లో ఎలాంటి ఇబ్బంది లేదని ఐసీసీ తేల్చి చెప్పినా బంగ్లాదేశ్ మొండికేస్తోంది.



## టాటా స్టీల్ చెస్ ..

## అర్జున్, గుకేశ్, అరవింద్ ఓటమి

### డ్రా గా ముగించిన ప్రజ్ఞానంద

**న్యూఢిల్లీ:** టాటా స్టీల్ చెస్ విజ్క్ ఆన్ జీ-2026 లో భారత్ గ్రాండ్ మాస్టర్లు ఎరిగైసి అర్జున్, దొమ్మరాజు గుకేశ్, అరవింద్ చితంబరం ఓటమిపాలవ్వగా, ప్రజ్ఞానంద డ్రా గా ముగించాడు. దీంతో వీరు పట్టికలో అట్టడుగు 5 స్థానాలకు పడిపోయారు. నెదర్లాండ్స్‌లో జరిగిన మ్యాచ్‌లో తెల్లటి పావులు కలిగి ఉన్న అర్జున్ రూక్‌బిషప్ ఎండ్ గేమ్‌లో టర్కీకి చెందిన 14 ఏళ్ల యాగిజ్ కాన్ ఎర్డోగ్మస్ చేతిలో ఓడిపోయాడు. గత మూడు ఆటల్లో కేవలం సగం పాయింట్ మాత్రమే గెలిచిన అర్జున్ ఇప్పుడు కేవలం 3/7 పాయింట్లతో 9వ స్థానానికి పడిపోయాడు. టైటిల్ రేసులోకి తిరిగి రావడానికి సుదీర్ఘ విజయాలు సాధించాల్సి ఉంది. అలాగే 7వ రౌండ్‌లో 37మూవ్‌ల మ్యాచ్‌లో హోమ్ ఫేవరెట్ అనిష్ గిరిపై గుకేష్ టోర్నమెంట్‌లో వరుసగా రెండో ఓటమిని ఎదుర్కొన్నాడు.

అంతకుముందు, ఆరో రౌండ్‌లో ఉజ్బెకిస్తాన్‌కు చెందిన నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్‌పై గుకేష్ ఇలాంటి పొరపాటు చేశాడు. ఫలితంగా అతని స్టాండింగ్‌లు భారీగా పడిపోయాయి. ఈ ఓటమితో ఇప్పుడు 7 ఆటల్లో కేవలం 3 పాయింట్లతో టాప్ 10 నుండి నిష్క్రమించాడు. నోడిర్బెక్ కంటే 2.5 పాయింట్ల భారీ తేడాతో వెనుకబడి ఉన్నాడు. అలాగే ప్రజ్ఞాన్ తన ఏడవ రౌండ్ మ్యాచ్‌అప్‌లో జర్మనీకి చెందిన మథియాస్ బ్లూబామ్‌తో వరుసగా ఐదవ డ్రా ఆడాడు. డిఫెండింగ్ ఛాంపియన్ ఇప్పుడు 2.5/7 తో ఉన్నాడు. మరోవైపు, గ్రాండ్ మాస్టర్ అరవింద్ చితంబరం డచ్ గ్రాండ్ మాస్టర్ జోర్డెన్ వాన్ ఫారెస్ట్ చేతిలో ఈ టోర్నమెంట్‌లో తన మూడవ ఓటమిని ఎదుర్కొన్నాడు, కేవలం 2 పాయింట్లతో మొత్తం పట్టికలో చివరి స్థానానికి పడిపోయాడు.

## ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో..

## క్వార్టర్ ఫైనల్స్‌కు సబలెంకా

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్-2026లో ప్రపంచ నంబర్ 1 అరినా సబలెంకా ఎంబోకోను ఓడించి 13వ గ్రాండ్ స్లామ్ క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. మెల్‌బోర్న్‌లో ఆదివారం జరిగిన మ్యాచ్‌లో సబలెంకా 6-1, 7-6 (1) తేడాతో విక్టోరియా ఎంబోకోను ఓడించి వరుసగా నాలుగో సంవత్సరం కూడా క్వార్టర్ ఫైనల్‌కు దూసుకొచ్చింది. సబలెంకా గ్రాండ్ స్లామ్ స్థాయిలో వరుసగా 20వ టైబ్రేక్‌ను గెలుచుకుంది. 2005 మరియు 2007 మధ్య వింబుల్డన్‌లో వరుసగా 19 టైబ్రేక్‌లను గెలిచిన నోవాక్ జొకోవిచ్ పేరిట ఉన్న దాదాపు రెండు దశాబ్దాల నాటి రికార్డును ఇప్పుడు సబలెంకా అధిగమించింది. సబలెంకా మ్యాచ్‌ను శక్తివంతమైన ఫామ్‌లో ప్రారంభించి 45 నిమిషాలకు పైగా వ్యవధిలోనే 6-1, 4-1 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. కానీ మూడు మ్యాచ్ పాయింట్లను మార్చడంలో విఫలమైన తర్వాత, 5-4తో సహా రెండవ సెట్‌లో టిప్ సీడ్ సర్వీస్ రెండుసార్లు బ్రేక్ చేయబడింది. తర్వాత, ఎంబోకో 12వ గేమ్‌ను డ్రా గా ముగించడంతో ఆమె మూడవ సెట్‌కు వెళ్లేందుకు రెండు పాయింట్ల దూరంలో ఉంది. కానీ చివరికి, సబలెంకా గ్రాండ్‌స్లామ్‌లో టైబ్రేక్ సెట్‌లో అజేయ పరంపరను 20కి మెరుగుపరుచుకుంది, చివరికి 1 గంట 26 నిమిషాల్లో ఎంబోకో సవాలును అధిగమించి సబలెంకా ఆధిక్యాన్ని సంపాదించింది. ఇక మంగళవారం జరిగే క్వార్టర్ ఫైనల్‌లో, సబలెంకా 29వ సీడ్ ఇవా జోవిక్‌తో తలపడనుంది.

# స్కార్చర్స్‌కు బిగ్‌బాష్ టైటిల్




## సిడ్నీ సిక్సర్స్ 6 వికెట్ల తేడాతో ఓటమి

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక బిగ్‌బాష్ లీగ్ 2025-26 టైటిల్‌ను పెర్త్ స్కార్చర్స్ గెలుచుకుంది. ఫైనల్‌లో సిడ్నీ సిక్సర్స్‌ను ఓడించి అఖండ విజయం సాధించింది. ఇది స్కార్చర్స్‌కు ఆరో బిగ్ బాష్ లీగ్ టైటిల్. పెర్త్‌లో ఆదివారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో స్కార్చర్స్ 6 వికెట్ల తేడాతో సిడ్నీని ఏకపక్షంగా ఓడించింది. దీనితో, పెర్త్ స్కార్చర్స్ బిగ్ బాష్ లీగ్‌లో ఆరో టైటిల్‌ను గెలుచుకుంది. పెర్త్ అత్యధిక బిగ్ బాష్ టైటిళ్లను గెలుచుకున్న జట్టుగా అగ్రస్థానంలో ఉండగా, బిగ్ బాష్ లీగ్‌ను 3సార్లు గెలుచుకున్న సిడ్నీ సిక్సర్స్ రెండవ స్థానంలో ఉంది. టాస్ గెలిచి ముందుగా స్కార్చర్స్ కెప్టెన్ ఆష్టన్ టర్నర్ బౌలింగ్ ఎంచుకున్నాడు. సిడ్నీ సిక్సర్స్ 20 ఓవర్లలో 132 పరుగులకు ఆలౌట్ అయింది. స్టీవ్ స్మిత్, జోష్ ఫిలిప్, మోయిసెస్ హెన్రిక్స్ తలా 24 పరుగులు చేశారు. ఈ ముగ్గురు బ్యాట్స్‌మెన్‌లు తప్ప మిగిలినవారు 20 పరుగుల మార్కును దాటలేకపోయాడు. పెర్త్ తరపున జై రిచర్డ్‌సన్, డేవిడ్ పైన్ మూడేసి వికెట్లు, మహ్లీ బియర్డ్‌మాన్ 2 వికెట్లు పడగొట్టగా, ఆరోన్ హార్డీ కూడా ఒక వికెట్ తీశాడు. సిక్సర్స్ నిర్దేశించిన 133 పరుగుల లక్ష్యాన్ని 17.3 ఓవర్లలోనే స్కార్చర్స్ ఛేదించింది. పెర్త్ ఫైనల్ మ్యాచ్‌ను 15 బంతులు, ఆరు వికెట్లు మిగిలి ఉండగానే గెలుచుకుంది. స్కార్చర్స్ తరఫున ఓపెనర్లు మిచెల్ మార్ష్, ఫిన్ అల్లెన్ అద్భుతమైన ఆరంభం ఇచ్చారు. వీరిద్దరూ కలిసి 8.2 ఓవర్లలో మొదటి వికెట్‌కు 80 పరుగులు జోడించారు. ఫిన్ అల్లెన్ 36 పరుగుల వద్ద ఔటయ్యాడు. స్కార్చర్స్ తరఫున మిచెల్ మార్ష్ 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, చివరిలో జోష్ ఇంగ్లిస్ 29 పరుగులతో, కూపర్ కొన్నోలీ 4 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. కెప్టెన్ టర్నర్ కేవలం రెండు పరుగులకే ఔటయ్యాడు. సిడ్నీ సిక్సర్స్ తరఫున సీన్ అబాట్ రెండు వికెట్లు పడగొట్టగా, మిచెల్ స్టార్క్, జాక్ ఎడ్వర్డ్స్ తలా ఒక వికెట్ తీసుకున్నారు.

వాణిజ్యం




## టాప్ ఏడు కంపెనీల్లో రూ.2.51 లక్షల కోట్లు ఆవిరి

**ముంబయి, జనవరి 25:** భారత్ స్టాక్ మార్కెట్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇల్లో ప్రతికూల సెంటిమెంట్ కారణంగా దేశంలోని అత్యంత విలువైన టాప్10 కంపెనీలలో తొమ్మిది సంస్థల మార్కెట్ విలువ ఏకంగా రూ. 2.51 లక్షల కోట్లు హరించుకుపోయింది. సూచీలు భారీగా పతనం కావడంతో పెట్టుబడిదారులు తీవ్రంగా నష్టపోయారు. ఈ నష్టాల్లో రిలయన్స్ ఇండస్ట్రీస్ భారీగా దెబ్బతింది. ఆ సంస్థ మార్కెట్ క్యాపిటలైజేషన్ ఏకంగా రూ.96,960.17 కోట్లు తగ్గి రూ. 18,75,533.04 కోట్లకు చేరింది. బజాజ్ ఫైనాన్స్ మార్కెట్ విలువ కూడా రూ. 14,093.93 కోట్లు పడిపోయి రూ.5,77,353.23కోట్లకు పరిమితమైంది. ఐసిఐసిఐ బ్యాంక్ రూ. 48, 644కోట్లు, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ రూ. 22,923 కోట్లు, భారతీ ఎయిర్‌టెల్ రూ. 17,533కోట్ల చొప్పున తమ మార్కెట్ విలువను కోల్పోయాయి. ప్రపంచ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారుల నిరంతర అమ్మకాలు, రూపాయి బలహీనపడటం వంటి అంశాలు మార్కెట్ పతనానికి ప్రధాన కారణాలని నిపుణులు విశ్లేషిస్తున్నారు. రెలిగేర్ బ్రోకింగ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా మాట్లాడుతూ దేశీయ, అంతర్జాతీయ ఆందోళనల కారణంగా అమ్మకందారులు మార్కెట్‌ను పూర్తిగా తమ నియంత్రణలోకి తీసుకున్నారని తెలిపారు. ఈ వారంలో సెన్సెక్స్ 2,032 పాయింట్లకు పైగా నష్టపోయింది. ఇతర దిగ్గజాలైన టీసీఎస్, లార్సెన్ అండ్ టుబ్రో, ఎస్‌బీఐ, ఇన్ఫోసిస్ కూడా తమ మార్కెట్ విలువలో గణనీయమైన నష్టాలను చవిచూశాయి. ఈ అమ్మకాల సునామీలోనూ హిందుస్థాన్ యూనిలీవర్ ఒక్కటేలాభపడిన సంస్థగానిలిచింది. దాని మార్కెట్ విలువ రూ. 12,311.86 కోట్లు పెరిగి రూ.5,66,733.16 కోట్లకు చేరడంవిశేషం. ఈ నష్టాల తర్వాత కూడా రిలయన్స్ఇండస్ట్రీస్ దేశంలోనే విలువైన కంపెనీగా తన స్థానాన్ని నిలబెట్టుకుంది.

## జిడిపిలో 3.3%కి చేరిన ఆర్థికలోటు




**న్యూఢిల్లీ,జనవరి 25:** రాష్ట్రాల స్థూల ఆర్థిక లోటు జిడిపిలో 3.3 శాతానికి చేరింది. 2024-25లో ఈ మొత్తం ఉన్నట్లు రిజర్వ్ బ్యాంకు ప్రకటించింది. ఆతర్వాత మూడు ఆర్థికసంవత్సరాల్లో కూడా 3శాతం కంటే తక్కువగానే ఉందని వెల్లడించింది. ఆర్‌బిఐ కేంద్ర ఆర్థికవనరులు బడ్జెట్‌ల అధ్యయనం పేరుతో నివేదికలు విడుదల చేసింది. 2025-26 సంవత్సరంలో ప్రభుత్వాలు జిడిపిలో స్థూల ఆర్థికలోటును 3.3శాతంగా ప్రకటించాయి. రెవెన్యూ వ్యయాన్ని నియంత్రించడం ద్వారా ఆర్థికలోటును అదుపులోకి తీసుకురాగలిగినట్లు ఆర్బీఐ విశ్లేషించింది. ఆర్థికలోటు అంటూ పెరిగితే కేవలం 50ఏళ్లకు వడ్డీరహిత రుణాలు ఇవ్వడమే కారణం అవుతుంది. కేంద్రంనుంచి మూలధన వ్యయంకోసం రాష్ట్రాలకు 50ఏళ్లకాలానికి వడ్డీరహిత రుణాలను అందించింది. అయితే ఈమొత్తం సగటు నికర రుణపరిమితికంటే ఎగువన ఉంది. 2025-26లో రాష్ట్రాలు స్థూల ఆర్థికలోటును సమిష్టిగా జిడిపిలో 3.3శాతంగా పేర్కొన్నాయి. అలాగే 2023-24,2024-25 సంవత్సరాల్లో మూలధన వ్యయం స్థిరంగా జిడిపిలో 2.7శాతంగానే ఉంది. 2025-26 బడ్జెట్‌లో మాత్రం 3.2శాతంగా చూపించింది. రాష్ట్రాల మొత్తం అప్పులను పరిశీలిస్తే జిడిపిలో 28.1శాతానికి తగ్గాయి. 2021 మార్చి కాలంలో 31శాతంగా ఉన్న సంగతి తెలిసిందే. మార్చి 2026 నాటికి రుణబకాయిలు జిడిపిలో 29.2శాతానికి పెరగవచ్చని ఆర్బీఐ అంచనావేసింది.

## ఇయు కార్లపై దిగుమతి సుంకాల రద్దుకు కేంద్రం యోచన

### ఇయుతో ట్రేడ్ డీల్ ఖరారు కాగానే అమలుకు నిర్ణయం



**న్యూఢిల్లీ, జనవరి 26:** ఐరోపా కూటమి దేశాలనుంచి దిగుమతిచేసుకుంటున్న కార్లపై సుంకాలను రద్దుచేసేందుకు కేంద్రం కసరత్తులుచేస్తోంది. ప్రస్తుతం ఈయూ కార్లపై 40 నుంచి 110శాతం వరకూ సుంకాలు వేస్తున్నారు. వీటిని భారీగా తగ్గించడం లేదా పూర్తిగా తొలగించడం వంటిచేస్తే వాణిజ్యం మరింతపెరుగుతుందని పారిశ్రామిక రంగ నిపుణులు కేంద్రాలనికి సూచనలచేసారు. అయితే యూరోపియన్ యూనియన్‌తో జరిగే వాణిజ్య ఒప్పందం ఖరారయిన తర్వాత అమలులోకి వచ్చినవెంటనే ఈ సుంకాల రద్దు అమలుచేయాలని నిర్ణఇంచారు. ప్రధానిమోడీ ప్రభుత్వం కొన్ని ఎంపికచేసిన కేటగిరీ కార్లపై 27దేశాల కూటమినుంచి దిగుమతులు చేసుకున్నవాటికి రూ.15వేల యూరోలు అంటే ం17,739 డాలర్లకు పన్నులు తగ్గించేందుకు అంగీకరించారు. ఆ తర్వాత ఈ సుంకాలను 10శాతానికి చేరుస్తారని తెలుస్తోంది. భారతీయ మార్కెట్‌లోకి యూరోపియన్ ఆటోమేకర్లు వోక్స్‌వ్యాగన్, మెర్సిడిసిస్ బెంజ్, బిఎం డబ్ల్యు వంటి వాహనాలు మరింతగా వచ్చేందుకు వెసులుబాటు కల్పించేందుకు కేంద్ర నిర్ణయించింది. అయితే ఈచర్చల దశలోనే ఈప్రతిపాదనలున్నాయని చివరినిమిషంలో మళ్లీ మార్పులు ఉండవచ్చని కూడా అధికార వర్గాలుపేర్కొంటున్నాయి. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించి ఈయూ భారత్‌లమధ్య చర్చలుపూర్తి అయ్యాయి. అన్ని డీల్స్‌కు తల్లివంటిది అని పేర్కొంటున్న ఈ డీల్ ముసాయిదాను కూడా విడుదలచేస్తారని అంచనా. ఈ ఒప్పందం అమలుకువస్తే ద్వైపాక్షిక వాణిజ్యం కింద భారతీయ ఉత్పత్తులు టెక్స్‌టైల్స్, జ్యూయెలరీ వంటివాటి ఎగుమతులు మరింత పెరుగుతాయి. అమెరికా, చైనాల తర్వాత భారత్‌మూడో అతిపెద్ద కార్ల మార్కెట్‌గా నిలిచింది. ప్రస్తుతం 70 నుంచి 110శాతం దిగుమతి సుంకాలు వేస్తున్నారు. కంబస్టన్ ఇంజిన్‌కార్లు రెండు లక్షలవరకూ సుంకాలను 40 శాతం తగ్గించింది. విద్యుత్ వాహనాలకు మాత్రం ముందు ఐదేళ్లపాటు ఎలాంటిసుంకాల రాయితీ ఉండదని తెలుస్తోంది. భారత్ ఆటో మార్కెట్‌లో యూరోపియన్‌కార్ల తయారీదారులు నాలుగుశాతం వాటాతో ఉన్నారు. జపాన్‌సుజుకి మోటార్ ఆధిపత్యంతో ఉంది. ఆ తర్వాత మహీంద్ర, టాటా రెండుసంస్థలు కూడా మూడింట రెండొంతుల వాటాలతో ఉన్నాయి. 2030 నాటికి భారత్ కార్లమార్కెట్ 60 లక్షలవరకూ ఉంటుందని అంచనా.

## భారత్‌లోనే బ్రెజిల్ ఎంబ్రాయిర్ విమానాల తయారీ

### అదానీ, ఎంబ్రాయిర్‌ల మధ్య ఖరారవుతున్న ఎంఒయు




**ముంబయి, జనవరి 25:** ఆదానిగ్రూప్ బ్రెజిల్ ఏరోస్పేస్ దిగ్గజం ఎంబ్రాయిర్‌తో కలిసి పౌర విమానాల తయారీ అసెంబ్లింగ్‌యూనిట్‌ను భారత్‌లోనే ఏర్పాటుచేయాలని నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి రెండు సంస్థలమధ్య చర్చలు కొలిక్కివచ్చినట్లు సమాచారం. ప్రపంచదేశాలన్నింటితోపాటుగా భారత్‌లో కూడా ఎయిర్‌ట్రాఫిక్ విపరీతంగాపెరుగుతోంది. ఉడాన్ సర్వీసులతో సెకండ్ ఎసి ప్రయాణీకులు ఇపుడు విమానాల్లోనే రావాలనియోచిస్తున్నారు. ఇందుకు సంబంధించి ఆదాని డిఫెన్స్ ఏరోస్పేస్, ఎంబ్రాయిర్ కంపెనీలమధ్య పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు సమక్షంలో ఈనెల 27వ తేదీ ఒప్పందాలు జరగనున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం రెండు సంస్థలు కలిపి ఎంబ్రాయిర్ ఫైనల్ అసెంబ్లీలైన్‌ను భారత్‌లోనే ఏర్పా టుచేస్తాయి. దీనితో బ్రెజిల్ ఎంబ్రాయిర్ కంపెనీ విమానాలు ఇక భారత్‌లోనే తయా రవుతాయి. ఎంబ్రాయిర్ వాణిజ్య విమానాలు 150 వరకూ సీట్లతో ఉంటాయి. ఈ ఫైనల్ అసెంబ్లింగ్‌లైన్, ఆదాని గ్రూప్‌లు ఇప్పటికే ఏవియేషన్ మార్కెట్‌లో శరవేగంగా వెళుతున్న సంస్థలుగా నిలిచాయి. ఇపుడు విమానాల తయారీతో భారత్ మార్కెట్‌లో లీడర్ స్థాయికి ఆదాని ఎంబ్రాయిర్ జాయింట్ వెంచర్ చేరుతుందన్న అంచనాలున్నాయి. ఇప్పటికేబ్రెజిట్ సంస్థ ఢిల్లీలో తన కార్యాలయాన్ని ప్రారంభించింది. 2005నుంచి ఎంబ్రాయిర్‌జెట్లు భారత్‌లో నడుస్తున్నాయి. 50 విమానాలు ఇండియన్ ఎయిర్‌ఫోర్స్, ప్రభుత్వ ఏజెన్సీలు, బిజినెస్ జెట్ ఆపరేటర్లు, వాణిజ్య ఎయిర్‌లైన్ స్టార్ ఎయిర్‌తో కలిసి నడుపుతోంది. 80-146 సీట్లున్న విమానాలు సుమారు 500 వరకూ అవసరం అవుతాయని అంచనా ఉంది. బ్రెజిల్ సంస్థ తరహాలోనే ఫ్రాన్స్‌కు చెందిన సఫ్రాన్ కూడా తన విమానాల లీప్ ఇంజిన్లకు మెయింటెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్ ఫెసిలిటీని భారత్‌లోనే ఏర్పాటుచేస్తున్నట్లుప్రకటించిన సంగతి తెలిసిందే.




## చెన్నై పెట్రోలియం కంపెనీ నికరలాభం రూ.1001.59 కోట్లు

**చెన్నై,జనవరి 25:** చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ మూడో త్రైమాసిక నికరలాభాలు రూ.1001.59 కోట్లు సాధించింది. నిర్వహణ సామర్థ్యం పెంచుకోవడంతో నికరలాభాలు పెరిగాయని కంపెనీ చెపుతోంది. చెన్నై కేంద్రంగా ఉన్న ఈ కంపెనీ గత ఏడాది ఇదే కాలంలో కేవలం రూ. 20.78 కోట్లు మాత్రమే రాబట్టింది. తొమ్మిది నెలల కాలానికిగాను సిపిసిఎల్ నికరలాభం 1680.85 కోట్లుగా ఉంది. ఇదే కాలంలో గత ఏడాది రూ.255.83 కోట్లు నష్టం చవిచూసింది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌గ్రూప్ కంపనీ అయిన చెన్నై పెట్రోలియం కార్పొరేషన్ 2.79 మిలియన్ మెట్రిక్ టన్నుల ముడిచమురును శుద్ధిచేసింది. అదే గత ఏడాది ఇదే కాలంలో 2.55 మిలియన్ మెట్రిక్ టన్నులతో పోలిస్తే గణనీయంగా వృద్ధి నమోదుచేసింది. దీనితో కెపాసిటీ వినియోగం 105శాతానికి పెరిగింది. ప్లాంట్ నిర్వహణ మరింత సమర్థవంతంగా పని చేయడంతో ఎక్కువ చమురును మార్కెట చేయగలిగినట్లు కంపెనీ చెపుతోంది. అలాగే ఈత్రైమాసికంలో రిఫైనింగ్ మార్జిన్లుకూడా పెరిగినటన్లు కంపెనీ చెపుతోంది. డిసెంబరు త్రైమాసికంలో కంపెనీ మొత్తం రాబడులు రూ.19,467.40 కోట్లకు పెరిగాయి. అదే గత ఏడాది మూడునెలలకుగాను రూ.15,687.64కోట్లుగా ఉంది. ఇక ఏప్రిల్ డిసెంబరునెలల మధ్యకాలంలో గత ఏడాది సాధించిన రూ. 50,482.20 కోట్లనుంచి పెంచుకోగలిగింది. ఈ ఏడాది ఏప్రిల్ డిసెంబరు నెలల మధ్య రూ. 58,200 కోట్లు రాబడులు సాధించింది.

## క్రెడిట్ కమ్ డెబిట్ కార్డు తెస్తున్న 'వీసా'..



**ముంబయి,జనవరి 25:** అంతర్జాతీయ కార్డు నెట్‌వర్క్ సంస్థ 'వీసా' క్రెడిట్ కమ్ డెబిట్ కార్డును తీసుకురానుంది. ఈ తరహా కార్డు జపాన్‌లో విజయవంతం అయిన క్రమంలో భారత్‌లోనూ తీసుకురావాలని సన్నాహాలు చేస్తోంది. వీసా ఫ్లెక్సిబుల్ క్రెడెన్షియల్ పేరుతో ఈ కొత్త కార్డును తీసుకురానున్నది. ఈ కార్డును క్రెడిట్ కార్డు, డెబిట్ కార్డులాగానూ వినియోగించుకోవచ్చు. ట్రాన్సాక్షన్ విలువను బట్టి, మర్చంట్ టైప్ బట్టి, వ్యక్తుల అవసరాలను బట్టి మీకు నచ్చిన విధంగా ఈ కార్డును మార్చుకోవచ్చని వీసా చెబుతోంది. కార్డుపై ఉండే 16 అంకెల సంఖ్యల్లో మాత్రం ఏ మార్పు ఉండదని, చిన్న చిన్న ట్రాన్సాక్షన్లకు డెబిట్ కార్డు, పెద్ద ట్రాన్సాక్షన్లకు క్రెడిట్ కార్డు అని సంబంధిత బ్యాంక్ యాప్‌లో ముందుగానే సెట్ చేసుకోవచ్చని తెలిపింది. ప్రీపెయిడ్, ఫారెక్స్ కార్డుగానూ వినియోగించుకునే వీలుంటుందని తెలిపింది. ఇకపై వేరు వేరు అవసరాల కోసం వేరు వేరు కార్డులు వినియోగించాల్సిన అవసరం ఉండదని వీసా ఇండియా అండ్ సౌత్ ఏషియా కంట్రీ మేనేజర్ సందీప్ ఘోష్ తెలిపారు. జపాన్ దేశంలో సుమిటోమో మిత్సుయి బ్యాంకింగ్ కార్పొరేషన్, సుమిటోమో మిత్సుయి కార్డ్ కంపెనీల భాగస్వామ్యంతో వీసా సంస్థ ఆలివ్ పేరుతో ఈ తరహా క్రెడిట్ కమ్ డెబిట్ కార్డును లాంచ్ చేసింది. క్రెడిట్, డెబిట్, రివార్డ్ పాయింట్స్ యాక్సెస్ చేసే వెసులుబాటు కల్పిస్తోంది. సుమారు 50 లక్షల మంది కస్టమర్లు దీనిని వినియోగిస్తున్నారు. వియాత్నం దేశంలోనూ ఇలాంటి సేవలనే వీసా నెట్‌వర్క్ మొదలు పెట్టింది. ఇప్పుడు భారత్ లోనూ ఈ కార్డును తీసుకురావాలని, అందుకు సంబంధించి నియంత్రణ సంస్థల ఆమోదం కోసం దరఖాస్తు చేసుకుంది. వివిధ బ్యాంకులతో కలిసి ఈ కార్డును తీసుకొచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. గతంలో ఇండస్ ఇండ్ బ్యాంక్ డెబిట్ కమ్ క్రెడిట్ కార్డును లాంచ్ చేసింది. ఇందులో రెండు రకాల చిప్పులు, రెండు వేరు వేరు నంబర్లు ఉంటాయి. ఒకవైపు డెబిట్ కార్డు, మరోవైపు క్రెడిట్ కార్డులా పని చేస్తుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14